
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



20

అమరావతి
విజయవాడ

★★★★★

శనివారం 6 జనవరి 2018



క్షణ క్షణం ఉత్కంఠ

- మీడియాతో మాట్లాడని బదరీనాథ్ బాబు
- అన్నీ కమిటీకి చెప్పానన్న పార్థసారథి అలియాస్ రాజ
- విచారణకు హాజరయిన వైదిక కమిటీ సభ్యులు

9



దుర్గగుడి వ్యవహారంపై విచారణ జరిపేందుకు వచ్చిన తిరుపతమ్మ ఆలయ ఈవో రఘునాథ్, ఆగమ కమిటీ చైర్మన్ శ్రీరామశర్మ





పందెం కోడే

కోళ్లు కాళ్లు దువ్వుతున్నాయి. పందెం రాయుళ్లు సంక్రాంతికి సై అంటున్నారు. అధికారులు పందేలకు నో అంటున్నారు. న్యాయస్థానం ఆదేశాలతో కోడి పందేల నిర్వహణపై సందేహాలు వ్యక్తమవుతున్నా చాటుమాటుగా కొందరు బరులను సిద్ధం చేస్తూనే ఉన్నారు. పోలీసులు హెచ్చరికలు చేస్తున్నా ఇవన్నీ ఉత్తుత్తి బెదిరింపులే నంటూ కొట్టిపారేసేవారు కొందరు.. లోలోపల సందేహాలున్నా ఎన్నికల తరుణం సమీపిస్తున్నందున ఎవరూ ఏమనరులే అనే ధీమాతో ఇంకొందరు.. నిశ్శబ్దంగా పందేలకు సన్నద్ధమవుతూనే ఉన్నారు. సంక్రాంతి సంబరాలు సమీపిస్తున్న కొద్దీ జరుగుతాయో లేదో తెలియని పందేల వేడి గ్రామాల్లో పెరుగుతూనే ఉంది.

- హెచ్చరికలకు భయపడని పందెం రాయుళ్లు
- చాటు మాటుగా బరులు సిద్ధం
- కాళ్లు దువ్వుతున్న కోళ్లు

8




సొంత ఇంటి వారమవుదాం ఇలా..

ప్రాపర్టీ షోను సందర్శిస్తున్న మంత్రులు నారా లోకేష్, ఉమా తదితరులు

- హైక్లాస్ నుంచి మధ్యతరగతి వరకు అందుబాటులో ఫ్లాట్లు
- రూ. 10 లక్షలకు సింగిల్ బెడ్‌రూం
- రూ. 45 లక్షల ఫ్లాటుకు రూ. 7 లక్షల ప్లాటు ఉచితం
- క్రెడాయ్ ప్రాపర్టీ షోలో ఆకర్షిస్తున్న ఆఫర్లు

7



ముఖాముఖి

- పోర్టు భూములపై తుది కసరత్తు
- 8న సీఎంతో రైతుల భేటీ
- కొలిక్కిరానున్న భూముల సమస్య

పోర్టు భూములపై తుది కసరత్తు జరగనుంది. ఈనెల 8న సీఎంతో రైతులు సమావేశం కానున్నారు. ఈ ముఖాముఖిలో భూసమీకరణ ప్రయోజనాలు, భూసేకరణ లాభనష్టాలు రైతులకు క్షుణ్ణంగా వివరించే అవకాశం ఉంది. అనంతరం రైతుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని వారికి అనుగుణంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది. ఈ సమావేశం సఫలీకృతమైతే భూముల సమస్య ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉంది.

8

స్టాప్ లాస్.. ఒక నిశ్చింత

- నైపుణ్యవంతమైన పెట్టుబడులకు అవకాశం
- లాభాలు వస్తే సరి.. నష్టాలు వస్తే స్వల్పంగానే ప్రభావం
- డాక్టర్ శ్యామ్ ప్రసాద్, ప్రముఖ స్టాక్ ఎనలిస్ట్



షేర్ మార్కెట్‌లో ప్రవేశించాలనుకునే వారు నైపుణ్యవంతంగా అడుగులు వేయాలంటే 'స్టాప్‌లాస్' ను ఎంచుకోవాల్సిందే. 1995లో నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) ఏర్పడిన తర్వాత మధుపరులకు వచ్చిన అవకాశం ఇది. ఈ ఆప్షన్‌ను షేర్ ధర పడిపోయినా స్వల్ప నష్టంతో బయటపడే అవకాశం ఉంటుంది. ఉదాహరణకు మీరు ఒక రూ. 100 విలువ చేసే షేర్ కొన్నారనుకుందాం. కొద్ది రోజుల్లో దాని విలువ రూ.150కి పెరిగింది. మరికొద్ది రోజుల్లో రూ.200కు పెరిగింది. ఇంకా పెరుగుతుందని ఆశించే క్రమంలో ఆ షేర్ విలువ రూ.50కు పడిపోవచ్చు. ఇలాంటపుడు మీరు పెట్టిన పెట్టుబడిలో సగం నష్టపోవచ్చు. ఆ షేర్ విలువ ఇంకా పతనం చెందితే మీకు మరింత నష్టం వస్తుంది. మీరు తెలివిగా ఇన్వెస్ట్‌మెంట్ చేయాలనుకుంటే మాత్రం స్టాప్‌లాస్ ఆప్షన్‌ను ఉపయోగించుకోవచ్చు. ఉదాహరణకు మీ షేర్ రూ.200కు చేరుకున్న తర్వాత అది పడిపోతుందేమోనన్న సందేహం వస్తే.. దానిని కొనేముందుగానే.. రూ.190కు స్టాప్‌లాస్ పెట్టుకోవచ్చు. అంటే షేర్ విలువ పతనం చెందే క్రమంలో రూ.190 దగ్గరకు రాగానే మీ షేర్లను ఆటోమేటిక్‌గా అమ్మేయటం జరుగుతుంది. దీనివల్ల రూ.10 మాత్రమే నష్టం సంభవిస్తుంది. ఒకవేళ మీ షేర్ విలువ రూ.300 దాటినా, రూ.1000కు చేరినపుడు మీరు అప్పటికప్పుడు అమ్ముకుని లాభాలు పొందవచ్చు. స్టాప్‌లాస్‌ను ఎంచుకోవటం భారీగా స్పెక్యులేషన్ చేసే వారికి ప్రయోజనకరంగా ఉంటుంది. డెరివేటివ్ మార్కెట్‌లో ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ (ఎఫ్అండ్ఓ)లో షార్ట్‌సెల్లింగ్ ఉంటుంది. ఇందులోని మధుపరులు షేర్లులేకుండానే కొనుగోళ్ళు, అమ్మకాలు చేస్తారు. మార్కెట్‌లో పడిపోయిన తర్వాతే షేర్లను కొంటుంటారు. అంటే వీరికి మార్కెట్ పడిపోవాలి. ఇలాంటి వారికి కూడా స్టాప్‌లాస్ ఉపయోగపడుతుంది. రూ.1000కి పెరిగితే రూ.1020కి స్టాప్‌లాస్ పెట్టుకుంటే రూ.100కు రూ.20 మాత్రమే లాస్ అవుతారు. గత ఏడాది మార్కెట్ అనూహ్యంగా పెరిగింది కాబట్టి ఈ ఏడాది అప్రమత్తంగా ఉండడం మంచిది.

- జిల్లా వ్యాప్తంగా జోరుగా అంగడి దుస్తుల బిజినెస్
- అందుబాటు ధరలు, ఆకర్షణీయమైన డిజైన్‌లు
- ప్రధాన పట్టణాలు, మునిసిపాలిటీలు, కార్పొరేషన్లలో భారీగా వ్యాపారం
- సగటు జీవుల ఓటు వీటికే !



● మార్కెట్ వాచ్

కలకత్తా.... కలర్స్! ముంబయి రెడీమేడ్స్!

(గుడివాడ, ఆంధ్రజ్యోతి)

కలకత్తా .. కలర్స్ ! ముంబాయి రెడీమేడ్స్ !! జిల్లా వ్యాప్తంగా జోరుగా అంగడి దుస్తుల బిజినెస్ జరుగుతోంది. అందుబాటు ధరలు.. ఆకర్షణీయమైన డిజైన్ల వల్ల వీటికి డిమాండ్ కూడా ఎక్కువే! జిల్లాలోని ప్రధాన పట్టణాలు, మునిసిపాలిటీలలో వీటి హవానే ఎక్కువ. విజయవాడ వంటి టూ టైర్ సిటీలో కూడా లెనిన్ సెంటర్ వేదికగా అంగడి దుస్తుల బిజినెస్ జరుగుతోంది. కోట్లాది రూపాయల బిజినెస్ జరుగుతోంది. సగటు జీవి ఓటు వీటికే ఈ వారం మార్కెట్ వాచ్‌లో అంగడి దుస్తుల బిజినెస్‌పై ప్రత్యేక కథనం..

వస్త్రాలంకరణ పట్ల ప్రతి ఒక్కరికి ఆసక్తి ఉంటుంది. ఆయా వర్గాల ఆర్థిక స్థితిగతులను బట్టి అత్యంత ఖరీదుగల వస్త్రాలు ధరించేవారుంటారు. సామాన్య, మధ్యతరగతి ప్రజానీకం ఆకర్షణీయమైన అందమైన వస్త్రాలతోపాటు ధర విషయంలోను లెక్కచూసుకోవాల్సి ఉంటుంది. జిల్లా వ్యాప్తంగా ప్రధాన పట్టణాలతోపాటు అనేక మండల కేంద్రాల్లోను వస్త్ర అంగళ్లు జిగేల్ మనిపించే కలకత్తా కలర్స్ వస్త్రాలను అందుబాటులో ఉంచుతారు. జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో కలకత్తా, ముంబాయి, సూరత్‌ల నుంచి అన్ని వయస్సుల వారికి అలాగే సామాన్య, మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి ప్రజానీకానికి అందుబాటులో ఉండే ధరలతో వస్త్రాలను దిగుమతి చేసుకుని అంగళ్ల ఏర్పాటు చేసుకుంటున్నారు. మామూలు రోజుల్లో పట్టణాల్లో 15 నుంచి 20 దుకాణాలు, మండలాల్లో సుమారు ఐదు దుకాణాలు మాత్రమే ఉండే వస్త్ర అంగళ్లు డిసెంబరు, జనవరి మాసాల్లో పెద్ద సంఖ్యలో ఏర్పాటు చేస్తారు. మూడు రెట్లు పెరిగే ఈ అంగళ్లలో స్థానికులు 60 శాతం మంది కాగా ఆయా వస్త్ర తయారీ రాష్ట్రాల నుంచి వచ్చే వారు 40 శాతం మంది రోడ్డుకు ఇరువైపులా బారులు తీరతారు.

అందుబాటు ధరల్లో...

సగటున రూ. 100 నుంచి రూ. వెయ్యి లోపు ధరలకే ఇక్కడ వస్త్రాలు లభిస్తాయి. బాల బాలికలకు కళ్లు మిరిమిట్లుగొలిపే రంగులు, డిజైన్‌లతోపాటు ఫిట్‌నెస్‌గా ఉండే రెడీమేడ్ వస్త్రాలు లభిస్తాయి. కొన్ని దుకాణాల్లో జీన్స్, చెక్ షర్ట్‌లాంటివి జత ధర రూ. 600లకు లభిస్తుండగా కొన్నిచోట్ల రూ. 800లకు, మరికొన్నిచోట్ల రూ.1000లకు లభిస్తున్నాయి. డిసెంబరులో క్రిస్మస్ అమ్మకాలు జోరుగా సాగించిన వస్త్ర అంగళ్లు ప్రస్తుతం సంక్రాంతి సేల్స్ అదరగొడుతున్నాయి. జిల్లాలోని ప్రధాన పట్టణాల్లో రోడ్డుకు ఇరువైపులా బారులు తీరిన వస్త్ర అంగళ్లు లేటెస్టు డిజైన్లతోపాటు కుర్రకారును ఆకట్టుకునే లే టెస్టు ఫ్యాషన్ డ్రెస్‌లను కూడా అందుబాటులో ఉంచుతున్నాయి.

ఎవరి వ్యాపారం వారిది...

పట్టణాల్లో పెద్దఎత్తున రెడీమేడ్ దుకాణాలు యూత్‌ను ఆకర్షిస్తున్నప్పటికీ సగటు జీవి మాత్రం వస్త్ర అంగళ్లకే ప్రాధాన్యత ఇస్తారు. దీంతో రెడీమేడ్ షాపుల వ్యాపారానికి ఎటువంటి నష్టం ఉండదు. కేవలం పండుగ సీజన్‌లో పెద్దమొత్తం వెచ్చించి వస్త్రాలు కొనుగోలు చేయలేని ప్రజానీకం ఈ తరహా అంగళ్లలోనే కొనుగోలు చేస్తారు. చిరుద్యోగులు తమ పిల్లలకు అవసరమైన వస్త్రాల కొనుగోలుకు సంక్రాంతి సీజన్‌లో అంగళ్లపైనే ఆధారపడతారు. మూడేళ్ల వయస్సు వారి నుంచి 60 ఏళ్ల వారి వరకు అంగళ్లలో ఆకర్షణీయమైన వస్త్రాలు మిలమిల మెరుస్తుంటాయి. మొత్తంమీద సగటు జీవి సంబరం కోసం వస్త్ర అంగళ్లు హల్‌చల్ చేస్తున్నాయి.







శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కళ్యాణ మండపంలోని ఈ దర్శనం కౌంటర్‌లో...

ప్రత్యేక దర్శనం : జనవరి 9 నుంచి ఫిబ్రవరి 28 వరకు అందుబాటులో ఉన్నాయి. జనవరి 24వ తేదీ దర్శనం టికెట్ల జారీ చేయరు.


కాటేజీలు : ఫిబ్రవరి 15, 27, 28 తేదీల్లో మాత్రమే అందుబాటులో ఉన్నాయి.

ఆర్జితం: మార్చి 7వ తేదీకి శనివారం జారీ చేస్తారు.

గమనిక : ఇప్పటి వరకు 60 రోజులు ముందుగా జారీ చేస్తున్న నిజపాదం, సుప్రబాతం, అష్టాదళ పాదపద్మారాధన సేవలు ఈ కౌంటర్‌లలో జారీ చేయటం నిలిపివేశారు.

● రూ.300 టికెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టికెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టికెట్ల కోసం వెళ్ళే భక్తులు తమ గుర్తింపు కార్డును, టికెట్లు ఎవరికి తీసుకుంటున్నారో వారి గుర్తింపు కార్డులు కూడా తీసుకువెళ్ళాలి. సేవా టికెట్లు 60 రోజులు ముందుగా, ప్రత్యేక దర్శనం టికెట్లు, కాటేజీలు 120 రోజులు ముందు ఖాళీగా ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

దుర్గగుడిలో ఆర్జిత సేవలు



- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలార్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 నుంచి తొమ్మిది గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయినీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 3.30 - 4.30 గంటల మధ్య స్వర్ణపుష్పార్చన
- సాయంత్రం 6- 6.30 పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

పందేలపై పోలీసుల పట్టు

- 15 పందెంకోళ్ల దొడ్లకు నోటీసు
- 12 మందిపై బైండోవర్ కేసులు
- రెండు పందెం బరులు గుర్తింపు
- ఫలిస్తున్న జాయింట్ ఇన్‌స్పెక్షన్ కమిటీ ప్రయత్నాలు

పాయకాపురం, జనవరి 5 : ఈ ఏడాది సంక్రాంతికి ఎలాగైనా కోడిపందాలు నిర్వహించాలనే పందెం రాయుళ్ల ప్రయత్నాలు ఒకపక్క... శివారుల్లో పందాలను జరగకుండా నిలువరించాలనే పోలీసుల ప్రయత్నాలు మరోపక్క... నగర శివారు ప్రాంతంలో ఉత్కంఠను తెరతీస్తోంది. జోరుగా పందెంకోళ్ల పెంపకాలు జరుగుతుండగా అదే స్థాయిలో కోడి పందేలు నిలువరించేందుకు నియమించిన జాయింట్ ఇన్‌స్పెక్షన్ కమిటీ పట్టుబిగిస్తోంది. దీంతో కోడి పందేలపై ఆశలు పెట్టుకున్న ఔత్సాహికులు ఇంతకీ ఈ ఏడాది పందేలు ఉన్నాట్టా... లేనట్టా..? అని చర్చించుకుంటున్నారు.

కీలకంగా నున్న

నగర పరిధిలో పందెంకోళ్ల పెంపకం దాదాపు నున్నలోనే ఉండడంతో ఈ గ్రామం ఇప్పుడు కీలకంగా మారింది. పందెం కోళ్ల పెంపకంతో పాటుగా ఇక్కడ గతంలో కోడిపందేల బరులు నిర్వహించిన సందర్భాలు ఉన్నాయి. గతంలో నగర వాసులు పందేలు వేయాలన్నా, పందెం కోళ్ల కొట్లాట తిలకించాలన్నా గోదావరి జిల్లాలకు వెళ్లేవారు. అయితే నున్నలోనే భారీ ఎత్తున పందాలు జరుగుతుండడంతో ఈ ప్రాంతం కీలకమైంది. నున్న పాయకాపురం స్టేషన్ పరిధిలో ఉండడంతో స్థానిక పోలీసులు ఈ గ్రామంపై ప్రత్యేక దృష్టి సారించారు.

పందెంకోళ్లు విక్రయిస్తే సహించం

పాయకాపురం స్టేషన్ పరిధిలోని నున్న, పాతపాడు గ్రామాల్లో నాలుగు రోజులుగా పర్యటించిన జాయింట్ ఇన్‌స్పెక్షన్ కమిటీ సభ్యులు రూరల్ తహసీల్దార్ రవీంద్రరావు, పాయకాపురం సీఐ సహేరాబేగం, వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ రాధాకృష్ణ 15 పందెంకోళ్ల పెంపకం దొడ్లను గుర్తించారు. పందేలకు కోళ్లను విక్రయించి ప్రోత్సహిస్తే ఊరుకునేది లేదని ఇప్పటికే నిర్వాహకులకు నోటీసులు కూడా జారీ చేశారు. అలాగే గతంలో పందేలు జరిగిన ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి పాత పందెం బరులను పరిశీలించారు.



పందెంకోళ్ల దొడ్లను పరిశీలిస్తున్న రూరల్ తహసీల్దార్ రవీంద్రరావు, సీఐ సహేరా బేగం

పోలీసుల అదుపులో అనుమానితులు

గతంలో కోడిపందాలు నిర్వహించిన చరిత్ర కలిగిన వారితో పాటుగా పందెం కోళ్లకు కత్తులు కట్టడంతో సిద్ధహస్తులైన పలువురిని పాయకాపురం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ఉద్యోగాలు ఇప్పిస్తానని కుచ్చుటోపి

పెనమలూరు, జనవరి 5 : పోలీసు అధికారి నా దోస్త్.. మంత్రి వద్ద పీఏగా పని చేస్తా.. అంటూ ప్రముఖులతో దిగిన ఫొటోలు చూపించి పలువురుకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ నమ్మించి రూ. లక్షలు దండుకున్న వ్యక్తిపై పోలీసు కమిషనర్‌కు బాధితులు శుక్రవారం ఫిర్యాదు చేశారు. నగరంలోని మధురానగర్‌కు చెందిన వెంకటనారాయణ బ్యాంకు ఉద్యోగి, పోలీసు స్టేషన్ అధికారులతో స్నేహసంబంధాలు కొనసాగిస్తూ తరచూ వారిని కలిసే వాడు. దీన్ని అవకాశంగా తీసుకున్న అతను నిరుద్యోగులను టార్గెట్ చేసి ప్రభుత్వ ఉద్యోగాలిప్పిస్తానంటూ నమ్మబలికాడు. దీంతో మండలంలో పలువురు ఉద్యోగాలు వస్తాయని ఆశ పడి రూ.లక్షలు చెల్లించారు. ఉద్యోగాలు రాకపోవడంతో అనుమానం వచ్చిన బాధితులు గట్టిగా నిలదీయడంతో ఎదురుదాడికి దిగాడు. దీంతో బాధితులు పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఆయన ఏసీపీ సత్యానందంకు కేసును రిఫర్ చేయడంతో బాధితులు ఏసీపీకి సమస్య వివరించారు.

ఆరుగురి బైండోవర్

పాయకాపురం, జనవరి 5 : కోడిపందేల నియంత్రణలో భాగంగా ఆరుగురు వ్యక్తులపై పాయకాపురం పోలీసులు శుక్రవారం బైండోవర్ కేసులు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. పాతపాడుకు చెందిన ఆరేపల్లి వెంకటరత్నం(45), మందా మధుకిరణ్(35), ఈడే వెంకటరెడ్డి(64), నీలం నాగరాజు(35), పలగాని మల్లిఖార్జునరావు (36), కుందావారికండ్రికకు చెందిన దేవరాజు నాగరాజు(45) గతంలో పందెం కోళ్లకు కత్తులు కట్టడం, పందేలు నిర్వహించడం చేసేవారు. ముందస్తు చర్యల్లో భాగంగా వీరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు బైండోవర్ కేసులు నమోదు చేసి రూరల్ ఎమ్మార్వో ఎదుట హాజరుపరిచారు.

వృద్ధురాలి మెడలో గొలుసు చోరీ

పెనమలూరు, జనవరి 5 : కానూరు గ్రామ పరిధి అశోక్ నగర్ వద్ద ఆర్టీసీ సిటి బస్సు దిగి నడుచుకుంటూ వెళుతున్న వృద్ధురాలి మెడలో బంగారు గొలుసు పట్టపగలు చోరీకి గురైంది. పోలీసుల కథనం ప్రకారం ముదినేపల్లి మండలానికి చెందిన యలమంచిలి రాణి శుక్రవారం కానూరు అశోక్‌నగర్‌లో బంధువుల ఇంటికి వచ్చింది. ఆర్టీసీ బస్సు దిగి రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళుతుండగా ఇద్దరు వ్యక్తులు బైక్‌పై వచ్చి వృద్ధురాలి మెడలో ఉన్న 15 కాసుల బంగారు గొలుసును లాక్కొని పారిపోయారు. దీని విలువ సుమారు రూ. లక్షన్నర ఉంటుంది. వృద్ధురాలు పెనమలూరు పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి సీఐ దామోదరరావు దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం మత్తులోనే హత్య

- కూతురిని కొట్టిచంపిన కేసులో తండ్రి అరెస్టు

పాయకాపురం, జనవరి 5 : కన్న కూతురిని కొట్టిచంపిన కేసులో తండ్రిని పాయకాపురం పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. మద్యం మత్తు, క్షణికావేశమే హత్యకు దారితీసిందని పోలీసులు వెల్లడించారు. రాజీవ్‌నగర్ ప్రాంతానికి చెందిన పదవ తరగతి విద్యార్థిని అల్లు కృష్ణవేణి(15) గత నెల 30న అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన విషయం తెలిసిందే. ఆమె మృతిపై ఫిర్యాదులు రావడంతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు బాలికది హత్యేనని నిర్ధారించారు. వివరాల ప్రకారం. రాజీవ్‌నగర్ ప్రాంతానికి చెందిన అల్లు రమణ(38) ఆటో డ్రైవర్‌గా పనిచేస్తుంటాడు. ఇతనికి ఇద్దరు బాబులు, ఒక పాప సంతానం. కూతురు కృష్ణవేణి స్థానిక రాజీవ్ గాంధీ మున్సిపల్ హైస్కూల్లో పదవ తరగతి చదువుతుంది. గత నెల 30న మద్యం సేవించి ఇంటికి వచ్చిన రమణ కూతురిని పిలిచి తరచూ ఫోన్లో ఎవరితో మాట్లాడుతున్నావని ప్రశ్నించాడు. కూతురు చెప్పిన వివరణకు సంతృప్తి చెందక మద్యం మత్తులో ఆమెను విచక్షణ రహితంగా కొట్టాడు. దెబ్బలకు తాళలేక బాలిక అక్కడికక్కడే మృతిచెందింది.



రమణను అరెస్టు చేసిన సీఐ సహేరాబేగం, ఎస్సైలు

కూతురి మృతి విషయాన్ని గోప్యంగా ఉంచిన కుటుంబ సభ్యులు మృతదేహాన్ని ఖననం చేసేందుకు ప్రయత్నించారు. కంట్రోల్‌రూంకు వచ్చిన సమాచారంతో ఘటనా స్థలానికి వెళ్లిన పాయకాపురం పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేశారు.

విద్యార్థులపై కోతుల దాడి

జగ్గయ్యపేట, జనవరి 5: పట్టణంలో 19వ వార్డులో నిర్వహించిన జన్మభూమి ఆటల పోటీలకు వెళ్లి వస్తున్న సెంటర్ స్కూల్ విద్యార్థిని, ఉపాధ్యాయుడిపై కోతుల మంద దాడి చేయటంతో గాయపడ్డారు. కోతులు ఒక్కసారిగా ఎదురు కావటంతో ఏమి చేయాలో తోచక విద్యార్థులు పరుగు లంకించుకోగా, కోతులు వెంబడించి బాలికను, టీచర్‌ను గాయపర్చాయి. 19వ వార్డు ఆకులవారి వీధిలో పిల్లలకు జన్మభూమి నిర్వహణ కమిటీ మ్యూజికల్ ఛైర్ పోటీలు, పాటల పోటీలు నిర్వహించారు. ముక్త్యాల రోడ్డులో ఆ వార్డు పరిధిలోకి వచ్చే సెంటర్ స్కూల్ విద్యార్థులను ఉపాధ్యాయుడు హరిసింగ్‌కు తోడుగా ఇచ్చి హెచ్ఎం కుమార్ పంపించారు. పోటీలు పూర్తయి కార్పొరేషన్ వారి సందులో నుంచి స్కూల్‌కు వస్తుండగా, కోతుల గుంపు ఎదురుపడింది.

[redacted] సంక్షిప్తం

అత్యాచార నిందితుడి అరెస్టు

ఇబ్రహీంపట్నం, జనవరి 5 : బి.ఫార్మసీ చదువుతున్న విద్యార్థినిపై అత్యాచార యత్నానికి పాల్పడిన నిందితుడ్ని స్థానిక పోలీసులు అరెస్టు చేసి కోర్టుకు తరలించారు. గుంటూరు జిల్లా నర్సారావుపేట మండలం బస్వేపురానికి చెందిన అన్నాలదాసు సాగర్(22) పెయింటర్‌గా పనిచేస్తున్నాడు. నోవా ఫార్మసీ కళాశాలలో బి.ఫార్మసీ చదువుతున్న విద్యార్థినిని ప్రేమ పేరుతో బయటకు తీసుకువెళ్లి అత్యాచార యత్నానికి పాల్పడినట్లు ఆమె తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు సాగర్‌ను అదుపులోకి తీసుకుని విచారించి కోర్టులో హాజరు పర్చారు.



మైలవరం
నియోజకవర్గం

మైలవరం, జి.కొండూరు, రెడ్డిగూడెం, ఇబ్రహీంపట్నం,విజయవాడ రూరల్



మైలవరంలో ముస్లీంల ర్యాలీ

ముస్లీంల నిరసన ర్యాలీ

మైలవరం, జనవరి 5: మైలవరం పురవీధుల్లో శుక్రవారం ముస్లీం మైనార్టీల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ జరిగింది. రాజమహేంద్రవరంలోని మసీదులో మజాజన్ ఫరూక్ హత్యకు కారకులైన దోషుల్ని పట్టుకుని శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ ఖాజా, సుభానీ, జానీ, కరీమ్‌దాదా, ఇక్బాల్, రహీం నాయకత్వం వహించారు.

సంక్షిప్తం



మాట్లాడుతున్న విద్యార్థిని

ఇష్టపడి చదవండి

మైలవరం, జనవరి 5: ప్రభుత్వం చేపట్టిన జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో భాగంగా 4వ రోజు శుక్రవారం విద్యా వికాసంపై స్థానిక వీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు విద్యపై మాట్లాడారు. ఒకేషనల్ (ఓఎ) విద్యార్థినులు కె. అఖిల, వి. నాగలక్ష్మి మాట్లాడుతూ కమ్యూనికేషన్ స్కిల్స్‌తో పాటు జనరల్ స్టడీస్ కోర్సులను ఇష్టపడి చదివి ఉన్నతస్థానాలకు ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్స్‌పాల్ శ్రీరామ్మూర్తి, అధ్యాపకులు రామయ్య చౌదరి, వై.విలక్ష్మీరాజ్యం, కె. శారదా కుమారి పాల్గొన్నారు.



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న మంత్రి ఉమా

క్యాలెండర్, డైరీల ఆవిష్కరణ

జి.కొండూరు, జనవరి 5: కుంట ముక్కల తూర్పు చెరువు నీటి సంఘం అధ్యక్షుడు సుకవాసి శ్రీహరి ముద్రింప చేసిన 2018 నూతన సంవత్సర క్యాలెండర్‌ను, డైరీని కందులపాడులో మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు శుక్రవారం ఆవిష్కరించారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది క్యాలెండర్, డైరీలను ముద్రించినందుకు శ్రీహరిని మంత్రి ఉమా అభినందించారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు పాల్గొన్నారు.

విద్యతోనే ఉన్నత శిఖరాలు

రెడ్డిగూడెం, జనవరి 5: సమాజంలో ప్రతి మానవుడు విద్యవల్లే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తాడని ఎంపీడీవో రామకృష్ణనాయక్ అన్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా 4వ రోజు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో విద్యా వికాసం సభను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్డిగూడెం ఉన్నత పాఠశాల, ఆదర్శ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నృత్య ప్రదర్శలు నిర్వహించగా ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్‌ఎం నారాయణరావు, ఉపాధ్యాయులు రామకృష్ణ, కిషోర్, శ్రీనివాసరావు, నరసింహారావులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి జన్మభూమి

మంత్రి ఉమా

జి.కొండూరు, జనవరి 5: అర్హులైన అందరికీ అన్ని సంక్షేమ ఫలాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. మండల పరిధిలోని కందులపాడు, వెలగలేరు గ్రామాల్లో జన్మభూమి మాఊరు గ్రామ సభలు శుక్రవారం జరిగాయి. కందులపాడు సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను, బ్యాంకు లింకేజ్ రుణాల చెక్కులను, చంద్రన్న సంక్రాంతి కానుకలను అందించారు. తొలుత నూతనంగా నిర్మించిన పంచాయతీ భవన సముదాయాన్ని ఆయన ప్రారంభించి త్వరితగతిన భవనాన్ని నిర్మించిన మాజీ సర్పంచ్ ఆలూరి రాజబాబును అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రభుత్వం పారదర్శకంగా పరిష్కరించేందుకు జన్మభూమి సభలు ఎంతగానో దోహదం చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేములకొండ తిరుపతిరావు, జడ్పీటీసీ సభ్యుడు కాజ బ్రహ్మయ్య, మండల ప్రత్యేకాధిరి శివకుమార్, తహసీలాద్ర్ కె.సుధారాణి, ఎంపీడీవో బి.ఎం.లక్ష్మికుమారి, పంచాయతీరాజ్ ఏఈ కె.శ్రీనివాస్, ఏవో రాంకుమార్, మండల జన్మభూమి కమిటీ సభ్యులు మంగలంపాటి వెంకటేశ్వరరావు, మన్నె కోటిబాబు, సర్పంచ్ మందా రమేష్, ఆలూరి రాజబాబు, మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు ఉయ్యూరు వెంకట నరసింహారావు, కొల్లి నాగేశ్వరరావు, లంక రామకృష్ణ, రాజశేఖర్, శ్రీనివాసరావు, చనమోలు శివ కోటేశ్వరరావు, జమ్ముల శేషగిరిరావు, సర్పంచ్ భూపతమ్మ, ఎంపీటీసీ సభ్యుడు వెంకట లక్ష్మి, కార్యదర్శి ఎం.మహాలక్ష్మమ్మ పాల్గొన్నారు.



కందులపాడులో పంచాయతీ నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి ఉమా



శ్రీచైతన్యలో వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ సతీష్

శ్రీ చైతన్యలో వైద్యపరీక్షలు

మైలవరం, జనవరి 5: స్థానిక శ్రీచైతన్యస్కూల్లో స్మార్ట్ లివింగ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఉచిత వైద్యశిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. మైలవరం తేజశ్వి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ కె. సతీష్‌కుమార్ (ఫిజీషియన్), డాక్టర్ కె.ఇందిరాప్రియదర్శిని (గైనకాలజిస్ట్) విద్యార్థులకు రక్తపరీక్షలు, స్కానింగ్, గుండె సంబంధ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ శిబిరంలో 200 మంది విద్యార్థులకు, తల్లిదండ్రులకు వైద్య సంబంధిత సలహాలు, సూచనలు ఇచ్చారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి. శేషుబాబు పాల్గొన్నారు.

షటిల్ టోర్నమెంట్ ప్రారంభం

రెడ్డిగూడెం, జనవరి 5: క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ధారుడ్యానికి ఎంతో ఉపయోగపడతాయని మండల టీడీపీ అధ్యక్షుడు ముప్పిడి నాగేశ్వరరెడ్డి అన్నారు. స్థానిక దళితవాడ యూత్ ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీ సీఎస్ఐ చర్చి ఆవరణలో మండలస్థాయి షటిల్ టోర్నమెంట్ పోటీలను గురువారం రాత్రి మండల టీడీపీ అధ్యక్షుడు ముప్పిడి నాగేశ్వరరెడ్డి ప్రారంభించారు. మూడురోజులపాటు జరగనున్నఈ టోర్నమెంట్‌ను నాగేశ్వరరెడ్డి ప్రారంభించారు. విజేతలకు నగదు బహుమతులు అందించనున్నట్లు కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవ జి. విశ్వనాథ్, యువకులు పాల్గొన్నారు.

సాగర్ జలాలు విడుదల చేయండి

▸ శ్రీవాత్సవను కలిసిన సాగునీటిసంఘాల ప్రతినిధులు

రెడ్డిగూడెం, జనవరి 5: సాగర్ ఎడమకాలువ 3వ జోన్‌కు సాగర్ జలాలు విడుదల చేయాలని సాగునీటి సంఘాల ప్రతినిధులు గురువారం కృష్ణారివర్ మేనేజ్‌మెంట్ బోర్డు ఛైర్మన్ శ్రీవాత్సవను కలిసి వినతిపత్రాన్ని అందజేసినట్లు జలవనరుల శాఖ అపెక్స్ కమిటీ సభ్యులు ఆళ్ల గోపాలకృష్ణ తెలిపారు. కుదప గ్రామసభకు వచ్చిన ఆయన మాట్లాడుతూ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు సూచనల మేరకు ఎడమకాలువ పరిధిలోని 3వ జోన్‌కు 4 టీఎంసీలు నీటిని విడుదల చేయాలని కోరామని, తెలంగాణ ప్రభుత్వానికి 4టీఎంసీల నీటిని విడుదల చేయాలని కేఆర్‌అండ్‌బీ ఛైర్మన్ సూచించినట్లు తెలిపారు. తెలంగాణ చీఫ్ ఇంజనీర్‌ను కలిసి ఆంధ్ర ప్రాంతానికి 6వ తేదీ నుంచి నీటి విడుదలకు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి మౌఖిక ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల అధికారులు సమన్వయం చేసుకుని నీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆయనవెంట ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ పుల్లయ్యచౌదరి, విస్సన్నపేట 25 డీసీ ఛైర్మన్ కేశిబాబు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు రాజ్‌కుమార్ ఆర్థిక సాయం



ఆర్థికి సాయం చేస్తున్న కాజ రాజ్‌కుమార్

జి.కొండూరు, మైలవరం, జనవరి 5: మైలవరం పట్టణంలో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన పుల్లూరు, చేగిరెడ్డిపాడు గ్రామాలకు చెందిన వారి కుటుంబాలను వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కాజ రాజ్‌కుమార్ శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా తన వంతు సాయంగా పుల్లూరు గ్రామంలోని మృతులు గరికపాటి నాగమణి, గరికపాటి నాగేశ్వరరావు, సగుర్తి లతల కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ.10 వేల చొప్పున అందించారు. మందా రూతుమ్మ, మందా రాజేశ్వరిలకు చెరో రూ.10 వేల చొప్పున వారి కుటుంబానికి అందించారు. వెంకటాపురం అగ్ని ప్రమాదంలో ఇళ్ల కోల్పోయిన కొప్పుల శంకర రెడ్డిని పరామర్శించి రూ.20 వేల ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు కాజ బ్రహ్మయ్య, అప్పిడి సత్యనారాయణ రెడ్డి, రహీమ్, వెంకట్రామయ్య, శీలం ప్రతాప్ రెడ్డి, దేశం సుధాకర రెడ్డి, వెంకట్రావ్, విష్ణు, సర్పంచ్ వరలక్ష్మి, గోపిరెడ్డి పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పరీక్షలో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో ప్రిన్సిపాల్ కె.విజయరాజు

ఇబ్రహీంపట్నం, జనవరి 5: ఇన్‌టర్సో పరీక్షలో స్థానిక శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. జాతీయ స్థాయిలో నిర్వహించిన ఈ పరీక్షలో స్థానిక స్కూల్ నుంచి 78 మంది విద్యార్థులు హాజరై సత్తాచాటారు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను ఏజీఎం మురళీ కృష్ణ, రీజనల్ ఇన్‌చార్జి తాడికొండ వినోద్‌కుమార్, డీన్ రాజశేఖర్, ఉపాధ్యాయులు అభినందించారు.

కుళాయిలు ప్రారంభం

ఇబ్రహీంపట్నం, జనవరి 5: శాలివాహన నగర్‌లో నీటి కుళాయిలను కొండపల్లి సర్పంచ్ వెనిగళ్ల అమ్మాజీ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొండపల్లిలో ప్యూర్‌ఫైడ్ మినరల్ వాటర్ సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. శాలివాహననగర్‌లో గతంలో రూ.10లక్షలు ఖర్చు చేసి సిమెంట్ రోడ్లు వేసినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ హైదర్, వార్డు సభ్యుడు వంగవీటి రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మలవిసర్జన ప్రదేశాల్లో హెచ్చరిక బోర్డులు

గొల్లపూడి, జనవరి 5: గత 18 రోజులుగా జరుగుతున్న ఆత్మగౌరవ దీక్షలో భాగంగా శుక్రవారం గ్రామ పంచాయతీ అధికారులు మలవిసర్జన ప్రదేశాల్లో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. శనివారం చెంబు చచ్చింది - ఆత్మగౌరవం బతికింది అనే నినాదంతో చెంబును ఊరేగిస్తూ ఊరిబయట చెంబును పాతిపెట్టే కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

జి.కొండూరు, కట్టుబడిపాలెం గ్రామాల్లో ర్యాలీలు

జి.కొండూరు, జనవరి 5: ఆత్మగౌవర దీక్షలో భాగంగా మండల కేంద్రమైన జి.కొండూరు, కట్టుబడిపాలెం గ్రామంలో పాఠశాలల విద్యార్థులతో గ్రామ పురవీధుల్లో ర్యాలీలు చేయించారు. వ్యక్తిగత పరిశుభ్రతలో భాగంగా ప్రతి ఒక్కరూ విధిగా మరుగుదొడ్డి వినియోగించాలని కట్టుబడిపాలెం గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు పలు సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జి.కొండూరు ఎంపీపీ పాఠశాల హెచ్.ఎం. వై.రాజశేఖర్, ఉపాధ్యాయులు వి.రాంబాబు, కట్టుబడిపాలెం జడ్పీ పాఠశాల హెచ్‌ఎం. ఉషా, నోడల్ ఆఫీసర్ ఐ.రామయ్య, బుస్సు ఏడుకొండలు, కావిటి వెంకట్రావ్ తదితరులు పాల్గొన్నారు.



జి.కొండూరులో విద్యార్థుల ర్యాలీ


రోగికి వైద్యం చేస్తున్న డాక్టర్ వాహిని

ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

జి.కొండూరు, జనవరి 5: మండల పరిధిలోని కందులపాడు గ్రామంలో శుక్రవారం జన్మభూమి మాఊరు గ్రామ సందర్భంగా వెల్లటూరు ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సుమారు 64 మంది రోగులకు డాక్టర్ వాహిని వైద్య సేవలు అందించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

విద్యా వికాసానికి ప్రభుత్వం కృషి

▸▸ గుంటుపల్లి జన్మభూమిలో మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

గుంటుపల్లి(ఇబ్రహీంపట్నం) జనవరి 5: ప్రభుత్వం 23వేల కోట్లు వెచ్చించి విద్యా విసాకానికి కృషి చేస్తోందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, అన్నారు. నాల్గవ రోజు ఐదవ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమం శుక్రవారం గుంటుపల్లి జడ్పీ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ధేశించిన విద్యా విధానాన్ని వివరించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేసే విధంగా సాధికార మిత్రలను నియమించినట్లు తెలిపారు. గడిచిన మూడేళ్లలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో రూ.5.54కోట్ల అభివృద్ధి పనులు జరిగినట్లు తెలిపారు. డ్రెయినేజీ పనులకు రూ.2.75కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. 400 మంది డ్వాక్రా సభ్యులకు రూ.2.32కోట్లు రుణాల చెక్కును ఇచ్చినట్లు తెలిపారు. రైతు బంధు పథకం ద్వారా రైతుకు మంజూరైన ట్రాక్టర్‌ను మంత్రి దేవినేని ఉమా పంపిణీ చేశారు. మాజీ


రైతుకు ట్రాక్టర్‌ను అందజేస్తున్న మంత్రి దేవినేని ఉమా

సర్పంచ్ చెరుకూరి నరసింహయ్య ఆధ్వర్యంలో మహిళలకు రూ.35వేలతో పసుపు కుంకుమ, కొత్త దుస్తులు అందజేసి మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు సీమంతం కార్యక్రమంలో మహిళలను ఆశీర్వదించారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేసిన 1992-93 బ్యాచ్‌కు చెందిన అనిల్ కుమార్‌ను మంత్రి శాలువాతో సత్కరించారు.

ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల సేవలు గుర్తించి అభినందించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు చెన్నుబోయిన రాధ, వైస్ ఎంపీపీ చెరుకూరి వెంకటకృష్ణ, సర్పంచ్ డి.రమణ; ఎంపీటీసీలు వెంకయ్య నాయక్, నాగబాబు, టీడీపీ నాయకులు జంపాల సీతారామయ్య, రామినేని రాజశేఖర్, జాస్తి రామకృష్ణ, పెదర్ల రవి, జాస్తి వెంకటేశ్వరరావు, చెరుకూరి అప్పారావు, పెదర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు.


వెల్వడం జన్మభూమిలో మాట్లాడుతున్న ఏవో రంగారావు

రైతులకు యంత్ర పరికరాలు: ఏవో

మైలవరం, జనవరి 5: సన్న, చిన్నకారు రైతుల సహా అందిరికీ యంత్ర పరికరాలను అందజేయనున్నట్లు మైలవరం వ్యవసాయాధికారి ఏవీఎస్ రంగారావు పేర్కొన్నారు. జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వెల్వడంలో జరిగిన సదస్సులో రంగారావు రైతులనుద్దేశించి ప్రసంగించారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో వరి సాధారణ దిగుబడి వచ్చిందని రబీలో సాగునీటి వనరులున్న రైతులు దాళ్వాకు సమాయత్తమవుతున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ జలసిరి కార్యక్రమం ద్వారా ఎందరో చిన్నకారు రైతులు లబ్ధి పొందుతున్నారన్నారు. తహసీల్దార్ శివయ్య మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన మైలవరం పట్టణంలో జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో పేదలకు నివేశన స్థలాలు పట్టాల పంపిణీ చేయనున్నట్లు ప్రకటించారు. జన్మభూమిలో 35 మంది గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోసర్పంచ్ వసుంధర, అధికారులు రవిశంకర్, ప్రభాకర్, అశోక్, నాయకులు బాణోతు లక్ష్మీ, రాము, వెంకటేశ్వరరావు, తోట అచ్చమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలే ప్రభుత్వ లక్ష్యం

▸▸ ఎంపీపీ తోటకూర నారాయణరావు


కుదప గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీపీ తోటకూర నారాయణరావు

రెడ్డిగూడెం, జనవరి 5: అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ తోటకూర నారాయణరావు అన్నారు. మండల పరిధిలోని కుదపలో అధికారులు జన్మభూమి - మాఊరు గ్రామసభను శుక్రవారం నిర్వహించారు. ఈ గ్రామసభలో 140 మంది ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు ఆర్ఐ కరీముల్లా తెలిపారు. అనంతరం గర్భిణీలకు సీమంతాల కార్యక్రమం నిర్వహించారు. 16 గ్రూపులకు రూ.85,60లక్షల చెక్కులను అందజేశారు. 66 మంది విద్యార్థులకు రూ.79200 స్కాలర్‌షిప్ అందజేసినట్లు ఏపీఎం రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణనాయక్, ఈవోపీఆర్‌డీ బాల వెంకటేశ్వరరావు, ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ పుల్లయ్యచౌదరి, విస్సన్నపేట డీసీ చైర్మన్ కేశిబాబు, ఆళ్ల గోపాలకృష్ణ, టీడీపీ నాయకులు కె. విజయబాబు, నాగేశ్వరరెడ్డి, సర్పంచ్ భిక్షాలు, చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో అవగాహన

గొల్లపూడి, జనవరి 5: ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ సాధనాల వెంకటేశ్వరశర్మ తెలిపారు. శుక్రవారం గొల్లపూడి బొడ్డురాయి సెంటర్ కమ్యూనిటీ హాలులో విజయవాడ ఎస్‌ఆర్‌ఆర్ కళాశాల నుంచి వచ్చిన విద్యార్థులతో కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో పేద, మధ్య తరగతి ప్రజలు సమస్యలను ఎలా పరిష్కరించుకోవాలి, పరిసరాల పరిశుభ్రత ఎలా సాధించాలని అనే అంశాలపై రోజుకొక ప్రాంతంలో అవగాహన నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎంపీపీ వడ్లమూడి జగన్మోహనరావు, వార్డు సభ్యులు నూతులపాటి జగన్మోహనరావు, ధనేకుల లక్ష్మయ్య, ఎంపీటీసీ సభ్యుడు సాధనాల కిరణ్, టీడీపీ నేతలు వడ్లమూడి చలపతిరావు, సాధనాల ప్రసాద్, విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.


ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

హ్యాండ్‌బాల్ విజేతలకు అభినందనలు

జి.కొండూరు, జనవరి 5: విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఈనెల మూడవ తేదీన జరిగిన జిల్లాస్థాయి 81వ గ్రిగ్ మెమోరియల్ హ్యాండ్‌బాల్ పోటీల్లో స్థానిక జడ్పీ పాఠశాల విద్యార్థులు రెండు విభాగాల్లో జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చారు. అండర్ -17 బాలుర విభాగంలో జిల్లాలో రెండో స్థానం, అండర్ -14 బాలికల విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ మేరకు ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను, వారికి శిక్షణ ఇచ్చిన పీడీ సీజర్ రెడ్డి, పీఈటీని శుక్రవారం పాఠశాలలో ఎంపీపీ వి.తిరుపతిరావు, హెచ్.ఎం. వై.రాజశేఖర్ రెడ్డి, ఎస్.ఎం.సీ చైర్మన్ బి.కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

కోడి పందేలు నిర్వహిస్తే చర్యలు : ఎస్సై రామకృష్ణ


మాట్లాడుతున్న ఎస్సై రామకృష్ణ

మైలవరం, జనవరి 5: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కోడిపందేలు, పేకాట నిర్వహిస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయని మైలవరం ఎస్సై జి. రామకృష్ణ అన్నారు. స్థానిక ఎస్‌వీఎస్ కళ్యాణ మండపంలో కోడిపందేలపై స్థానికులకు అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ కోడిపందేలు నిర్వహించే వారిపై ఇప్పటికే బైండోవర్‌లు నమోదు చేశామన్నారు. పండుగను కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకోవాలని, జూదాలాడుతూ దొరికినవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎండీ రఫీ, ఏపీయుడబ్ల్యుజే జిల్లా అధ్యక్షుడు వెంకట్రావు పాల్గొన్నారు.

సంక్షిప్తం


ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

సద్భావనా ర్యాలీ

మైలవరం, జనవరి 5: స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్, స్వచ్ఛ భారత్ నినాదంలో భాగంగా స్థానిక ఎస్వీఆర్జీఎన్ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థులు శుక్రవారం సద్భావనా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో బహిరంగ మలవిసర్జన మానుకోవాలని, దాని వల్ల వచ్చే అనర్థాలను వివరించారు. ఈ సందర్భంగా స్థానిక బోసుబొమ్మ సెంటర్లో ఆత్మగౌరవ ప్రతిజ్ఞ చేయించారు. ర్యాలీలో సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా అందజేత

గొల్లపూడి,జనవరి 5: గొల్లపూడిలోని సిద్ధార్థ నగర్‌లో కాడమంచి లాలుమ్మ అనే మహిళ అకాల మరణంతో చనిపోగా ఆమె నామినీకి శుక్రవారం చంద్రన్న బీమా అందజేసినట్లు సర్పంచ్ సాధనాల వెంకటేశ్వరమ్మ తెలిపారు. తక్షణ సహాయార్థం 5 వేలు అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ తెలుగు యువత ఉపాధ్యక్షుడు కొండపల్లి దుర్గారావు, బీమా మిత్ర సభ్యురాలు పాల్గొన్నారు.

ప్రత్యేక హోదా కల్పించాలి

బీఎస్పీ నేత వెంకటేశ్వరరావు

మైలవరం, జనవరి 5: రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పించాలని బహుజన సమాజ్‌పార్టీ బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు గాలంకి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ప్రత్యేకహోదాతో పాటు విశాఖకు ప్రత్యేకరైల్వేజోన్, కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈమేరకు మైలవరం తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ప్రదర్శనంగా వెళ్లి వినతిపత్రం అందజేశారు.


మొక్కలు నాటుతున్న టీడీపీ నేతలు

ప్రతి ఒక్కరూ మొక్కల్ని కాపాడాలి

జి.కొండూరు, జనవరి 5: ప్రతి ఒక్కరూ విధిగా ఒక మొక్క నాటడమే కాక దాన్ని కాపాడాలని టీడీపీ నేతలు సూచించారు. మండల పరిధిలోని పినపాక గ్రామం నుంచి విద్యానగరం గ్రామం వరకు రహదారికి రెండు వైపులా శుక్రవారం టీడీపీ నేతలు మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ గరికపాటి స్వామిదాసు, వేములకొండ వెంకటేశ్వరరావు, జైపాల్, అత్తి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి సేద్యానికి శాస్త్రీయత



శిక్షణలో పాల్గొన్న రైతులు, ఉద్యోగులు

● ఇది సైన్స్‌లో భాగమే... ● మెరుగైన సమాజం కోసం కలిసి రావాలి ● శిక్షణ తరగతుల్లో సుభాష్ పాలేకర్

గుంటూరు, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): 'ప్రకృతి సేద్యానికి శాస్త్రీయత ఉంది.. శాస్త్రవేత్తలు, అధికారులు దీనిని కొట్టివేయడం మంచిది కాదు.. జీరో బడ్జెట్, ప్రకృతి సేద్యంపై ఎక్కడైన చర్చించడానికి సిద్ధంగా ఉన్నాం' అని సుభాష్ పాలేకర్ స్పష్టం చేశారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదుట ఆవరణలో జీరో బడ్జెట్, ప్రకృతి సేద్యంపై ఆరవ రోజు శుక్రవారం శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. కార్యక్రమానికి వ్యవసాయ శాఖ ప్రభుత్వ సలహాదారుడు పెండేకంటి విజయకుమార్ అధ్యక్షత వహించారు. సుభాష్ పాలేకర్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ సహజ వనరులను ఉపయోగించి సేద్యం చేయడమే ప్రకృతి సాగు అని తెలిపారు. జీవామృతం, ఘన జీవామృతం తయారీ సైన్స్ ద్వారా వచ్చినట్లు చెప్పారు. రసాయనిక ఎరువులు, పురుగుమందులు విచ్చలవిడిగా ఉపయోగించి భూమి ఆరోగ్యాన్ని ఇప్పటివరకు దెబ్బతీశారు. ప్రస్తుతం భూమిలో మొక్కకు పూర్తిస్థాయిలో ఆహార పదార్థాలను అందించే శక్తి లేదన్నారు. రైతులు ఉపయోగించిన రసాయనిక ఎరువులు, పురుగు మందులు భూమిలో జీవరాసులను ధ్వంసం చేసినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. భూమి లోపలకు వెళ్లే కొద్ది మొక్కలకు మేలుచేసే పోషక పదార్థాలు కుప్పలు తెప్పలుగా ఉంటాయన్నారు. పైన రసాయనిక ఎరువులు, పురుగు మందుల కలుషితాలు పొరలుగా ఉంటూ లోపల ఉండే జీవరాశులను దెబ్బతీస్తున్నట్లు చెప్పారు.


ఒంగోలు జాతి మేలు...

ప్రకృతి సేద్యంలో ఒంగోలు జాతి ఆవులు ఎంతో మేలు చేస్తాయని సుభాష్ పాలేకర్ స్పష్టం చేశారు. విదేశీ రకాలైన జెర్సీ ఆవే కాదన్నారు. గుజరాత్, సౌరాష్ట్ర, బుందేల్‌ఖండ్, రాజస్థాన్, ఉత్తర కర్నాటక, తెలంగాణలో ఆవుల సంతతి ఎక్కువగా ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఒంగోలు జాతి ఆవులు ఎంతో గుర్తింపు పొందినట్లు తెలిపారు. మన దేశానికి చెందిన ఒంగోలు జాతిని ప్రపంచంలో అందరూ గుర్తించారు. మనం మాత్రం ఒంగోలు జాతిని అభివృద్ధి చేయడం లేదని పాలేకర్ ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా 35 కోట్ల ఎకరాల భూములు ఉన్నాయి. దీనికి 4 కోట్ల ఆవులు సరిపోతాయన్నారు. ప్రస్తుతం దేశంలో 8 కోట్ల అవులు ఉన్నట్లు చెప్పారు. వ్యవసాయ రంగంలో రెండెంకెల వృద్ధిరేటు, రైతుల ఆదాయాన్ని పెంచే విధంగా ప్రధాని నరేంద్ర మోదీ, ఏపీ సీఎం చంద్రబాబులు కృషి చేస్తున్నట్లు ప్రశంసించారు.

రాష్ట్రంలో ప్రత్యేక విభాగం...

ఆంధ్రప్రదేశ్‌లో ప్రకృతి సేద్యం కోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు వ్యవసాయ శాఖ స్పెషల్ కమిషనర్ డాక్టర్ హరిజవహర్‌లాల్ తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఈ విభాగానికి సీనియర్ అధికారిని ప్రాజెక్టు డైరెక్టర్‌గా (పీడీ)ని నియమించబోతున్నట్లు చెప్పారు. ప్రభుత్వ సలహాదారుడు పెండేకంటి విజయకుమార్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వ్యవసాయ ఉత్పత్తులు రసాయనిక పదార్థాలతో కలుషితాలుగా మారినట్లు చెప్పారు. ప్రజలకు నాణ్యమైన ఆహార ఉత్పత్తులు అందించడానికి అందరు ప్రకృతి సేద్యాన్ని చేపట్టాలన్నారు. కార్యక్రమంలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా, వ్యవసాయ శాఖ జేడీ విజయభారతి, డీడీలు తిరుపయ్య, రామలింగయ్య, ప్రకృతి సేద్యం డీడీ సుబ్బారావు, జిల్లా అధికారి రామ్మోహన్ తదితరులు ప్రసంగించారు. ప్రధానంగా ఆవు వలన వ్యవసాయ రంగంలో కలిగే ప్రయోజనాలు, జీవామృతం, ఘన జీవామృతం తయారీ తదితర అంశాలను సుభాష్ పాలేకర్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.


శాస్త్రీయత లేదనటం అవివేకం



పెట్టుబడి లేని వ్యవసాయానికి శాస్త్రీయత లేదనటం అవివేకం. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా హైబ్రిడ్ విత్తనాలు కనిపెట్టారు. దశాబ్దకాలంగా హరిత విప్లవం ఫలితాలు అందటం లేదు. భూమి సైతం సారం కోల్పోయి కొన్ని ప్రాంతాల్లో నిస్సారంగా మారుతోంది. ఇలాంటి పరిస్థితిల్లో పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం ఎంతో మేలు. గో ఆధారిత వ్యవసాయంతో భూమికి ఎంతో మేలు. ప్రభుత్వ ప్రోత్సాహం బాగుంది. దీంతోపాటు ప్రకృతి సేద్యం చేసే రైతులకు కొన్ని రాయితీలు కల్పించి, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉంది.

- రెహమాన్, వ్యవసాయ శాఖ విశ్రాంత ఏడీ, పశ్చిమ గోదావరి

వ్యవసాయంలో ఆదాయం ఉంది



ఆరు సంవత్సరాలుగా ఇన్ఫోసిస్‌లో ఉద్యోగం చేస్తున్నా. కొన్ని సంవత్సరాలుగా వ్యవసాయంలో కొత్త పద్ధతుల గురించి వివరాలు తెలుసుకుంటున్నా. వీటన్నింటిలో ప్రకృతి సేద్యమే సరైనదని అనిపించింది. వ్యవసాయంలో ఆదాయంతో ఆనందం ఉందని అర్థమవుతుంది. ప్రకృతిలో జీవిస్తూ మంచి వాతావరణంలో సంపాదించుకునే అవకాశం ఉంది. అందుకే ఉద్యోగం వదిలేసి వ్యవసాయం చేస్తూ ఆరోగ్యకరమైన జీవనం సాగిద్దామనకుంటున్నా.

- మణికంఠ, లచ్చన్నగుడిపాడు, తాడికొండ మండలం

దళారులను అదుపు చేయాలి



పెటుబడి లేని వ్యవసాయంలో నాణ్యమైన దిగుబడులు వస్తున్నాయని అంటున్నారు. అయితే ఆ దిగుబడులను మార్కెటింగ్ చేసుకునే అవకాశాలు లేవు. ఇప్పుడున్న మార్కెటింగ్ వ్యవస్థ పూర్తిగా దళారుల చేతిలోకి వెళ్లింది. ఈ పరిస్థితుల్లో ప్రకృతి సేద్యం ఉత్పత్తులకు అధిక ధర వస్తుందనటం అనుమానమే. రైతే నేరుగా పంటను వినియోగదారుడి వద్దకు తీసుకువెళ్లలేరు. ప్రభుత్వాలు ఈ విషయంపై దృష్టి సారించాలి.

- మునునూరు రమేష్‌బాబు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కార్యదర్శి, గుంటూరు

ఫిబ్రవరి 9 నుంచి కాకినాడలో రెవెన్యూ ఆటల పోటీలు

ఏపీఆర్ఎస్ఏ అధ్యక్షుడు బొప్పరాజు

విజయవాడ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయిలో ఫిబ్రవరి 9, 10, 11 తేదీలలో మూడు రోజుల పాటు 'రెవెన్యూ ఆటల పోటీలు - సాంస్కృతిక ఉత్సవాలు' నిర్వహించనున్నట్టు ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి తాము ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ప్రస్తుతం ఐదవ రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని కాకినాడ పట్టణంలో నిర్వహించాలని నిర్ణయించినట్టు చెప్పారు. ఫిబ్రవరి 9న ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర భూపరిపాలనా ప్రధాన కమిషనర్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొంటారని చెప్పారు. ఫిబ్రవరి 11న ముగింపు రోజున ముఖ్యమంత్రి చంద్రబాబునాయడు, ఉప ముఖ్యమంత్రులు నిమ్మకాయల చినరాజప్ప, కేఈ కృష్ణమూర్తి తదితరులు పాల్గొంటారని చెప్పారు. ప్రతి జిల్లా నుంచి 100 మంది క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రెవెన్యూ ఉద్యోగులంతా ఐకమత్యంతో విజయవంతం చేయాలని ఆయన కోరారు.

2వ గ్రేడ్ పురపాలక సంఘంగా తాడేపల్లి

అమరావతి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): గుంటూరు జిల్లాలోని తాడేపల్లి పురపాలక సంఘం స్థాయిని 2వ గ్రేడ్ మున్సిపాలిటీగా పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. ఇప్పటి వరకూ 3వ గ్రేడ్ మున్సిపాలిటీగా ఉన్న దీనిని తక్షణమే 2వ గ్రేడ్‌కు పెంచుతున్నట్లు వాటిల్లో పేర్కొంది. దీని వార్షికాదాయం రూ.7 కోట్లు దాటినందున ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు ప్రకటించింది.

ఓపెన్ ఫోరంలో 15 దరఖాస్తులకు అనుమతులు

అమరావతి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): విజయవాడలోని సీఆర్డీయే ప్రధాన కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఓపెన్‌ఫోరంలో నిబంధనలకు అనుగుణంగా ఉన్న 15 దరఖాస్తులను డెవలప్‌మెంట్ ప్రమోషన్ విభాగం డైరెక్టర్ కె.నాగసుందరి ఆధ్వర్యంలోని అధికారులు అప్పటికప్పుడే ఆమోదించి, ప్రాథమిక అనుమతి పత్రాలను అందజేశారు. మొత్తం 17 అప్లికేషన్లు రాగా, వాటిల్లో ఒకదానికి సంబంధించి అదనపు సమాచారం కోరిన అధికారులు మరొకదానిని మాత్రం తిరస్కరించారు. లే అవుట్ల కోసం 9 దరఖాస్తులు రాగా అన్నింటినీ ఆమోదించగా, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ కోసం వచ్చిన మూడింట్లో రెండింటికి మంజూరు చేసి, మరొక దానిని అదనపు సమాచారంతో సమర్పించాల్సిందిగా సూచించారు. మార్ట్‌గేజ్ ఏరియా రిలీజ్, ఫైనల్ లేఅవుట్‌కు అనుమతుల కోసం ఒక్కొక్క దరఖాస్తు రాగా రెండింటినీ ఆమోదించారు. లేఅవుట్ అభివృద్ధికి గడువు పొడిగింపు కోరుతూ ఒక దరఖాస్తు అందగా అనుమతించారు. పరిశ్రమల కోసం 2 రాగా, ఒకదానిని ఆమోదించి, ఇంకొకదానిని తిరస్కరించారు. కార్యక్రమంలో డెవలప్‌మెంట్ ప్రమోషన్ విభాగం జాయింట్ డైరెక్టర్లు కె.ధనుంజయరెడ్డి, బి.బాలాజీ, ఇతర అధికారులు కూడా పాల్గొన్నారు.

వార్తలు



మంత్రి లోకేష్‌ను కలిసిన డిప్లొమా ఇంజనీర్స్

గ్రామీణాభివృద్ధికి సహకరిస్తాం

డిప్లొమా ఇంజనీర్స్

విజయవాడ రూరల్, జనవరి 5: పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఐటీశాఖ మంత్రి నారా లోకేష్‌ను కృష్ణా జిల్లా డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలువురు పీఆర్ ఇంజనీర్లు శుక్రవారం కలిశారు. గుంటూరు జిల్లా ఉండవల్లిలోని సీఎం నివాసంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గుళ్లపల్లి సోమేశ్వరరావు ఆధ్వర్యంలో వీరు కలిశారు. ఈ సందర్భంగా శాఖాపరంగా మంత్రి తీసుకునే నిర్ణయాలకు కట్టుబడి పనిచేస్తామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలల్లో సీసీ రోడ్లు, డ్రెయిన్‌ల నిర్మాణాలతోపాటు గ్రామీణ ప్రాంతాలను ప్రగతివైపు పయనించేలా పూర్తి సహాయ సహకారాలను అందజేస్తామన్నారు. అనంతరం డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ క్యాలెండర్, డైరీని మంత్రి లోకేష్ ఆవిష్కరించారు.



ప్రదర్శనలో కొలువుదీరిన బొమ్మలు

ఆకట్టుకున్న లేపాక్షి ప్రదర్శన

పటమట, జనవరి 5: గత ఏడాది డిసెంబర్ 29న స్థానిక స్టెల్లా కాలేజి ఆడిటోరియంలో ప్రారంభమైన లేపాక్షి హస్తకళల ప్రదర్శన ఆదివారంతో ముగియనున్నది.నిర్వాహకులు మాట్లాడుతూ హస్తకళలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఆదివారం వరకు సాగే ఈ ప్రదర్శనను ప్రజలు ఆదరించాలని అన్నారు. వివిధ రకాల వస్త్రాలు, బొమ్మలు, పెయింటింగ్స్‌తో కొలువైన లేపాక్షి హస్తకళల ప్రదర్శన అందరిని ఆకట్టుకుంటుందన్నారు.

హైడ్రోజన్‌తో ఇంజన్లను శుభ్రపరచాలి

ఆటోనగర్, జనవరి 5: పర్యావరణ పరిరక్షణకు వాహనాల ఇంజన్లను హైడ్రోజన్ వినియోగించి శుభ్రపరచుకుంటే ఇంజన్ల నుంచి వెలువడే పొగను నియంత్రించవచ్చని అమరావతి కార్ మెకానిక్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు టిఎస్ దివాకర్ తెలిపారు. శుక్రవారం ఆటోనగర్ మహానాడు రోడ్డులోని పద్మమోటర్స్ ఆవరణలో హైడ్రోజన్ వినియోగంతో వాహనాల ఇంజన్లు శుభ్రంచేసే మోటర్ క్లీన్ మిషన్ ప్రదర్శన జరిగింది. దివాకర్ మాట్లాడుతూ హైడ్రోజన్ ఇంజన్లలో పేరుకుపోయిన కార్బన్‌ను తొలగిస్తుందని దీంతో పొగను తగ్గించి ఇంజన్ జీవితకాలన్ని పెంచుతుందన్నారు.

సొంత ఇంటివారమవుదాం ఇలా..

- హైక్లాస్ నుంచి మధ్యతరగతి వరకు అందుబాటులో ఫ్లాట్లు
- రూ. 10 లక్షలకు సింగిల్ బెడ్‌రూం
- బ్యాంకు ఋణ సదుపాయాలు కల్పిస్తున్న సంస్థలు
- రూ. 45 లక్షల ఫ్లాటుకు రూ. 7 లక్షల ప్లాటు ఉచితం
- క్రెడాయ్ ప్రాపర్టీ షోలో ఆకర్షిస్తున్న ఆఫర్లు

పెనమలూరు రూరల్, జనవరి 5: ప్రతి వ్యక్తికి ఉండే కోరిక సొంతింటి కల. ఉన్నంతలో నాణ్యమైన నివాసాన్ని ఎలా పొందాలి? నిర్మాణ రంగ సంస్థలు ఎలాంటి అవకాశాలను కల్పిస్తున్నాయి? మన జీవన శైలికి, అభిరుచులకు తగినట్టుగా ఉంటాయా? తెలుసుకునేందుకు ఏ కన్వెన్షన్ సెంటర్ వేదిక అయింది. క్రెడాయ్ రియల్ ఎస్టేట్ డెవలపర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రాపర్టీ షోను ఏర్పాటు చేశారు. శుక్రవారం మంత్రి నారా లోకేష్ ప్రారంభించిన ఈ ప్రదర్శనకు 'ఆంధ్రజ్యోతి' ఎబీఎన్ మీడియా పార్టనర్‌గా వ్యవహరిస్తోంది. సింగిల్ బెడ్‌రూం రూ. 10 లక్షల నుంచి, డబుల్ బెడ్‌రూం రూ. 40 లక్షల వరకు, త్రిబుల్ బెడ్‌రూం రూ. 50 లక్షల నుంచి రూ.2 కోట్ల వరకు ఇలా అన్ని తరగతులకు అందుబాటులో ఉండే విధంగా ఆయా సంస్థలు అమరావతి రాజధానికి దగ్గరలో నిర్మాణాలు చేసి అందుబాటులో ఉంచారు. రియల్ ఎస్టేట్ రంగంలో ప్రఖ్యాతి గాంచిన సంస్థలను ప్రాపర్టీ షోలో భాగస్వాములను చేస్తు స్టాళ్లను ఏర్పాటు చేశారు. అందులో రియల్ ఎస్టేట్ రంగానికి చెందిన సంస్థలు 40 స్టాళ్లు, బ్యాంకింగ్ రంగానికి చెందినవి 8, బిల్డింగ్ మెటీరియల్‌కు చెందిన 6 స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఈ ప్రాపర్టీ షోలో భాగంగా ఆదివారం కొన్ని సంస్థలకు చెందిన వారు పలు ఆకర్షణీయమైన ఆఫర్లను ప్రకటించారు.



అధునాతన టెక్నాలజీతో తీర్చిదిద్దిన కిచెన్

● రూ. 10 లక్షలకు సింగిల్ బెడ్‌రూం

జాతీయ రహదారి (గూడవల్లి జంక్షన్) నుంచి 1.2 కిలోమీటర్లలో గూడవల్లి - వేల్పూరు మధ్య పవన్ బిల్డర్స్ అండ్ డెవలపర్స్ సంస్థ నిర్మించిన నూతన ప్రాజెక్టులో సింగిల్ బెడ్‌రూంను రూ. 10 లక్షల ధర నుంచి విక్రయిస్తున్నారు. బెడ్ రూం, కిచెన్, చిన్నపాటి హాలు, బాత్ రూంలను ఏర్పాటు చేస్తూ నిర్మించారు. 450 స్కేర్ ఫీట్ రూ. 9.9లక్షలు, 450 స్కేర్ ఫీట్ రూ. 10.78 లక్షలు, 520 స్కేర్ ఫీట్ 11.44 లక్షలు, ఈ మొత్తానికి జీఎస్టీ 20 శాతం, రిజిస్ట్రేషన్ ఫీజు 7 శాతంతో చెల్లించవలసి ఉంటుంది. రూ. 30 లక్షల లోపు బ్యాంకు ఋణాలకు ఇన్‌కాంటాక్స్ అవసరం లేకుండా బ్యాంకు ఖాతాల ద్వారా జీతభత్యాలను పొందే ఉద్యోగులకు బ్యాంకు ఋణ సదుపాయం కల్పిస్తున్నారు. ఫిబ్రవరి 28వతేదీ వరకు బుకింగ్ సౌకర్యం ఉంటుందని సంస్థ పార్టనర్ శ్రీ కుమార్ తెలిపారు.

రూ.45 లక్షల ఇండిపెండెంట్ హౌస్‌కు రూ. 7 లక్షల ప్లాటు ఉచితం

చలసాని టౌన్‌షిప్ వారు ఈడుపుగల్లు, గుణదల - నున్న, గుంటుపల్లి వద్ద ఉన్న తమ నిర్మాణాలకు ఆకర్షణీయమైన ఆఫర్లను ప్రకటించారు. ఈడుపుగల్లు ప్రాజెక్టులో ఇండిపెండెంట్ హౌస్‌ను రూ.45 లక్షలకు కొనుగోలు చేసిన వారికి కంచికచర్ల - అమరావతి మార్గంలో సీఆర్డీఏ అప్రూవల్ వెంచర్‌లోని రూ.7 లక్షల విలువ గల ప్లాట్‌ను ఉచితంగా అందించనున్నట్లు ప్రకటించారు.

మనిషిని గుర్తించే ఫ్యాన్

మనుషుల చలనాన్ని గుర్తించి ఇంటి యజమానులకు బీప్ శబ్దం ద్వారా తెలియపరిచే ఫాన్‌జార్ట్ కంపెనీకి చెందిన హ్యూమనోయిడ్ ఫ్యాన్‌లను ప్రాపర్టీషోలో ఉంచారు. దీని వెల రూ.56.4 వేలు. దీంతో పాటు నివాసం లోపల ఉండే ఇంటీరియర్ హోమ్ లైట్స్‌ను ఫ్యాన్ అమర్చి అత్యాధునికంగా తయారుచేసిన డీప్‌డ్రాప్స్ ఫ్యాన్లను అందుబాటులో ఉంచారు. వెల రూ.56 వేలు.



ప్రాపర్టీ షోను సందర్శిస్తున్న స్పీకర్ కోడెల శివప్రసాద్

జర్మనీ టెక్నాలజీ కలిగిన 'సీ కిచెన్'

అత్యంత ఆకర్షణీయమైన కిచెన్‌ను బీవీఎల్ సంస్థ ప్రదర్శనలో ఉంచింది. కిచెన్‌లో మాగ్నటిక్ స్టవ్, ఫ్రిజ్, వంట పాత్రలు పెట్టుకునేందుకు స్టాండ్‌తో కూడి ఇన్నర్ అలమారాలు వంటి సదుపా యాలను కల్పిస్తూ బీవీఎల్ సంస్థ 'సీకిచెన్'ను అందు బాటులోకి తీసుకొచ్చింది. కిచెన్ ఖరీదు రూ. 5 లక్షలు.



అద్భుతంగా తీర్చిదిద్దిన ఇంటీరియర్

మంత్రుల సందర్శన

మంత్రులు కళా వెంకట్రావు, దేవినేని ఉమామహేశ్వరరావు, మేయరు కోనేరు శ్రీధర్, ఎమ్మెల్యేలు బోడె ప్రసాద్, బొండా ఉమా, గద్దె రామ్మోహన్‌లతో కలసి ప్రదర్శనను మంత్రి లోకేష్ పరిశీలించారు. కార్యక్రమంలో క్రెడాయ్ అసోసియేషన్ అధ్యక్షుడు వై.వి. రమణారావు, ప్రధాన కార్యదర్శి కె.రాజేంద్ర, కోశాధికారి దాసరి రాంబాబు, సభ్యులు పాల్గొన్నారు.

ప్రజల్లో చైతన్యం తెచ్చిన ఘనత చంద్రబాబుదే

మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

నూజివీడు రూరల్, జనవరి 5: అన్ని విషయాల్లో ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చిన ఘనత చంద్రబాబుదేనని మంత్రి అన్నారు. డ్వాక్రా మహిళలకు ఒక్కో గ్రూపుకు రూ.7లక్షల వరకు రుణాలు ఇస్తున్నట్లు రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తెలిపారు. శుక్రవారం నూజివీడు మండలం పల్లెర్లమూడి గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ డ్వాక్రా సంఘాలకు ఇప్పటివరకు రాష్ట్రంలో 4,500 కోట్లు బ్యాంకు లింకేజి రుణాలు ఇచ్చామన్నారు. చంద్రన్న బీమాలో అందరూ చేరాలని, ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు ఆ కుటుంబాలకు బీమా ఆదరవు అవుతుందన్నారు. ఎన్టీఆర్ వైద్యసేవల్లో ఇక అన్ని వైద్యపరీక్షలు ఉచితంగా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

పట్టిసీమ కాలువకు ఎత్తిపోతల ద్వారా గోదావరి నీరందించడంతో రైతులు అత్యధిక దిగుబడులు సాధించారన్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం ద్వారా జిల్లాలోని నందిగామ, జగ్గయ్యపేట, తిరువూరు, నూజివీడు, మైలవరం, గన్నవరం నియోజకవర్గాలు సస్యశ్యామలం కానున్నట్లు వివరించారు.

ఏపీ అంటే ఆంధ్రప్రదేశ్ అయితే మా ప్రభుత్వం దృష్టిలో ఏ అంటే అమరావతి, పీ అంటే పోలవరమని మంత్రి ఉమ అన్నారు. ప్రపంచస్థాయి రాజధాని నిర్మాణానికి గుంటూరు జిల్లా ప్రజలు 36 వేల ఎకరాలు సుసంపన్నమైన భూమిని ఇచ్చారని, దానివల్లే రాజధాని నిర్మాణం అనుకున్నరీతిలో ప్రపంచస్థాయికి ధీటుగా నిర్మించటానికి అవకాశం ఏర్పడిందన్నారు. రాష్ట్రాన్ని వోడిఎఫ్ ప్లస్‌గా మార్చే కార్యక్రమం ప్రారంభమైందని, దీనిలో భాగంగా రాష్ట్రంలో ఇప్పటికే మూడు జిల్లాలు వోడిఎఫ్ ప్లస్‌గా మార్చటం జరిగిందన్నారు.

టీడీపీ ఇన్‌ఛార్జి ముద్దరబోయిన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న అత్యంత విలువైన సేవల్లో ఒకటైన ఎన్టీఆర్ వైద్యసేవల ద్వారా ప్రజలు అనేక విధాల లబ్ధిపొందుతున్నారన్నారు. జన్మభూమి- మాఊరు కార్యక్రమాలను గ్రామాల్లో ప్రజలు పండుగ వాతావరణంలో భాగస్వాములై పెద్దఎత్తున విజయవంతం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో పల్లెర్లమూడి గ్రామ సర్పంచ్ యనమదల ఉషారాణి, ఎంపీపీ తొమ్మండ్రు శ్రీనివాసరావు, జిల్లా తెలుగురైతు అధ్యక్షులు చిట్నేని శివరామకృష్ణ, విజయ డెయిరీ డైరెక్టర్ చలసాని ఆంజనేయులు, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతు సాధికార సంస్థకు సీఈవోను నియమించాలి

గవర్నర్‌పేట, జనవరి 5: ప్రభుత్వం రైతు సాధికార సంస్థకు పూర్తిస్థాయి సీఈవోను నియమించి రైతు రుణమాఫీలో ఏర్పడుతున్న సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.రామచంద్రయ్య, కేవీవీ ప్రసాద్‌లు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. గత ఆరు నెలలుగా పూర్తిస్థాయి కార్యనిర్వహణాధికారి లేకపోవడం, ఇన్‌చార్జిగా ఉన్న వ్యవసాయ కమిషనర్ సంస్థ నిర్వహణ్ణ, రైతుల సమస్యల పట్ల సమయాన్ని కేటాయించలేకపోతున్నారని అన్నారు. సాధికార సంస్థకు పూర్తిస్థాయి అధికారిని నియమించడంతో పాటు మూడో విడత రుణమాఫీ నిధుల బకాయిలు విడుదల చేయాలని కోరారు. 4, 5 విడతల నిధులు రాబోయే బడ్జెట్‌లో విడుదల చేసి సకాలంలో మొత్తం రుణమాఫీ ప్రక్రియను పూర్తి చేసి రైతు మన్ననలు పొందాలని ప్రభుత్వాన్ని కోరారు.

మచిలీపట్నం-రేపల్లె కోస్టల్ కారిడార్ కనెక్టవిటీ అవసరం

- జీఎంకు ఎంపీ కొనకళ్ల విజ్ఞప్తి

విజయవాడ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ప్రయాణీకుల రద్దీ ఎక్కువగా వున్న లైన్లలో అదనపు బోగీలు, మచిలీపట్నం నుంచి రేపల్లె వరకు కోస్టల్ కారిడార్ కనెక్టవిటీ లైను అవసరమని ఎంపీ కొనకళ్ల నారాయణ రైల్వే జీఎం వినోద్‌కుమార్ యాదవ్‌కు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం రాత్రి విజయవాడ రైల్వే స్టేషన్‌ను జీఎం సందర్శించారు. అధికారులతో అభివృద్ధి పనులపై చర్చించారు. అనంతరం రైల్వే స్టేషన్‌కు అవసరమైన వసతులు, మౌలిక సౌకర్యాలపై చర్చించారు. మచిలీపట్నం నుంచి రేపల్లి వరకు కోస్టల్ కారిడార్ కనెక్టవిటీ అవసరాన్ని సమగ్రంగా వివరించారు. దీనిపై జీఎం సానుకూలంగా స్పందించి వెంటనే అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మచచిలీపట్నం- యశ్వంతపూర్ మధ్య రైలు వారానికి మూడు రోజులు మాత్రమే వెళుతున్నందున దీనిని ప్రతి రోజూ నడపాలని విజ్ఞప్తి చేశారు. మచిలీపట్నం- విశాఖ మధ్య తిరుగుతున్న పాసింజర్ రైలుకు ప్రస్తుతం వున్న రెండు స్లీపర్ బోగీలు చాలడం లేదని దీనికి అదనంగా మరో రెండు బోగీలు ఏర్పాటు చేసి రద్దీని తగ్గించే చర్యలు తీసుకోవాలన్నారు. జీఎం సానుకూలంగా స్పందించి అన్ని విషయాలపై సమగ్రంగా అధ్యయనం చేసి వీలైనంత త్వరలో పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.


9న ఎంపీలతో సమావేశం

విజయవాడలోని రైల్వే ఫంక్షన్ హాలులో ఈ నెల 9న జీఎం వినోద్‌కుమార్ యాదవ్ రాష్ట్రంలోని ఎంపీలు, రాజ్యసభ సభ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో ప్రధానంగా రైళ్ల ఏర్పాటు, ఉన్న రైళ్లకు అదనపు బోగీలు ఏర్పాటు, ప్రతిపాదిత రైళ్ల పరిస్థితి, ఎన్ని రైళ్లు కొత్తగా ఏపీకి అవసరం? ఇతరత్రా సౌకర్యాలపై ఎంపీల ప్రతిపాదనలను పరిగణలోకి తీసుకుని వీలైనంత వరకు రైల్వే శాఖ పరంగా న్యాయం చేయడానికి కేంద్ర రైల్వే శాఖ ఆదేశాల మేరకు ఎంపీలతో సమావేశం నిర్వహించనున్నట్టు తెలిసింది.

పుస్తక మహోత్సవంలో నేడు

- **సీపీ సాహిత్యవేదికపై..**
  - సా.. 3 - 5.45 గంటల మధ్య : నవ్వుల పందిరి - తెలుగు సాహిత్యంలో హాస్యం - కీలకోపన్యాసం పన్నాల సుబ్రహ్మణ్య భట్టు
  - 6 - 8.30గంల. మధ్య : చాగంటి కోటేశ్వరరావు తదితరుల పుస్తకాల ఆవిష్కరణ
- **అబ్దుల్ కలాం ప్రతిభ వేదికపై..**
  - సా. 6 - 6.30 గం: జీవీ రత్నాకర్ రచించిన పుస్తకాల ఆవిష్కరణ
  - సా. 6.30 - 8.30 గంటల మధ్య : విద్యార్థుల ఆత్మహత్యలు - కారణాలు సదస్సు

'తెలుగు రాష్ట్రాల్లో భాషా సంక్షోభం'




'తెలుగు రాష్ట్రాల్లో భాషా సంక్షోభం' పేరుతో వచ్చిన పుస్తకం సంచలన చర్చకు దారి తీస్తోంది. పుస్తక మహోత్సవం (స్టాల్‌నెం. 85)లో ఆచార్య గారపాటి ఉమామహేశ్వరరావు రచించిన ఈ పుస్తకం ఆసక్తిని కలిగిస్తోంది. సమైక్య ఆంధ్రప్రదేశ్, విభజన తర్వాత, ప్రస్తుతం జరుగుతున్న తెలుగు భాష విధ్వంసం గురించి రచయిత ఇందులో అనేక అంశాలను పొందు పరిచారు. ఒక బోధనా మాధ్యమంగా తెలుగుపట్ల ప్రభుత్వాలు ఎంత నిర్లక్ష్యం చేస్తున్నాయో అంకెలతో సహా సమాచారం ఇచ్చారు.



'సినిమా ఒక ఆల్కెమీ'

వర్ధమాన రచయిత వెంకట్ శిద్ధారెడ్డి రచించిన ఈ పుస్తకం.. స్టాల్ నెం. 89లో లభిస్తోంది. ఇందులో రచయిత తాను చూసిన ఆంగ్ల సినిమాలను సంక్షిప్తంగా చిన్న కథలుగా రాశారు. రెండు, మూడు పేజీలలోనే కథ ముగుస్తుంది. ఈ కథలు రాయడంలో ఒక ప్రత్యేకత ఉంది. క్లాసిక్స్‌ను మాత్రమే రచయిత ఎంచుకోలేదు. ఒక మనిషిని మరో మనిషితో కనెక్ట్ చేసే సినిమాలకు సంబంధించి కథలు రాశారు. ఇవి పాఠకులకు కనెక్ట్ అయ్యేలా చేయటానికి రచయిత చక్కటి శ్రద్ధ చూపారు.



మనసులో మాట

మంచి ఆదరణ లభిస్తోంది

» బాబ్జి, పీఆర్వో, బుక్ ఫెస్టివల్ సొసైటీ



28 సంవత్సరాలుగా విజయవాడలో పుస్తక ప్రదర్శన జరుపుతున్నాం. పాఠకులు వారి అభిరుచులకనుగుణంగా కావాల్సిన పుస్తకాలు కొంటున్నారు. పుస్తక ప్రదర్శనను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ నిర్విరామంగా కృషి చేస్తున్నారు. నాలుగు రోజులుగా విద్యార్థులు, మేధావులు, పుస్తక ప్రేమికులు అధిక సంఖ్యలో వస్తున్నారు. 11న ముగింపు సభ వుంటుంది. పిల్లల కోసం ఏర్పాటు చేసిన ప్రతిభా వేదికలో వివిధ రకాల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరుగుతుంది.

పఠనాసక్తి తగ్గుతోంది

» బుగ్గ రవికుమార్, నవరత్న బుక్‌హౌస్



రెండేళ్ళుగా పాఠకులకు పుస్తక పఠనంపై ఆసక్తి తగ్గిపోతోంది. ఆంగ్లంపై మోజు పెరిగింది. అమ్మ, నాయన అనే మాటలు వినపడడం లేదు. పుట్టిన వెంటనే మమ్మీ, డాడీ అనే మాటలు నేర్పిస్తున్నాము. దీని వల్ల పరభాష వ్యామోహం పెరిగిపోయి పుస్తకాలు చదివే వారు లేకుండా పోతున్నారు. యూ-ట్యూబ్‌పై ఉన్న వ్యామోహం పుస్తకాలపై లేకపోవడం దురదృష్టకరం. మా వద్ద త్రిభాషా కథల పుస్తకాలకు విశేష ఆదరణ ఉంది.

గ్రామాలకూ సాహిత్యం చేరాలి

» తులసి లీలామనోహర్, మైత్రి బుక్‌హౌస్



సాహిత్యానికి ఆదరణ పెరగాలంటే పుస్తక మహోత్సవాలు గ్రామ స్థాయిలో నిర్వహించాలి. నగరాలతో పాటు మారుగ్రామాల్లో కూడా వీటిని నిర్వహిస్తే ఆదరణ పెరుగుతుంది. ఇప్పటికీ రామాయణం, భాగవతం అంటే తెలియని గ్రామీణ ప్రాంత ప్రజలు ఉన్నారు. సమాజం మత భావాలతో పూర్తిగా కూరుకుపోయింది. ఈ జాడ్యం నుంచి మనందరం బైట పడాలి.

సాహిత్య సేవలో తరిస్తున్నాం

» నాగరాజు, మేనేజర్, విశాలాంధ్ర బుక్‌హౌస్



29 సంవత్సరాలుగా పాఠకులు విశాలాంధ్ర పబ్లిషర్స్‌ను ఎంతగానో ఆదరిస్తున్నారు. కేజీ నుంచి పీజీ వరకు అందరికీ అవసరమైన పుస్తకాలు మా వద్ద ఉన్నాయి. పిల్లల, పెద్దల కథలు, నవలలు, బొమ్మల పుస్తకాలు.. ఇలా ఒకటేమిటి అన్ని రకాల పుస్తకాలను పాఠకులు మెచ్చే విధంగా ముద్రించి విక్రయిస్తున్నాం. ప్రతి ఏటా ప్రముఖ కథకుల పుస్తకాలు సేకరించి ప్రదరన నిర్వహిస్తున్నాం. సాహిత్య సేవలో తరిస్తున్నాం.



సాహిత్యంలోనే ఉంది మజా!

● విభిన్న పుస్తకాల సమాహారం పుస్తక మహోత్సవం

సాహిత్యం అవధులు లేని ఆనందాన్నిస్తుంది. దానిలోని కమ్మదనం చదివే వారికే తెలుస్తుంది. అది ఎలాంటి సాహిత్యం అయినా కావచ్చు. సమకాలీన, అభ్యుదయ, విప్లవ సాహిత్యం.. కథా సాహిత్యం.. అభిరుచులకు తగిన సాహిత్యం ఏదైనా సరే. సాహిత్యం జ్ఞానాన్ని పంచుతుంది. అందరి జ్ఞాన తృష్ణనూ సంతృప్తి పరిచే పుస్తకాలు 29వ పుస్తక మహోత్సవంలో ఆయా స్టాల్స్‌లో కొలువుతీరాయి. ఇప్పటికే కొన్ని స్టాల్స్ వివరాలు తెలుసుకున్నాం. మరికొన్నింటి గురించిన సమాచారం ఇది..

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

విప్లవ సాహిత్యం


అణిచివేతకు గురైనపుడు విప్లవం పుడుతుంది. ప్రజావ్యతిరేక విధానాలు అమలౌతున్నప్పుడు ఉద్యమాలు పుట్టుకు వస్తాయి. అటువంటి ఉద్యమాలకు ప్రజలను కార్యోన్ముఖులను చేసే విప్లవ సాహిత్యం మైత్రి పబ్లికేషన్స్ (83), విప్లవ రచయితల సంఘం (స్టాల్ నెంబర్ 99)లో లభ్యమవుతోంది.





శ్రీశ్రీ, చలం సాహిత్యం :





శ్రీశ్రీ, చలం... ఇద్దరూ ఇద్దరే. వారి అక్షరాల్లో అభ్యుదయ మార్గం కనిపిస్తుంది. ఉరుకు నెత్తురును ఉరకలెత్తించే వారి సాహిత్యం ప్రత్యేకంగా ఇక్కడ కొలువు తీరింది. శ్రీశ్రీ సాహిత్యాన్ని ప్రజలకు అందించడమే జీవిత లక్ష్యంగా పెట్టుకున్న సింగంపల్లి అశోక్‌కుమార్ తన సాహిత్యనిధి ప్రచురణల స్టాల్ (నెం. 188)లో శ్రీశ్రీ రాసినవి, ఆయనపై ఇతరులు రచించిన పుస్తకాలను ప్రదర్శిస్తున్నారు. మొత్తం 100 పుస్తకాలు తీసుకు రావాలన్నది నిర్వాహకుల భావన. ఈ వంద పుస్తకాల ఖరీదు రూ.5 వేలు. అయితే రూ. 1000కే అందిస్తున్నారు. అలాగే చలం సాహిత్యం కూడా (స్టాల్ నెంబర్ 89, 90ల్లో) కొలువు తీరాయి.


సమకాలీన సాహిత్యం :






సమకాలీన కథ, నవలా సాహిత్యం, విజ్ఞాన రచనలు, వ్యక్తిత్వ వికాసం, ప్రముఖుల జీవిత చరిత్రలు, ప్రాచీనాంధ్ర - ప్రబంధసాహిత్యాలు అనేకం ఎమెస్కో ప్రచురణ సంస్థ స్టాల్స్ (నెం.115 నుంచి 121), విశాలాంధ్ర బుక్ హౌస్ (స్టాల్ నెం. 140 - 143), ప్రజాశక్తి బుక్‌హౌస్ (స్టాల్ నెం. 170) లో లభ్యమవుతున్నాయి. తెలుగువారి వారసత్వం, సమగ్ర భారతదేశ చరిత్ర, దళిత సాహిత్యవాదం, నేను మలాలా, దిద్దుబాటు కథానికలు మొదలైనవి ఇక్కడ అందుబాటులోకి తీసుకు వచ్చారు. సర్వేపల్లి రాధాకృష్ణ, నేతాజీ సుభోష్ చంద్రభోష్, పొట్టి శ్రీరాములు, లోపలి మనిషి పి.వి.నరసింహారావు, వల్లబాయ్ పటేల్ వంటి ప్రముఖుల జీవిత చరిత్రలు పల్లవి పబ్లికేషన్స్ స్టాల్ (నెం 89, 90)లో లభ్యమవుతున్నాయి.

● తెలుగు భాషా సాహిత్యం



తెలుగుభాష చరిత్ర, విమర్శ గ్రంథాలు 'తెలుగు జాతి ట్రస్ట్' స్టాల్ (నెం. 85)లో లభ్యమవుతున్నాయి. తెలుగు భాష చరిత్ర, పరిణామక్రమం, విమర్శ గ్రంథాలు ఈ స్టాల్‌లోనే అధికంగా కొలువు తీరాయి. తెలుగు రాష్ట్రాలలో భాషా సంక్షోభం కూడా ఇక్కడ లభిస్తోంది. రెండు రాష్ట్రాలలో తెలుగు భాషా సంక్షోభానికి దారి తీస్తున్న పరిస్థితుల గురించి సునిశిత రచనలు ఈ పుస్తకంలో దాగున్నాయి. 'ఎల్లలు లేని తెలుగు' మరో పుస్తకం. రెండు తెలుగు రాష్ట్రాల వెలుపల ఉన్న తెలుగు ప్రజల గురించి విశేష సమాచారాన్ని ఈ పుస్తకంలో పొందుపరిచారు. ఈ పుస్తకంతో పాటు ద్రావిడ - మంగోలు భాషల జన్యుసంబంధం, తెలుగు ఉద్యమం, తొండనాడు కథలు, అమ్మనుడి సంపుటిలు ప్రత్యేకంగా కొలువు తీరాయి.



ఇస్లామిక్ సాహిత్యం



ఇస్లామిక్ సాహిత్యం ఇక్కడ తెలుగులో లభిస్తోంది. ఇస్లాం మత రచనలతో పాటు, ఇస్లాం కవిత్వం, కథలు, సంప్రదాయాలకు సంబంధించిన రచనలు తెలుగు ఇస్లామిక్ పబ్లికేషన్స్ ట్రస్ట్ స్టాల్ (నెం.94)లో అందుబాటులో ఉంచింది. ఖురాన్‌తో పాటు ప్రవక్త ప్రవచనం, నేను ఆరాధించే ఇస్లాం, జుమా ప్రసంగాలు, ఇస్లాం శిక్షణ, నమాజ్ పుస్తకాలు, ధర్మపథంలో జీవన రథం, ఆధునిక ఆర్థిక సిద్ధాంతాలు, వెన్నెల తెరలు, పరదా ప్రగతికి ప్రతిబంధకమా? హజ్ పరమార్థం, ఇస్లామీ వ్యవస్థలో ముస్లిమేతరుల హక్కులు, మగువల మాటలు, మతసామరస్యం - ఔరంగజేబు వంటి పుస్తకాలు ఆకట్టుకుంటున్నాయి. శాంతిమార్గం చారిటబుల్ ట్రస్ట్ స్టాల్ (నెం. 7,8) మరికొంత ఇస్లామిక్ సాహిత్యాన్ని అందుబాటులో ఉంచింది. ఇస్లాం సందేశం, మహిళలు మసీద్, ఇస్లాం మార్గం, ఇస్లాం వెలుగులో సామాజిక న్యాయం, ఈ - ఖురాన్ సాఫ్ట్‌వేర్ సీడీలు అందుబాటులో ఉన్నాయి.



తెలుగు సాహిత్యంలో 'కథ' కీలకం



ప్రసంగిస్తున్న ఆచార్య ఇనాక్

విజయవాడ కల్చరల్, జనవరి 5 : తెలుగు సాహిత్యంలో కథా ప్రక్రియ అత్యంత కీలకమైనదని ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. పుస్తకమహోత్సవ ప్రాంగణంలోని సీవీ సాహిత్య వేదికపై శుక్రవారం 'కథ' అంశంపై జరిగిన తొలి సదస్సుకు ఇనాక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇనాక్ తెలుగులో వచ్చినన్ని మంచి కథలు మరే భాషలోకి రాలేదన్నారు. తెలుగు భాషలో ఉన్నంత మంది కవులు, ప్రతిభా వంతులైన రచయితలు ప్రపంచంలో ఎక్కడా లేరన్నారు. విశ్వసాహిత్యంలోకి, తెలుగు కథలు వెళ్లాలన్నారు. కథ అంశంపై మధరాంతకం నరేంద్ర, కథ నిర్మాణంలో నూతన ధోరణులు, ప్రయోగాలు అంశంపై ఖదీర్‌బాబు ప్రసంగించగా, మరో రచయిత అట్టాడ అప్పల్నాయుడు 'సామాజికాంశాల ప్రతిఫలనం తెలుగు కథ' అనే అంశంపై మాట్లాడారు. పెనుగొండ లక్ష్మీనారాయణ కథా సంకలనాలు - తీరు తెన్నులపై, కాట్రగడ్డ దయానంద్, గ్రామీణ నేపథ్యం - కథ అంశంపై, కుప్పిలిపద్మ ఆధునిక స్త్రీ పాత్రలు అంశంపై మాట్లాడారు.

తెలుగు సాహిత్యంలో 'సైన్స్' పెరగాలి : కాకుమాని



పుస్తకాలను ఆవిష్కరిస్తున్న కాకుమాని, కుప్పిలి పద్మ తదితరులు

నిత్యజీవితానికి పనికొచ్చే సైన్స్ అండ్ టెక్నాలజీని తెలుగు సాహిత్యంలోకి ప్రవేశపెట్టాలని ప్రముఖ రచయిత డాక్టర్ కాకుమాని శ్రీనివాసరావు అన్నారు. సీవీ సాహిత్య వేదికపై రెండో సదస్సులో రసాయన మూలకాల రహస్యాలు, కుప్పిలి పద్మ కథలు, అభయారణ్యం, ప్రేమ్‌చంద్ కథలు, పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రచయిత తాటి కృష్ణ, జి.లక్ష్మిరచించిన 'అభయారణ్యం' పుస్తకాన్ని, సమీక్షించారు. సభకు గడ్డం కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

అక్షరానికి రూపం ఇచ్చిన ఇంద్రగంటి

అక్షరానికి విస్తృత రూపం ఇచ్చిన రచయిత ఇంద్రగంటి శ్రీకాంత్‌శర్మ అని రచయిత పల్లావజ్జుల పతాంజలి శాస్త్రి అన్నారు. మూడవ సదస్సులో 'ఇంటి పేరు ఇంద్రగంటి' పుస్తకాన్ని ఆవిష్కరించిన ఆయన మాట్లాడుతూ సంగీత రూపకాలు, నృత్య రూపకాలతో గాఢమైన పరిచయమున్న వ్యక్తి ఇంద్రగంటి అని కొనియాడారు. బండ్ల మాధవరావు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో రచయిత పొన్నాల సుబ్రమ్మణ్య భట్టు మాట్లాడారు.

మరిన్ని 'లాకర్లు' రావాలి

» 'లాకర్ నంబర్ 369' ఆవిష్కరణ సభలో సీపీ సవాంగ్

విజయవాడ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి)

'ప్రభాకర్ జైనీ మంచి రచయిత. పోలీసు శాఖలో ఘటనలను తీసుకుని అనేక రచనలు చేశారు. తెలుగులో ఇలాంటి రచనలు మరిన్ని రావాలి.' అని పోలీసు కమిషనర్ గౌతమ్ సవాంగ్ అభిప్రాయపడ్డారు. వరంగల్‌కు చెందిన ప్రభాకర్ జైనీ రాసిన 'లాకర్ నంబర్ 369' పుస్తకావిష్కరణ విజయవాడ పుస్తక సంబరాల్లో శుక్రవారం రాత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సవాంగ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ ప్రభాకర్ జైనీ రాబోయే రోజుల్లో మరిన్ని రచనలు చేయాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. సీనియర్ సంపాదకుడు డాక్టర్ తుర్లపాటి కుటుంబరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రచయిత కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



లాకర్ నంబర్ 369 పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న గౌతమ్ సవాంగ్, తుర్లపాటి కుటుంబరావు

ఇంటర్వ్యూ

కథా సాహిత్యానికి ప్రత్యేక సమయం ఉండాలి

» సాఫ్ట్, హార్డ్ కాపీలు అందుబాటులో ఉంచాలి
» సాహిత్య బాలోత్సవాలు నిర్వహించాలి
» రచయిత్రి మల్లీశ్వరి



పేదరాసి పెద్దమ్మ... అనగనగా ఒక రాజు.. ఆ రాజుకు ఏడుగురు కొడుకులు.... ఇవన్నీ పిల్లల కథలు. ఈ పుస్తకాలు కనిపించడం మాటెలా ఉన్నా వినిపించే పరిస్థితి కూడా లేదు. పిల్లల్లోనూ కథలు చెప్పమనే ఆసక్తి అడుగంటిపోయింది. పెద్దలకూ పట్టించుకునే తీరిక ఉండడం లేదు. పిల్లల్లో కథలపై ఆసక్తి పెంచేందుకు, కథా సాహిత్యానికి కొత్త మెరుగులు దిద్దేందుకు పాఠశాలల్లో కథా సాహిత్యానికి ప్రత్యేక సమయం కేటాయించాలంటున్నారు కథా రచయిత కె.ఎన్.మల్లీశ్వరి. విజయవాడలో జరుగుతున్న పుస్తక సంబరాలకు హాజరైన ఆమెతో 'ఆంధ్రజ్యోతి' మాటామంతీ...

? : పిల్లల్లో పుస్తక పఠనంతో పాటు కథలపై ఆసక్తి పెరగడానికి ఎటువంటి ప్రణాళికలు అమలు చేయాలి

! : డిజిటల్ యుగం ఆరంభమయ్యాక పిల్లల్లో పఠనాసక్తి తగ్గిపోయింది. కథల పుస్తకాలనే కాదు... పాఠ్యపుస్తకాలను సైతం చదవడం లేదన్నది వాస్తవం. పఠనాసక్తిని పెంచాలంటే పాఠశాలల్లో కథా సాహిత్యానికి ప్రత్యేక పిరియడ్ కేటాయించాలి. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ దీనిని అమలు చేయాలి. ప్రజాస్వామ్య రచయితల వేదిక (ప్రరవే) ఇందుకు ప్రణాళికలు రూపొందించింది.

? : పిల్లలకు ఎలాంటి కథల పుస్తకాలను అందుబాటులో ఉంచాలి

! : చిన్నచిన్న కథల పుస్తకాలను వాళ్లతో చదివించాలి. ఒక పేజీ ఉన్న కథలైతే ఇంకా మంచిది. ఎందుకంటే చిన్నచిన్న కథల్నే పిల్లలు ఎక్కువగా చదువుతారు. పుస్తకం ఊహాశక్తిని, ఆలోచనా శక్తిని పెంచుతుందన్న అంశాన్ని పిల్లల్లోకి తీసుకెళ్లాలి. దానివల్ల బాహ్య ప్రపంచంతో ఎలా మెలగాలో వారు ఆకళింపు చేసుకోగలుగుతారు.

? : బాల్యంలోనే సాహిత్యాభిలాషను పెంపొందింపచేసేందుకు ఏమి చేయాలి

! : ప్రస్తుతం బాలోత్సవాలు నిర్వహిస్తున్నారు. వీటి మాదిరిగానే బాల సాహిత్యోత్సవాలూ నిర్వహించాలి. ప్రతి ఏటా క్రమం తప్పకుండా ఈ ఉత్సవాలు జరగాలి.

? : 'ఈ' పుస్తకాలు వచ్చిన తర్వాత మామూలు పుస్తకాలకు ఆదరణ తగ్గుతుంది కదా...

! : పుస్తకం ఏదైనా దానికి సంబంధించిన హార్డ్, సాఫ్ట్ కాపీలను రెండింటిని అందుబాటులో ఉంచాలి. 'ఈ' పుస్తకాలు పెరుగుతున్నా హార్డ్ కాపీలకు ఉండే ఆదరణ ఎప్పుడూ ఉంటుంది.


-ఆంధ్రజ్యోతి - విజయవాడ సిటీలైఫ్

సాహిత్యసేవలో... పోలీస్..!

» సందర్శకులను అబ్బుర పరుస్తున్న పోలీసు పుస్తకాలు
» చమత్కారాలు, ఉద్యోగ ధర్మాలు, నిజాయితీ కథలు
» పరిశోధనాత్మక రచనల సమాహారం

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

వృత్తిలో పైకి కాఠిన్యంగా కనిపించినా, ప్రవృత్తిలో తమ విలక్షణతతో అందరి మన్ననలనూ అందుకునే పోలీసులను మనం చాలా మందిని చూస్తుంటాం. గన్నులు పట్టే పోలీసుల చేతుల్లో పెన్నులు ఉంటే.. విధి నిర్వహణలో కాఠిన్యంగా వ్యవహరించే పోలీసులు సాహితీ వనంలో విరపూస్తుంటే.. వారికి సెల్యూట్ చేయాల్సిందే. పుస్తక మహోత్సవంలో పోలీసు రచనలు అబ్బుర పరుస్తున్నాయి. సురక్ష - ఏపీ పోలీసు మాసపత్రిక నేతృత్వంలో పుస్తక మహోత్సవంలోని స్టాల్ నెంబర్ 86లో ప్రత్యేకంగా పోలీసు రచనలు కొలువుతీరాయి. ఐపీఎస్ అధికారులు, డీజీపీలు, సీఐలు, ఎస్ఐలు ఇలా ఎందరో పోలీసు అధికారుల రచనలు ఆకట్టుకుంటున్నాయి. సురక్ష మాసపత్రిక పోలీసులకు సంబంధించినది. దీనికి ఎడిటర్‌గా పి.వి.సునీల్ కుమార్ వ్యవహరిస్తున్నారు. మాసపత్రికతో పాటు పోలీసు రచనలన్నింటినీ ఒకే గొడుగు కిందకు ఆయన తీసుకు వచ్చారు. ఇలా తీసుకు వచ్చిన పుస్తకాలన్నింటినీ బుక్ ఫెస్టివల్‌లో ఏర్పాటు చేశారు. సాహిత్యం మీద మక్కువ ఉన్న కానిస్టేబుల్స్ గణేష్, లింగరాజు ఇక్కడ స్టాల్ నిర్వాహకులుగా ఉండి సందర్శకులకు ఈ పుస్తకాల గురించి వివరిస్తున్నారు. పోలీసు రచనలు కూడా పెద్ద సంఖ్యలో అమ్ముడు పోతుండటం విశేషం. సురక్ష ఎడిటర్‌గా ఉన్న సునీల్ కుమార్ ఒక సర్కిల్ ఇన్‌స్పెక్టర్. ఆయన రచించిన ప్రారంభం, లక్ష్మణరేఖ పుస్తకాలు కూడా ఇక్కడ కొలువుదీరాయి. రిటైర్డ్ ఐజీ రావులపాటి సీతారాంరావు రచనలు ఎక్కువ సంఖ్యలో కొలువు తీరాయి. ఖాకీ కలం, లక్షల్లో ప్రేమ, పోలీసు పాళీ, ఉద్యోగ విజయం వంటి పుస్తకాలు, అడిషనల్ డీజీ ఎస్.వేణుగోపాల్ రచించిన పోలీసు ప్రస్థానం, పోలీసు వెంకటస్వామి పుస్తకాలు, మాజీ డీజీపీ పేర్వారం రాములు రచించిన పోలీసు చమత్కారాలు, ఐపీఎస్ అధికారి ఎస్.వేణుగోపాల రావు థాట్ ఆఫ్ బర్త్స్.. ఆంగ్ల పుస్తకం ఇక్కడ కొలువు తీరాయి. ఇంటెలిజెన్స్ చీఫ్ ఏబీ వెంకటేశ్వరరావు కూడా మంచి రచయిత. ఆయన పత్రికల్లో జాహ్నవి పేరుతో అనేక వ్యాసాలు రాశారు. 'ఆంధ్రజ్యోతి'లో కూడా ఆయన వ్యాసాలు ప్రచురితమయ్యాయి. ఆయన రాసిన వ్యాసాలతో కూడిన పుస్తకాలను కూడా సేకరించి బుక్‌స్టాల్‌లో అందుబాటులో ఉంచనున్నారు.





సంక్షిప్తం..



స్టాల్‌ను ప్రారంభిస్తున్న మంత్రులు

నాణ్యతా ప్రమాణాలతో ముందుకు సాగండి

» రిలయన్స్ డెవలపర్స్ స్టాల్‌ను ప్రారంభించిన మంత్రులు

నగరం నడిబొడ్డున రిలయన్స్ డెవలపర్స్ సంస్థ అధునాతన సదుపాయలతో అందుబాటు ధరలతో కూడిన వెంచర్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేశ్, జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. మహాత్మగాంధీ రోడ్డులోని ఏ కన్వెన్షన్ సెంటర్‌లో క్రెడాయ్ ప్రాపర్టీ షోలో రిలయన్స్ డెవలపర్స్ ఏర్పాటు చేసిన స్టాల్‌ను శుక్రవారం ఉదయం మంత్రులు ప్రారంభించారు. ఈ సందర్భంగా రిలయన్స్ డెవలపర్స్ మేనేజింగ్ పార్టనర్ సోమూరి పూర్ణచంద్రరావు, సీఈవో సోమూరి రాజేష్‌లు మాట్లాడుతూ 27 ఏళ్ళ అనుభవంతో ఎనికేపాడులో లక్షా 40 వేల అడుగుల విస్తీర్ణంలో కమర్షియల్, రెసిడెన్షియల్ బ్లాకులతో ఎనిమిది అంతస్థుల భవనాలు అత్యాధునిక సదుపాయలతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా కొరెన్సీనగర్‌లో కూడా 1800 నుంచి 3300 చదరపు అడుగుల విస్తీర్ణంతో 75ఫ్లాట్లతో కూడిన ఎనిమిది అంతస్థుల రెసిడెన్షియల్ అపార్టుమెంట్‌ను నిర్మిస్తున్నట్లు వివరించారు.

మరో ఏడు అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు నోటిఫికేషన్

ఏఎన్‌యూ, జనవరి 5: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలో మలి దఫా అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల నియామకానికి శుక్రవారం వర్సిటీ నోటిఫికేషన్ జారీచేసింది. మొదటి దఫా 60 అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాల నియామకానికి నోటిఫికేషన్ గురువారం జారీ చేసినవిషయం విదితమే. రెండో దఫాలో ఆయా విభాగాలలో ఏడు అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల నియామకానికి నోటిఫికేషన్ జారీ అయ్యింది. రెండో దఫా నోటిఫికేషన్‌కు సంబంధించి శుక్రవారం నుంచి ఈ నెల 28వ తేదీ లోగా ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తులను పూర్తి చేసి ఫిబ్రవరి ఒకటో తేదీలోగా అందజేయాలి.

అసిస్టెంట్ ప్రొఫెసర్ల ఖాళీల వివరాలు..

ఇంగ్లీషు విభాగంలో 1(ఎస్సీ ఉమెన్), హిస్టరీ అండ్ ఆర్కియాలజీ 1 (ఓసీ), లా 1, (బీసీ- డి), ఎంబీఏ ఇంటర్నేషనల్ బిజినెస్ -1, (ఓసీ- మెన్), సోషియాలజీ అండ్ సోషల్ వర్క్-1 (ఎస్సీ), తెలుగు అండ్ ఓరియంటల్ లాంగ్వేజ్ -1, (ఓసీ), స్టాటస్టిక్ విభాగంలో -1 (ఓసీ) పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేశారు. ఖాళీలు, రోస్టర్ పాయింట్లు, ఆన్‌లైన్ దరఖాస్తులు తదితర వివరాలను వర్సిటీ వెబ్‌సైట్ www.anu.ac.in, http://www.sche.ap.gov.in నుంచి పొందాల్సి ఉంటుంది.

పందెం కోడీ..

» హెచ్చరికలకు భయపడని పందెం రాయుళ్లు
» జిల్లాలోని గ్రామాల్లో చాటు మాటుగా బరులు సిద్ధం

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

సంక్రాంతి వస్తోందంటే అందరికీ గుర్తొచ్చేది కోడి పందాలే. ఏటా పండుగకు పది రోజుల ముందు నుంచే పందెం రాయుళ్ల హడావుడి మొదలవుతుంది. జిల్లా మొత్తం మీద 10, 12 బరులపై పడతాయి. అన్ని బరుల్లో కలిపి పండుగ మూడు రోజుల్లో 70 నుంచి 80 కోట్లపైనే చేతులు మారతాయి. ఎప్పటివలే ఈ ఏడాది కూడా పందేల నిర్వహణపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒక వైపు కోర్టు హెచ్చరికలు.. మరోవైపు పందెం రాయుళ్ల సన్నాహాలు, మధ్య మధ్యలో పోలీసు అధికారుల బెదిరింపుల మధ్య జిల్లాలో గ్రామీణ వాతావరణం అప్పుడే వేడెక్కింది. ఈ ఏడాది ఎట్టి పరిస్థితులలోనూ పందేలు జరగనివ్వకుండా చూడమని హైకోర్టు ప్రభుత్వాన్ని హెచ్చరించింది. గత ఏడాది కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించి పందేలు నిర్వహించినా ఉదాశీనంగా వ్యవహరించిన అధికారులపై తీసుకున్న చర్యలను కూడా కోర్టు ప్రశ్నించింది. ఈ ఏడాది కోర్టు సీరియస్‌గా ఉందనే అభిప్రాయం అధికారులలో వ్యక్తమవుతోంది. సంక్రాంతి సంబరాల్లో కోడి పందేలు భాగమైపోవడంతో స్త్రీ, పురుషులనే తేడా లేకుండా రాష్ట్రం నలుమూలల నుంచి కారులు బారులు తీరుతాయి. జిల్లాలో తిరునాళ్ల వాతావరణం ఉంటుంది. మూడు, నాలుగేళ్లుగా జిల్లాలో కోడి పందేలను గోదావరి జిల్లాలకు దీటుగా నిర్వహిస్తున్నారు. ఇద్దరు, ముగ్గురు ఎమ్మెల్యేలు, ఒక ఎంపీ ప్రోత్సాహం కూడా ఉండటంతో భారీ ఎత్తున పందేలు ఏర్పాటు చేస్తున్నారు. జిల్లాలో కలిదిండి మండలంలోని తాడినాడ గ్రామంలో రాష్ట్ర స్థాయిలో పందేలు జరుగుతాయి. సుమారు 30 ఎకరాల పరిధిలో బరులు ఏర్పాటు చేస్తారు. ఫ్లడ్ లైట్లు, ఎల్‌సీడీ టీవీలతో పందేలు జరిగే ఈ ప్రాంగణం రాష్ట్రంలోనే హైలెట్‌గా చెబుతారు. ప్రధాన బరి చుట్టూ అనేక చిన్న చిన్న బరులు ఉంటాయి.

ఇక్కడ ఒక్కొక్క పందెం కనీసం ఐదు నుంచి పది లక్షల వరకు జరుగుతుంది. పందేనికి దిగాలంటే లక్ష రూపాయలు తక్కువ లేకుండా కాయాల్సిందే. ఆ ఒక్క గ్రామంలోనే నాలుగు రోజుల్లో 15 కోట్లపైనే చేతులు మారతాయని అంచనా. ఈ పందేలు చూడటానికి తెలంగాణ నుంచి కూడా కార్లలో తరలివస్తుంటారు.

కైకలూరు మండలం, భుజబలపట్నంలో, గుడివాడ, వెంట్రప్రగడ గ్రామాల్లో కూడా భారీ ఎత్తున పందేలు సాగుతాయి. కంకిపాడు మండలం, ఈడుపుగల్లు గ్రామంలో గత ఏడాది భారీగానే నిర్వహించారు. లింగవరం గ్రామంలో ఈ ఏడాది ఒక ఎమ్మెల్యే ఎడ్ల పందేలు, కోడి పందేలు నిర్వహించటానికి సన్నాహాలు చేస్తున్నారు. మండవల్లి మండలంలో కొల్లేటి గ్రామమైన చింతపాడు బరి కూడా భారీదే. ఈ చిన్న గ్రామంలో కూడా రెండు కోట్లకు పైగా చేతులు మారతాయి. బాపులపాడు మండలంలో గత రెండు, మూడేళ్లుగా భారీ ఎత్తున కోడి పందేలు జరుగుతున్నాయి. గత ఏడాది పొట్టేలు పందేలు కూడా జరిగాయి. ఇవి కూడా లక్షల్లో జరుగుతాయి. ఘంటసాల, కొడాలి, నందివాడ గ్రామాలు కూడా కోడి పందేలకు పెట్టింది పేరు.

కాలు దువ్వుతున్న పుంజులు

కాకి, నెమలి, డేగ, కక్కిరాయి, పర్ల, కాకి డేగ, సేతువా, పచ్చ కాకి, రసంగి... ఇవన్నీ పందెపు పుంజులకు పందాల రాయుళ్ల పెట్టే ముద్దుల పేర్లు. పందెంలోకి దిగే పుంజుల ఖరీదు రూ.25 వేల నుంచి లక్ష వరకు పలుకుతాయి. పందేలు కొట్టిన పుంజులను సీనియర్ పుంజులంటారు. వీటిని బ్రీడింగ్ కోసం కొంటే రెండు, మూడు లక్షల వరకు వెచ్చించాల్సి ఉంటుంది. పందెపు పుంజుల మేతకు అయ్యే ఖర్చు కూడా భారీగానే ఉంటుంది. వీటికి 36 రకాల డ్రైఫ్రూట్స్ పెడతారు. కొన్ని పుంజులు పది లక్షల పందేలను కూడా కొడతాయి. వీటిని బరిలోకి వదిలే యజమానులు కాసే పందేలతో పాటు విడిగా రెండు వైపులా లక్షల రూపాయలు కాస్తుంటారు.

బెదిరింపులు మామూలే...

పోలీసులు ప్రతి ఏటా సంక్రాంతికి ముందు పందేలు జరగనివ్వమని హెచ్చరికలు చేస్తూనే ఉంటారు. పందేలు జరుగుతూనే ఉంటున్నాయి. బరుల వద్దకు లక్షల సంఖ్యలో జనాలు చేరుకున్నా పోలీసుల జాడే ఉండదు. కోడి పందేలతో పాటు ఆ సమీపంలోనే కోత ముక్క, గుండాట, కోసు వంటి జూద క్రీడలు కూడా ఉంటాయి. మందుకు కొదవే ఉండదు. అయితే ఈ సారి పోలీసుల హెచ్చరికలు కాస్త సీరియస్‌గా ఉండటంతో పందేల రాయుళ్ల కూడా వేచి చూసే ధోరణిలో ఉన్నారు. నిజంగా పందేలు జరగకుండా ఆపుతారంటే ఎవరూ నమ్మటం లేదు. పోలీసులు మాత్రం నిర్వాహకుల మీద రౌడీ షీట్లు తెరిచి పోలీస్ స్టేషన్‌లలో పెడతామని హెచ్చరిస్తున్నారు. అయితే ఎన్నికల సంవత్సరం కావడంతో గ్రామీణ సంబరాలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించకపోవచ్చుననే భావన గ్రామాలలో వ్యక్తమవుతోంది.



యోగా విన్యాసాలతో విద్యార్థుల నృత్యం

ఆకట్టుకున్న అమరావతి చంద్రుడు

విజయవాడ కల్చరల్, జనవరి 5: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ, రాష్ట్ర గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో పున్నమి ఘాట్‌లో శుక్రవారం అమరావతి చంద్రుడు పేరిట విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కన్నుల పండువగా సాగిన ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా 174 విద్యాసంస్థల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. దేశభక్తి గీతాలు వందేమాతరం తదితర పాటలతో చేసిన శాస్త్రీయ, ఫ్యూజన్ నృత్యాలు ఆకట్టుకున్నాయి. యోగాసనాలతో కూడిన డ్యాన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి దేవర దాసు, సాంస్కృతిక శాఖ సంచాలకులు డి.విజయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



కృష్ణాజిల్లా రచయితల సంఘం స్టాల్లో శుక్రవారం అల్లూరి గౌరీలక్ష్మి రచించిన 'అనుకోని అతిథి' నవలను ఆవిష్కరిస్తున్న ఇంద్రగంటి జానకీబాల. పక్కన గుత్తికొండ సుబ్బారావు, డాక్టర్ జి.వి.పూర్ణచంద్, తాతినేని వనజ తదితరులు

పోర్టు భూములపై తుది కసరత్తు

● 8న సీఎంతో రైతుల ముఖాముఖి ● కొలిక్కిరానున్న భూముల సమస్య

(ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం)

పోర్టుభూములపై తుది కసరత్తు జరుగుతోంది. రైతులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో భేటీ కానున్నారు. ఈనెల 8న సీఎంతో రైతుల ముఖాముఖి జరగనుంది. ఈ సమావేశం సఫలీకృతమైతే భూముల సమస్య ఒక కొలిక్కివచ్చే అవకాశం ఉంది. పోర్టు నిర్మాణానికి అవసరమైన భూముల కోసం మూడేళ్ళ నుంచి కసరత్తు జరుగుతున్న విషయం విదితమే. దశాబ్దాలుగా మరుగున పడిన పోర్టు నిర్మాణంపై 2014 ఎన్నికల్లో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లో పనులు ప్రారంభిస్తామన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉన్నా భూముల సమస్య పరిష్కారం కాలేదు. ఈ నేపథ్యంలో పోర్టు నిర్మాణంపై దృష్టి సారించి మార్చి లేదా ఏప్రిల్‌లో పనులు ప్రారంభించాలనే సంకల్పంతో ఉన్నారు. ఈలోగా భూసమస్యలు పరిష్కారానికి చురుగ్గా అడుగులేస్తున్నారు.

పోర్టు నిర్మాణం కోసం ప్రభుత్వం 2015 నుంచే కసరత్తు ప్రారంభించింది. నిర్మాణానికి అవసరమైన భూముల కోసం ఆ ఏడాది భూసేకరణ నోటిఫికేషన్ విడుదల చేయగా, తదనంతర పరిణామాలతో భూసమీకరణ చేపట్టారు. అయినప్పటికీ లక్ష్యం నెరవేరలేదు. పోర్టుకు అవసరమైన భూముల్లో 3014ఎకరాల ప్రభుత్వ అసైన్డ్ భూములు గతేడాది మార్చిలోనే కాకినాడ పోర్టు డైరెక్టర్‌కు అప్పగించారు. పట్టా భూముల విషయంలోనే రైతులను ఒప్పించడంలో జాప్యం జరుగుతూ వస్తోంది. పోర్టు నిర్మాణానికి అవసరమైన 2282 ఎకరాల పట్టా భూముల్లో భూసమీకరణ ద్వారా ఇప్పటివరకు దాదాపు 700 ఎకరాలు సేకరించగలిగారు. ఆయా భూములకు మాత్రమే రైతుల నుంచి అంగీకారపత్రాలు రాగా, మిగిలిన భూముల సేకరణ సందిగ్ధంలోనే ఉన్నాయి. భూసమీకరణ ద్వారా పోర్టు నిర్మాణానికి భూములిచ్చిన రైతులకు అమరావతి తరహాలో ప్యాకేజీ అమలు చేస్తున్నా భూములిచ్చేందుకు రైతులు ముందుకు రావడంలేదు. దీనిపై రైతులకు అవగాహన కల్పించేందుకు ప్రజాప్రతినిధులతో పాటు అధికారులు, పోర్టు గ్రామాల రైతుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. ఈ దశలో భూ సమీకరణ కాకుండా భూ సేకరణకు రైతులు మొగ్గు చూపే అవకాశం ఉందని గ్రహించి అందుకు అవసరమైన కసరత్తు మొదలు పెట్టారు. భూ సమీకరణ రైతులకు మేలైన ప్యాకేజీ అయినప్పటికీ అందుకు ఇష్టపడని రైతులకు భూసేకరణ అమలు చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉన్నట్టు తెలుస్తోంది.ఈ విషయాన్ని స్వయాన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో స్పష్టం చేసేందుకు మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ కొనకళ్ళ నారాయణరావులతో పాటు 'ముడా' అధికారులు పావులు కదిపారు. దానిలో భాగంగానే ఈనెల 8న పోర్టు గ్రామాల రైతులను సీఎం చంద్రబాబునాయుడుతో భేటీకి ముహూర్తం ఖరారు చేశారు. ఈ ముఖాముఖిలో భూసమీకరణ వల్ల ప్రయోజనాలు, భూసేకరణ లాభనష్టాలు రైతులకు క్షుణ్ణంగా వివరించే అవకాశం ఉంది. అనంతరం రైతుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని వారికి అనుగుణంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ముఖాముఖి తరువాత పోర్టు భూముల సమస్య ఒక కొలిక్కి వస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.పోర్టు నిర్మాణానికి అవసరమైన భూములివ్వడానికి రైతులు వ్యతిరేకం కాకపోయినప్పటికీ వారిలో నెలకొన్న అనుమానాలు, అపోహలతో ముందుకు రాలేక పోతున్నారు. ముఖ్యంగా కొన్ని గ్రామాల్లో మాగాణి భూములుగా ఉన్న తమ భూములను మెట్టభూములుగా నమోదుచేశారని, తద్వారా తక్కువ లీజు పొందాల్సివస్తుందనే అభిప్రాయం రైతులలో ఉంది. భూసమీకరణ ద్వారా భూములిచ్చిన రైతులకు పదేళ్ళపాటు కౌలు చెల్లిస్తారు. మాగాణికి ఏడాదికి రూ.50 వేల వంతున,మెట్ట భూమికి 30 వేల రూపాయల వంతున ప్రతి ఏడాది10 శాతం పెంపుతో ఈ కౌలు చెల్లింపు జరుగుతుంది. దీంతో మెట్ట భూమిగా గుర్తించిన తమ భూములను మాగాణి భూములుగా పరిగణించాలనే డిమాండ్ రైతులలో ఉంది. తమ భూములకు బదులుగా తమకు కేటాయించే కమర్షియల్, రెసిడెన్షియల్ భూములు ఎక్కడిస్తారో స్పష్టం చేయాలనే అభిప్రాయంతో ఉన్నారు. భూ సమీకరణకు రైతులంతా వ్యతిరేకం కానప్పటికీ అవసరాల రీత్యా భూ సేకరణ కోరుతున్న రైతుల విన్నపాన్ని ప్రభుత్వం ఆలకిస్తుందేమో చూడాల్సి ఉంది.

సానుకూలత..

పోర్టు నిర్మాణ పనులు త్వరితగతిన ప్రారంభించాలనే అభిప్రాయంతో ప్రభుత్వం ఉంది. భూ సేకరణ ద్వారా రైతులకు చేకూరే ప్రయోజనాలు వివరించి, కానిపక్షంలో భూ సేకరణ అంశాన్ని సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళతాం. దానిలో భాగంగానే ఈనెల 8న పోర్టు గ్రామాల రైతులను సీఎంతో భేటీకి ఏర్పాటు చేశాం. ఆ రోజు సాయంత్రం 6 గంటలకు రైతులతో ముఖాముఖిలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. ఈ సమావేశం ఫలితాలు సానుకూలంగా ఉంటాయని ఆశిస్తున్నాం.

- మంత్రి కొల్లు రవీంద్ర

లే అవుట్లు ఇలా...



రాజధాని ప్రాజెక్టులపై జరిగిన సమావేశంలో పాల్గొన్న శ్రీధర్, షన్మోహన్, షుకూర్ తదితరులు

- 6 నెలల్లో ప్రతి ఎల్పీఎస్ జోన్‌లో కొంత అభివృద్ధి
- ఆయా పనులపై ఫెసిలిటేషన్ సెంటర్ల ద్వారా రైతులకు అవగాహన
- త్వరలోనే ఎల్పీఎస్ లేఅవుట్ల డిజైన్లకు ఆమోదం, పీఎంసీల నియామకం
- మార్చి 10లోగా ప్రతి ప్రభుత్వ హౌసింగ్ ప్యాకేజీల్లో స్టిల్ట్ శ్లాబ్ సిద్ధం
- మరిన్ని రిగ్‌లను వెంటనే సమకూర్చుకోవాల్సిందిగా నిర్మాణ సంస్థలకు ఆదేశాలు
- ఏప్రిల్ 15కల్లా సీఆర్డీయే ప్రాజెక్ట్ కార్యాలయ భవనం పూర్తి చేయాలి
- రాజధానిలో పేదలకు నిర్మించే గృహాల షెడ్యూల్ సమర్పించండి
- ఎల్పీఎస్ జోన్ల అభివృద్ధి, ప్రభుత్వ గృహ సముదాయాల నిర్మాణంపై శ్రీధర్ సమీక్ష

అమరావతి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): రాజధానికి భూములిచ్చిన రైతులకు బదులుగా కేటాయించిన ప్లాట్లలో ఎల్పీఎస్ లేఅవుట్ల అభివృద్ధికి సంబంధించిన డిజైన్లను త్వరలోనే ఆమోదించనున్నట్లు సీఆర్డీయే కమిషనర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ వెల్లడించారు. పనులు చేపట్టిన ప్రతి ఎల్పీఎస్ జోన్‌లోనూ కొంతభాగాన్ని ఆరు మాసాల్లో పూర్తిస్థాయిలో అభివృద్ధి పరచాల్సిందిగా సంబంధిత కాంట్రాక్ట్ సంస్థలను ఆయన ఆదేశించారు. ఇలా అభివృద్ధి చేసిన భాగాలను రైతులకు నమూనాలుగా చూపుతామన్నారు. అమరావతిలోని ఎల్పీఎస్ లేఅవుట్లు, ప్రభుత్వ గృహ సముదాయాల నిర్మాణంలో పురోగతిని సమీక్షించేందుకు విజయవాడలోని సీఆర్డీయే ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఆయన అధికారులు, నిర్మాణ సంస్థలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఎల్పీఎస్ జోన్లలో 5 ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేస్తామని, ఈ కేంద్రాల్లో సంబంధిత జోన్లలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి ప్రదర్శించడంతోపాటు రైతులకు వివరించడం ద్వారా వాటిపై వారికి పూర్తిస్థాయి అవగాహన కల్పిస్తామన్నారు. ఆయా జోన్లకు ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీ (పీఎంసీ)లను నియమిస్తున్నట్లు కూడా శ్రీధర్ ప్రకటించారు.

అనంతరం రాజధానిలో ప్రజాప్రతినిధులు, వివిధ క్యాటగిరీల అధికారులు, ఉద్యోగుల కోసం నిర్మిస్తున్న ప్రభుత్వ గృహ సముదాయాలకు సంబంధించిన 3 ప్యాకేజీ పనుల పురోగతిని కమిషనర్ సమీక్షించారు. మార్చి 10 లోగా ప్రతి ప్యాకేజీలోనూ స్టిల్ట్ శ్లాబ్ వేయాల్సి ఉందని చెప్పిన ఆయన తదనుగుణంగా పనుల వేగాన్ని పెంచాలన్నారు. నిర్దేశించిన మేరకు ఫైల్ ఫౌండేషన్ పనులు జరిగేందుకుగాను మరిన్ని రిగ్‌లను వెంటనే సమకూర్చుకోవాల్సిందిగా నిర్మాణ కంపెనీలను ఆదేశించారు. ఆయా సంస్థలకు గ్రావెల్ కేటాయింపులకు సంబంధించిన ఉత్తర్వులు విడుదలయ్యాయని చెప్పిన ఆయన నిర్మాణ పనులకు అవసరమైన విద్యుత్తు సరఫరాకు సంబంధించిన ఏర్పాట్లను గవర్నమెంట్ కాంప్లెక్స్ ఏరియాలోనే జరపాలని పేర్కొన్నారు. అన్ని ప్రాజెక్ట్ సైట్లలో వెంటనే సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. నిర్మాణ పనులు చురుగ్గా సాగేలా పీఎంసీలు వ్యవహరిస్తూ, ఎప్పటికప్పుడు తమకు అన్ని వివరాలు తెలియజేస్తుండాలని చెప్పారు. ఆయా ప్రాజెక్టు సైట్లలో అవసరమైన భద్రతా ప్రమాణాలన్నీ అమలయ్యేలా కూడా పీఎంసీలు చూడాలని ఆదేశించారు.

రాయపూడి సమీపంలో ప్రజాప్రతినిధులు, అఖిల భారత సర్వీస్ అధికారుల కోసం ప్యాకేజీ-1లో భాగంగా నిర్మిస్తున్న గృహాల గురించి సంబంధిత కాంట్రాక్ట్ సంస్థ ఎన్‌సీసీ ప్రతినిధులు, ఎస్.ఇ.సీహెచ్ ధనుంజయ తెలిపారు. నేలపాడులో ఎన్జీవోల కోసం ప్యాకేజీ-2లో నిర్మించే గృహాల పనులు సాగుతున్న తీరుపై సంబంధిత కంపెనీ ఎల్ అండ్ టీ ప్రతినిధులు, ఎస్.ఇ. జక్రయ్య, నేలపాడులోనే ప్యాకేజీ-3గా గెజిటెడ్ అధికారులు, క్లాస్-4 ఉద్యోగులకు నివాసాలను నిర్మిస్తున్న షాపూర్జీ పల్లోంజీ సంస్థ ప్రతినిధులు ఆయా పనుల గురించి వివరించారు.

ఎపర్డబుల్ హౌసింగ్ పథకంలో భాగంగా రాజధానిలో పేదల కోసం నిర్మిస్తున్న గృహాల పురోగతిపై టిడ్కో ప్రతినిధులతో శ్రీధర్ సమీక్షించారు. ప్రాజెక్ట్ కాలవ్యవధి పట్టిక (షెడ్యూల్)ను సమర్పించాల్సిందిగా నిర్మాణ సంస్థ కేఎంవీ ప్రతినిధులను ఆయన ఆదేశించారు.

కొండమరాజుపాలెం వద్ద నిర్మాణంలో ఉన్న సీఆర్డీయే ప్రాజెక్ట్ కార్యాలయ భవన నిర్మాణ పనులగురించి సంబంధిత కాంట్రాక్ట్ సంస్థ ప్రికా ప్రతినిధులతో సమీక్షించారు. ఏప్రిల్ 15కల్లా ఈ భవనాన్ని పూర్తి చేసే లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. సీఆర్డీయే అదనపు కమిషనర్ సగిలి షణ్మోహన్, సీఈలు ఎం.ఎ.షుకూర్, టి.ఆంజనేయులు, కె.రాజేంద్రప్రసాద్, జక్కా శ్రీనివాస రావు, ఇన్‌ఫ్రాస్ట్రక్చరల్ అదనపు డైరెక్టర్ ఎన్.వి.ఆర్.కె.ప్రసాద్, ఎస్.ఇలు ఎం.జక్రయ్య, సీహెచ్ ధనుంజయ, ఎం.ప్రభాకరరావు, ప్రాజెక్ట్ మేనేజర్ సీహెచ్ దొరబాబు, మెగా, బీఎస్ఆర్ కంపెనీల ప్రతినిధులతోపాటు జోన్ 1, 2, 3 ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీలైన ట్రాక్టబెల్, ఈజీఐఎస్ ఇండియా, డోర్ష్, సీబీఆర్ఈల ప్రతినిధులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

క్షణ.. క్షణం ఉత్కంఠ..!

- మీడియాతో మాట్లాడని బదరీనాథ్‌బాబు
- అన్నీ కమిటీకి చెప్పానన్న పార్థసారథి
- విచారణకు హాజరైన వైదిక కమిటీ సభ్యులు

విజయవాడ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): దుర్గగుడిలో డిసెంబరు 26వ తేదీ రాత్రి జరిగిన ఘటనపై ప్రభుత్వం నియమించిన ద్విసభ్య కమిటీ సభ్యులు శ్రీరామశర్మ, రఘునాథ్ కొండపైకి చేరుకున్నప్పటి నుంచి క్షణం క్షణం ఉత్కంఠగా మారింది. ఎవరు ఏమి చెబుతారో అన్నదానిపై కూడా ఆలయ అధికారులు నిఘాపెట్టడం గమనార్హం! అక్కడున్న సీసీ కెమెరాల ద్వారా అందరి రాకపోకలను అధికారులు గమనించారు. మీడియాను విచారణ జరుగుతున్న గదులలోకి అనుమతించలేదు.

మీడియాతో మాట్లాడని బదరీనాథ్‌బాబు

దుర్గగుడిలో డిసెంబరు 26వ తేదీ రాత్రి ప్రత్యేకంగా ఆలయాన్ని చేసి శుద్ధీకరణ పేరుతో తంతు నడిపించడానికి ముఖ్య కారకుడైన ఆలయ ముఖ్య అర్చకుడు బదరీనాథ్‌బాబు ప్రభుత్వం నియమించిన ద్విసభ్య కమిటీ ఎదుట హాజరయ్యారు. ఆయనను 40 నిమిషాలకు పైగా విచారించారు. చాలాసేపటి తరువాత బయటకు వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడడానికి నిరాకరించారు. లోపల ఏమి జరిగింది. మీ వివరణ ఏమిటీ చెప్పండి అని మీడియా కోరగా, 'బాబూ నన్ను వదిలేయండి' అంటూ వెళ్లిపోయారు. ఆయన వెంటే ఉన్న పార్థసారథి అలియాస్ రాజాను కూడా మీడియా చుట్టుముట్టింది, రోజు రోజుకు ఉత్కంఠ రేపుతున్న దుర్గగుడిలో 26వ తేదీ రాత్రి జరిగిన ఘటనపై ఆయన వివరణ ఇవ్వడానికి నిరాకరించారు. అసలు లోపల పూజలు జరిగాయా? ఏం జరిగింది?అనే విషయాలపై గుచ్చి గుచ్చి అడిగినా ఆయన నోరు మెదపలేదు. చివరికి 'తాను అంతా కమిటీ ముందు చెప్పా'నంటూ ఆటో ఎక్కి వెళ్లిపోయారు. అంతకుముందు శంకర శాండిల్య, రంగాపర్యుల శ్రీనివాసశాస్త్రి, బుజ్జి తదితరులు ద్విసభ్య కమిటీ ఎదుట హాజరై తాము చెప్పాల్సింది చెప్పారు. శంకర శాండిల్య మీడియాతో మాట్లాడుతూ, ఉన్నదే చెప్పామని, 26వ తేదీ రాత్రి గుడిలో పూజలు జరగలేదని, అదే తాము వివరించామని చెప్పారు. అయితే, లోపలికి వెళ్లిన వారంతా ఉన్నతాధికారులు ఒత్తిడి మేరకు ఒకేమాట చెప్పినట్లుగా తెలుస్తోంది. కొందరు మాత్రం నియమావళికి విరుద్ధంగా ఆలయాన్ని మూసివేసిన తరువాత మళ్లీ తెరవడం తప్పిదమేనని చెప్పినట్లుగా తెలుస్తోంది.



శంకరశాండిల్య

బదరీనాథ్ బాబుదే...

ఆలయంలో శుద్ధి చేయడానికి డిసెంబరు 23వ తేదీనే బదరీనాథ్‌బాబు ఈవోను అనుమతి కోరినట్లుగా, ఆమె అనుమతి ఇచ్చినట్లుగా కొందరు చెప్పారు. అయితే ఈ విషయాన్ని వైదిక కమిటీ సభ్యులతో గాని, ఇతర అర్చకులకు ఎవరికీ తెలియపరచలేదని, వారిద్దరి మధ్యనే వ్యవహారమంతా నడిచినట్లుగా కూడా కొందరు తెలిపారు. ఆలయంలో పూజలు జరిగాయా లేవా అన్న విషయమై ఏ ఒక్కరూ స్పష్టంగా చెప్పలేదని సమాచారం.



అంతరాలయ అర్చకులు శ్రీనివాసశాస్త్రి, బుజ్జి తదితరులు

శుక్రవారం ఉదయం ఇంద్రకీలాద్రికి విచారణాధికారులు చేరుకోవడం, ఈవో కూడా ఉదయాన్నే రావడం, వైదిక కమిటీ సభ్యులు, ఇతర అర్చకులు అందరూ అక్కడకు చేరుకోవడంతో ఏం జరుగుతుందోనన్న దానిపై ఉత్కంఠతో ఎదురు చూశారు. విచారణ జరుగుతున్న గదిలోకి వేరెవరినీ అనుమతించలేదు, మధ్యాహ్నం 2.30గంటలకు విచారణాధికారుల్లో ఒకరైన రఘునాథ్ భోజనం చేసి మళ్లీ గదిలోకి వెళ్లారు. ఆ తరువాత కొద్దిసేపటికి బయటకు వె ళుతున్న ఆయనను మీడియా ప్రశ్నించినపుడు తాము 40 మందిని విచారించామని, శనివారం నివేదికను ఇస్తామని తెలిపారు.

జోన్-12 అభివృద్ధికి రూ.1574 కోట్లతో అంచనాలు

'హ్యాం' విధానంలో టెండర్లను ఆహ్వానించిన సీఆర్డీయే

అమరావతి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): రాజధానిలోని ఎల్పీఎస్ లేఅవుట్లతో కూడిన జోన్ల అభివృద్ధికి ఒకదాని వెంబడి మరొకదానికి టెండర్లు పిలుచుకుంటూ వెళ్తున్న ఏపీసీఆర్డీయే అదే కోవలో మరొక జోన్ కోసం బిడ్లను ఆహ్వానిస్తోంది. రాజధాని గ్రామాల్లోని కురగల్లు, నవులూరు, నిడమర్రుల్లో రైతులకు కేటాయించిన రిటర్నబుల్ ప్లాట్లతో కూడిన ఎల్పీఎస్ లేఅవుట్లలోని కొన్ని కొన్ని భాగాలతో కలిపి ఏర్పాటు చేసిన ఎల్పీఎస్-12 జోన్‌ను 'హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ బేసిస్ (హ్యాం)' విధానంలో రూ.1573.92 కోట్ల అంచనా వ్యయంతో అంతర్జాతీయస్థాయి మౌలిక వసతులతో అభివృద్ధి పరచాలని సీఆర్డీయే నిర్ణయించింది.

ఈ జోన్‌లో అత్యుత్తమ ప్రమాణాలతో కూడిన రహదారులు, డ్రెయిన్లు, కల్వర్టులు, తాగునీరు, మురుగునీటి వ్యవస్థలు, ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, విద్యుత్తు- ఇన్ఫర్మేషన్ కమ్యూనికేషన్ టెక్నాలజీ ఇత్యాది వ్యవస్థల కోసం యుటిలిటీ డక్ట్‌లు,రీయూజ్ వాటర్‌లైన్,అవెన్యూ ప్లాంటేషన్ తదితరాలను ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు అనుగుణంగా ఏర్పాటు చేసేందుకు అవసరమైన పరిశీలన, డిజైన్ల రూపకల్పనతోపాటు ఆయా సౌకర్యాలను కల్పించేందుకు ఇంత పెద్దమొత్తం అవసరమని నిపుణులు అంచనా వేశారు. ఈ బిడ్‌ను దక్కించుకున్న సంస్థ ఆయా వసతులను ఏర్పాటు చేయడంతోపాటు పదేళ్ల పాటు వాటి నిర్వహణ బాధ్యతలను కూడా చూడాల్సి ఉంటుందని టెండర్ ప్రకటనలో సీఆర్డీయే పేర్కొంది. ఆసక్తి గల సంస్థలు తమ బిడ్లను సమర్పించేందుకు ఈ నెల 10నుంచి వచ్చే నెల 12వ తేదీ వరకు గడువునిచ్చింది.

సచివాలయ స్పోర్ట్స్ మీట్ విజేతలకు బహుమతులు





విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఉన్నతాధికారులు రవిచంద్ర, ముఖేష్‌కుమార్ మీనా

అమరావతి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): సచివాలయం ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షిక స్పోర్ట్స్ మీట్-2007 విజేతలకు సచివాలయంలోని 3వ బ్లాకులోని సంఘంకార్యాలయంలో శుక్రవారం ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిచంద్ర, టూరిజం శాఖ కార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనా బహుమతులు అందజేశారు. క్రికెట్, రన్నింగ్, షటిల్ తదితర పోటీల్లో పురుష, మహిళా విజేతలకు ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేశారు. ముఖేష్‌కుమార్ మీనా మాట్లాడుతూ నూతన రాష్ట్రంలో మొదటిసారిగా నిర్వహించిన ఉద్యోగుల క్రీడా పోటీలను విజయవంతం చేసినందుకు అభినందనలు తెలిపారు. మరో అధికారి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. విన్నర్స్‌గా, రన్నర్స్‌గా నిలవడం కంటే పాల్గొనడం ముఖ్యమన్నారు. సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఉప్పుటూరి మురళీకృష్ణ మాట్లాడుతూ వయసుతో సంబంధం లేకుండా ఉద్యోగులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారన్నారు. ఆలిండియా సివిల్ సర్వీసెస్ స్విమ్మింగ్- 2016లో కాంస్య పతకం సాధించిన కె.వెంకట్రావు, సౌత్ ఏషియన్ వెటరన్ టేబుల్ టెన్నిస్‌లో రజత పతకం సాధించిన బి.సుజాతలను సభకు పరిచయం చేశారు. క్రీడల విభాగం సంయుక్త కార్యదర్శి ఎన్ఎస్ పవన్‌కుమార్ మాట్లాడుతూ.. సచివాలయం 6 బ్లాకుల్లోని పురుష, మహిళా ఉద్యోగులను 4 గ్రూపులుగా, 31 టీములుగా విభజించి 61 ఈవెంట్లలో పోటీలు నిర్వహించామన్నారు.

జిల్లాకు సీఎం కితాబు

- జన్మభూమి నిర్వహణలో విస్సన్నపేట, మొవ్వ మండలాలు బెస్ట్
- రాష్ట్రస్థాయి టాప్ టెన్‌లో చోటు
- ప్రకటించిన ప్రభుత్వం - ధ్రువీకరించిన కలెక్టర్
- వినూత్నంగా జిల్లాల్లో ఆత్మగౌరవ దీక్షలు



చెంబును పాతి పెడుతున్న గూడూరు గ్రామస్థులు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : జన్మభూమి కార్యక్రమాల నిర్వహణలో రాష్ట్రంలోనే విస్సన్నపేట, మొవ్వలు బెస్ట్ మండలాలుగా ఎంపికయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా జరిపిన అధ్యయనంలో టాప్ - 10 మండలాల్లో ఈ రెండు మండలాలు చోటు దక్కించుకున్నాయి. ఈ విషయాన్ని కలెక్టర్ లక్ష్మీకాంతం ధ్రువీకరించారు. జన్మభూమి సభల నిర్వహణకు సంబంధించి శుక్రవారం ఆయన జిల్లా వ్యాప్తంగా జన్మభూమి నోడల్ అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మభూమి - మా ఊరు గ్రామసభలల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలని ఆదేశించారు. గ్రామసభ నిర్వహించే ముందు రోజు ఆ గ్రామంలోని మహిళలకు బొట్టుపెట్టి పిలవటం ద్వారా మన ఆచార వ్యవహారాలను పాటించిన వారమౌతామన్నారు. ప్రతి మండలంలో అర్హత కలిగిన వారికి రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేసే అధికారం నోడల్ అధికారికి ఇచ్చామన్నారు. ప్రభుత్వం నిర్దేశిచిన యాప్ ద్వారా నోడల్ అధికారి తక్షణం మంజూరు చేయవచ్చని తెలిపారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసలు

జిల్లా వ్యాప్తంగా ఈ నెల రెండు నుంచి నిర్వహిస్తున్న జన్మభూమి - మా ఊరు కార్యక్రమాలను ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ప్రణాళికా బద్ధంగా జిల్లా అధికార యంత్రాంగం నిర్వహిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసించారు. విజయనగరంలో నిర్వహించిన జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో సీఎం జిల్లాలో జరుగుతున్న సభల నిర్వహణను ప్రస్తావించి కొనియాడారు.

'చెంబు చచ్చింది - ఆత్మగౌరవం బతికింది'

ఆత్మగౌరవ దీక్షా కార్యక్రమాల్లో భాగంగా 'చెంబు చచ్చింది - ఆత్మ గౌరవం బతికింది' నినాదంతో జిల్లాలో చేపడుతున్న వినూత్న కార్యక్రమాలు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటున్నాయని కలెక్టర్ లక్ష్మీకాంతం అన్నారు. జిల్లాలోని గూడూరులో ప్రజలు చెంబును అలంకరించి ఊరేగింపుతో చెంబు చచ్చింది.. ఆత్మగౌరవం బతికింది నినాదాలతో ఊరు బయట చెంబును పాతి పెట్టడం రాష్ట్ర వ్యాప్తంగా అందరినీ ఆకట్టుకుందన్నారు.

జీఎస్టీ లోపాలు సవరిస్తేనే ఫలితాలు..



మాట్లాడుతున్న ప్రొఫెసర్ కెనడీ

వన్‌టౌన్, జనవరి 5 : దేశంలో అమలువుతున్న వస్తుసేవల పన్ను విధానంలో (జీఎస్టీ) లోపాలను పూర్తి స్థాయిలో సవరించినప్పుడే ఉత్తమ ఫలితాలు ఉంటాయని పలువురు వక్తలు పేర్కొన్నారు. కొత్తపేటలోని కేబీఎన్ కళాశాల కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో జీఎస్టీ ప్రాక్టీస్ - ఏ క్రాస్ కంట్రీ ఎక్స్‌పిరియన్స్ అంశంపై చేపట్టిన రెండురోజుల అంతర్జాతీయ సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభ సభకు ముఖ్య అతిధిగా హాజరైన కేయూ ఉప కులపతి ఆచార్య ఎన్.రామకృష్ణారావు మాట్లాడుతూ వస్తు సేవల పన్ను విధానంపై ఇప్పటికీ గ్రామీణ ప్రజలకు ఎటువంటి అవగాహన కలగలేదన్నారు. సదస్సును ప్రారంభించిన కెన్యాకు చెందిన డేస్టార్ విశ్వవిద్యాలయం (నైరోబి) స్కూల్ ఆఫ్ హుమన్ అండ్ సోషల్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ కెనడీ అన్‌డిబో ఒంగారో మాట్లాడుతూ ఆసియా, ఆఫ్రికన్ దేశాలను ప్రభావితం చేసిన గాంధీజీ, నెల్సన్ మండేలా వంటి మహనీయులు ప్రజలకు ఆమోదయోగ్యమైన పన్నుల విధానం ఉండాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ఆచార్య వియన్నరావు మాట్లాడుతూ దేశం మొత్తం ఒకే పన్నుల విధానాన్ని అమలు చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ జీఎస్టీ అమల్లోకి తీసుకొచ్చారన్నారు. మిజోరమ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, మేనేజమెంట్ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్సస్ డీన్ ఆచార్య ఎన్‌వీఆర్ జ్యోతికుమార్ కీలకోపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు వి.నారాయణరావు, కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు యు.సాంబశివరావు, ఎస్.రజిత్‌కుమార్, సదస్సు కన్వీనర్ డాక్టరు బెజవాడ రామయ్య పాల్గొన్నారు.



లైట్ అప్ 2018

ప్రపంచంలోనే అతి ఎత్తయిన బిల్డింగ్ బుర్జ్‌ఖలీఫా.. మరో రికార్డును తన ఖాతాలో వేసుకుంది. 2018 నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతూనే గిన్నిస్ రికార్డును సొంతం చేసుకుంది.

- బుర్జ్‌ఖలీఫా వేదికగా జరిగిన కొత్త సంవత్సరం వేడుకల్లో 'లైట్ అండ్ సౌండ్ షో' పర్యాటకులకు వినోదం పంచింది.
- కొత్త సంవత్సరం అనగానే ఏ దేశంలో అయినా సాధారణంగా బాణాసంచా కాల్చి వేడుకలు జరుపుతారు. దానికి భిన్నంగా యూఏఈ మాత్రం దుబాయ్‌లో అదిరిపోయే లైటింగ్‌షోను ఏర్పాటు చేసింది.

ఈ షోకు 'లైట్‌అప్ 2018' అని పేరు పెట్టారు. ఈ షోను అద్భుతంగా తీర్చిదిద్దేందుకు ఐదు నెలల ముందు నుంచే సన్నాహాలు ప్రారంభించారు. మొత్తం 300 మంది నిపుణులు అన్ని రోజుల పాటు పరిశ్రమించి అద్భుతమైన లైటింగ్ దృశ్యాలను ఆవిష్కరించారు.

- కొత్త సంవత్సరం వేడుకల కోసం దుబాయ్‌లోని బుర్జ్‌ఖలీఫా వద్ద యూఏఈ ఏర్పాటు చేసిన లైటింగ్ అండ్ సౌండ్‌షోకు అనేక ప్రత్యేకతలున్నాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)స్థాపకులు షేక్ జాయేద్ బిన్‌కు నివాళిగా ఈ లైట్ అండ్ సౌండ్ షోను ఏర్పాటు చేశారు. 2018 సంవత్సరాన్ని 'ఇయర్ ఆఫ్ జాయెద్'గా యూఏఈ ప్రకటించింది.
- ఇది ప్రపంచంలోనే అతిపెద్ద లైట్ అండ్ సౌండ్ షోగా గిన్నిస్ రికార్డులకెక్కింది.

✧ లైట్‌అప్‌షోకు అవసరమైన వస్తువులను వివిధ దేశాల నుంచి తెప్పించారు.
✧ 7 కి. మీ. పొడవైన విద్యుత్ వైర్లను, 25 కి. మీ. పొడవైన తాళ్లను వాడారు.
✧ నేపథ్య సంగీతాన్ని దుబాయ్, కైరోల్లోని స్టూడియోల్లో రికార్డు చేశారు.
✧ 80 మంది సంగీత కళాకారులు పాల్గొన్నారు.

- బుర్జ్ ఖలీఫా బిల్డింగ్ మొత్తానికి లైట్‌షోతో ఏర్పాటు చేశారు.
- ఇది విస్తీర్ణంలో 20 ఫుట్‌బాల్ మైదానాలంత (సుమారు 27 ఎకరాలు) ఉంటుంది.
- ఇంతకు ముందు ఈ రికార్డు చైనాలోని ఐసీసీ బిల్డింగ్ పేరు మీద ఉంది.

నోరు తిరుగుతోందా?




How much wood, would a woodchuck chuck if a woodchuk, could chuck wood?

పొడుపు కథ

కాళ్లు లేవు గానీ నడుస్తుంది. కళ్లు లేవు గానీ ఏడుస్తుంది. ఏమిటది?



పజిల్ పూరించండి



పద్యం

నిండునదులు పారు నిలిచి గంభీరమై
వెర్రివాగు పారు వేగఁబొర్లి
అల్పుడాడురీతి నధికుండు నాడునా?
విశ్వదాభిరామ వినురవేమ.

భావం : సెలయేరు వేగంగా ప్రవహించి అన్నింటినీ ధ్వంసం చేసినట్టే జ్ఞానం లేని వాడు ఆవేశంతో అన్ని పనులూ చెడగొడతాడు. వివేకవంతుడు నిండు నది వలె పనులు సక్రమంగా పూర్తి చేస్తాడు.

జంతర్ మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ణపయంరి ▶..........
2. భవంవై ▶..........
3. శ్చితానిర్థం ▶..........
4. ధుబంత్రులుమి ▶..........
5. కరాపోలుక ▶..........

ఆణిముత్యం

ఒర్పు అనేది ఎంత చేదుగా ఉంటుందో, దానివల్ల లభించే ప్రతిఫలం అంత తియ్యగా ఉంటుంది.



జతపరచండి

ఈ ప్రముఖులనూ, వారి స్మారక స్థలాలనూ జతపరచండి

1. మహాత్మాగాంధీ	ఎ. శక్తిస్థల్
2. జవహర్‌లాల్‌నెహ్రూ	బి. విజయ్‌ఘాట్
3. లాల్‌బహదూర్ శాస్త్రి	సి. రాజ్‌ఘాట్
4. ఇందిరాగాంధీ	డి. శాంతివనం
5. బాబూ జగ్జీవన్‌రామ్	ఇ. చైత్రభూమి
6. బి.ఆర్. అంబేద్కర్	ఎఫ్. సమతాస్థల్

పదాలు కనుక్కోండి

x	k	c	o	l	b
l	n	e	e	r	g
l	g	l	o	b	e
o	q	n	c	w	c
d	n	s	h	o	e
u	w	k	c	u	d

shoe, duck, doll, globe, block, green

జంబ్లింగ్ వర్డ్స్



1. LICPOE ....
2. IRF ....
3. RICME ....
4. MMCOISIONRE ....
5. SPINEORCT ....

దారి కనుక్కోండి



ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న వాటిని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1. కుక్క
2. DOG
3. कुत्ता



నీడలు గుర్తించండి



జవాబులు

పజిల్ పూరించండి : 17 (కనుక్కోవాల్సిన సంఖ్య ఎదురుగా ఉన్న రెండు అంకెలను కూడాలి 9+8=17), జతపరచండి: 1 సి, 2 డి, 3 బి, 4 ఎ, 5 ఎఫ్, 6 ఇ. జంబ్లింగ్ వర్డ్స్ : 1. POLICE, 2. FIR, 3. CRIME, 4. COMMISSIONER , 5. INSPECTOR, పొడుపు కథ : మేఘం, జంతర్‌మంతర్ : 1. పరిణయం, 2. వైభవం, 3. నిశ్చితార్థం, 4. బంధుమిత్రులు, 5. రాకపోకలు

జన్మభూమిని అడ్డుకుంటే ప్రజలే తరిమి కొడతారు

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్

విజయవాడ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): దుర్గగుడి పవిత్రతను కాపాడేందుకు తెలుగుదేశం ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తోందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గన్నే నారాయణ ప్రసాద్ పేర్కొన్నారు. విచారణ జరుగుతున్న సమయంలో భక్తుల మనోభావాలను దెబ్బతీసేవిధంగా చిలువలు, పలువలుగా వైసీపీ నేతలు మాట్లాడటం సరికాదన్నారు. టీడీపీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు ఘటనపై ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించారన్నారు. కమిటీ నివేదిక సమర్పించిన తర్వాత ఏమైనా జరిగితే కఠిన చర్యలు తీసుకోవటంలో ప్రభుత్వం వెనుకాడదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో గుడిని దోచుకున్న మల్లాది, వెలంపల్లి, అంబటిలు పవిత్రతపై మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజలకు లబ్ధి కలిగించే జన్మభూమి కార్యక్రమాలను అడ్డుకోవాలని చూస్తే ప్రజలే తిరగబడి వైసీపీ నేతలను తరిమి కొడతారని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగభూషణం పాల్గొన్నారు.

ట్రిపుల్ తలాక్ బిల్లుపై టీడీపీ వైఖరి ప్రశంసనీయం

వించిపేట, జనవరి 5: రాజ్యసభలో ట్రిపుల్ తలాక్ బిల్లును సెలక్ట్ కమిటీకి నివేదించాలంటు టీడీపీ సభ్యులు తీసుకున్న వైఖరి ప్రశంసనీయమని విజయవాడ నగర పాలక సంస్థ కో- ఆప్షన్ సభ్యులు మొహమ్మద్ ఫతావుల్లా అన్నారు. వించిపేటలో తన నివాసంలో శుక్రవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లడుతూ ముస్లింల మతాచారాలకు వ్యతిరేకంగా ట్రిపుల్ తలాక్ బిల్లు ఉందని ముస్లిం పెద్దలు ముఖ్యమంత్రి చంద్రబాబుకు చెప్పిన మీదట రాజ్యసభలో టీడీపీ సభ్యులు సెలక్ట్ కమిటీకి పంపాలని డిమాండ్ చేశారన్నారు. దీనిపై సీఎంకు ముస్లిం సమాజం అభినందనలు చెబుతుందన్నారు. ట్రిపుల్ తలాక్ బిల్లు చెల్లదని సుప్రీం కోర్టు చెప్పిందని, తలాక్ ఇచ్చిన వ్యక్తికి మూడేళ్ళ జైలు శిక్ష విధించేలా పార్లమెంట్‌లో బిల్లు పెట్టారన్నారు. ఆ బిల్లు ప్రకారం భర్త జైలుకు వెళితే భార్య, పిల్లల బాగోగులు ఎవరు చూస్తారని ప్రశ్నిస్తున్నామన్నారు.

గన్నవరం నుంచి విమాన వేళలు

ఎయిరిండియా	సమయం
ఢిల్లీ	9.05 (ప్రతిరోజు)
	17.20, 20.40(ప్రతిరోజూ)
హైదరాబాద్	12.10 (బుధవారంమాత్రమే)
	17.20 (ప్రతిరోజూ)
విశాఖపట్నం	10.55(బుధవారం మినహా)
	15.35 (బుధవారం మాత్రమే)
తిరుపతి	7.55(బుధవారం మినహా)
స్పైస్‌జెట్	
హైదరాబాద్	8.25 (ప్రతిరోజూ)
	15.35 (బుధవారం మినహా)
	17.35 (శనివారం మినహా)
చెన్నై	15.25 (ప్రతిరోజు)
బెంగళూర్	7.45 (ప్రతిరోజూ)
	20.10 (ప్రతిరోజూ)

తుది దశలో నున్న- గుణదల రోడ్డు

▸▸ రూ.2 కోట్లతో వెడల్పు ▸▸ మూడు నెలల్లోనే నిర్మాణం పూర్తి

నున్న (విజయవాడ రూరల్), జనవరి 5: నున్న - గుణదల డబుల్‌లైన్ రోడ్డు ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. అనుకున్నట్లుగానే మూడు నెలల్లోనే కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేశారు. విజయవాడ రూరల్ మండలం నున్న బైపాస్ రోడ్డు నుంచి ఇన్నర్ రింగ్ రోడ్డు వరకు రెండు కోట్ల రూపాయల వ్యయంతో నున్న - గుణదల రోడ్డును వెడల్పు చేయటంతోపాటు పూర్తిస్థాయిలో తారు రోడ్డుగా నిర్మించారు. దీంతో భారీ వాహనాలు విజయవాడ నగరంలోకి వెళ్లకుండానే రామవరప్పాడు రింగ్ మీదుగా కోల్‌కతా, చెన్నైకి వెళ్లే అవకాశం ఉంటుంది. అలాగే హైదరాబాద్, చెన్నై ప్రాంతాల నుంచి వచ్చే భారీ వాహనాలు నున్న మీదుగా నూజివీడు, ఖమ్మం, పశ్చిమ గోదావరి జిల్లాలకు వెళ్లే అవకాశం ఉంటుంది. నున్న - గుణదల రోడ్డును డబుల్ చేయటం వల్ల ఈ ప్రాంత వాసులు తక్కువ సమయంలోనే విజయవాడ నగరంలోకి వెళ్లే వీలుంటుంది. నున్న - గుణదల డబుల్‌లైన్ రోడ్డు తారు నిర్మాణ పనులు మరో రెండురోజులల్లో పూర్తవుతాయని కాంట్రాక్టర్ తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణానికి గన్నవరం ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీ విశేషంగా కృషి చేశారు.



తుది దశలో నున్న - గుణదల డబుల్‌లైన్ రోడ్డు పనులు

చెరకు అప్పులు రికవరీ చేస్తే ఊరుకోం

▸▸ కేన్ కమిషనర్ ఆదేశాలను ఖండించిన బాపులపాడు టీడీపీ

హనుమాన్‌జంక్షన్ రూరల్, జనవరి 5: డెల్టా షుగర్స్ రైతులకు ఎటుంటి నోటీసులు ఇవ్వకుండా షుగర్ కేన్ కమిషనర్ మురళీ ఫ్యాక్టరీకి రైతులు చెల్లించాల్సిన అప్పులు వసూలు చేసి పెట్టమని ఉయ్యూరు కేసీపీ, భీమడోలు ఆంధ్రా షుగర్స్ యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేయడాన్ని బాపులపాడు మండల టీడీపీ, ఆ పార్టీ రైతు విభాగం నేతలు తీవ్రంగా ఖండించారు. డెల్టా షుగర్స్ యాజమాన్యం 2017-18 సీజన్‌కు రైతులకు అడ్వాన్సులుగా రూ. 2.66 కోట్లు ఇచ్చింది. ఫ్యాక్టరీని మూసివేయడంతో ఆ అప్పులను రైతులు తోలిన చెరకు బిల్లుల నుంచి రికవరీ చేసి డెల్టాకు జమ చేయాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. అప్పులు రికవరీపై గత నెల 28న 'ఆంధ్రజ్యోతి లో' బకాయిల వసూళ్లకు యత్నం కథనం ప్రచురించిన విషయం తెలిసిందే. కేన్ కమిషనర్ తీసుకున్న చర్యలపై శుక్రవారం సాయంత్రం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు వీరమాచినేని సత్య ప్రసాద్, తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుండపనేని ఉమావర ప్రసాద్, తెలుగు రైతు రాష్ట్ర నాయకులు వేముపల్లి శ్రీనివాసరావు, రైతునాయకులు యనమదల వెంకయ్యరావు. పాతూరి సత్యనారాయణ మాట్లాడుతు ఉయ్యూరు, భీమడోలు ఫ్యాక్టరీలు దూరమైనప్పటికీ టన్నుకు రూ.300లు చొప్పున రవాణా, ఇతర ఖర్చుల నష్టాన్ని భరించి మరీ తోలుతున్నారు. ఇదీ కూడా గమనించకుండా కనీసం రైతులతో చర్చించకుండా కమిషనర్ ఫ్యాక్టరీ యాజమాన్యం తరుపున ఒకల్తా పుచ్చుకొని చెరకు బిల్లుల నుంచి అప్పులు వసూలు చేయమని ఆదేశాలు జారీ చేయడం అన్యాయమన్నారు.



మాట్లాడుతున్న టీడీపీ నేతలు

డెల్టా షుగర్సు యాజమాన్యం గత మూడు సీజన్‌లలో రైతులకు చెరకు బిల్లులు చెల్లించడంలో ఆలస్యం చేసిందని, చెల్లింపు జాప్యానికి కూడా యాజమాన్యం వడ్డీ చెల్లించేలా కమిషనర్ చర్యలు తీసుకోవాలని కోరారు. ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటే రైతుల ఆగ్రహాన్ని చవిచూడాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల తెలుగు రైతు అధ్యక్షుడు కె.రాజేష్, టీడీపీ మండల ఉపాధ్యక్షుడు అల్లంశెట్టి శ్రీనివాసరావు, బాపులపాడు గ్రామ టీడీపీ అధ్యక్షుడు కొల్లి వెంకటరావు, మండల అధికారి ప్రతినిధి యనమదల సుధాకర్, రైతు నాయకులు కలాపాల రాధాకృష్ణ, ఎదురువాడ కోటేశ్వరరావు, కె.సాంబశివరావు, చలసాని ఆంజనేయులు, ముదునూరి కొండలరావు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాలు పంచుకోండి : మంత్రి లోకేష్



పూజలు చేస్తున్న మంత్రులు, లోకేష్, ఉమా, కళా వెంకట్రావు, మండవ కుటుంబరావు

లబ్బీపేట, జనవరి 5: ఆధ్యాత్మిక, ప్రజా సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు పాలు పంచుకోవాలని మంత్రి నారా లోకేష్ అన్నారు. బృందావన్ కాలనీలోని ఏ కన్వెన్షన్ హాలులో శుక్రవారం మండవ కుటుంబరావు ఆధ్వర్యంలో క్రెడాయ్ సంస్థ తిరుమల శ్రీవారి నిత్యాన్నదాన పథకానికి అందజేసిన పది టన్నుల కూరగాయల లారీని మంత్రి లోకేష్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కుటుంబరావు, మంత్రి లోకేష్‌ను సన్మానించారు.

అనంతరం కుటుంబరావు మాట్లాడుతూ క్రెడాయ్ సంస్థ ప్రతినిధులు గత సంవత్సరం ప్రాపర్టీ షో సందర్భంగా ఈ సేవా కార్యక్రమంలో తమ వంతు సహాయం అందిస్తామని తెలిపారని, దానిలో భాగంగా శుక్రవారం ప్రాపర్టీ షో ప్రారంభం సందర్భంగా కూరగాయలు అందజేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు లోకేష్, దేవినేని ఉమామహేశ్వరరావు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కళావెంకట్రావు, ఎమ్మెల్యేలు, మేయర్ పాల్గొనడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో క్రెడాయ్ సంస్థ అధ్యక్షుడు వై.వి.రమణారావు, సెక్రటరీ కె.రాజేంద్ర, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, బొండా ఉమామహేశ్వరరావు, బోడె ప్రసాద్, మేయర్ కోనేరు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

అమరావతి బ్యారేజీకి ఈ ఏడాదే శంకుస్థాపన

▸▸ సీతారాంపురంలో మంత్రి దేవినేని వెల్లడి

నూజివీడు, జనవరి 5: వెంకటాపురం-దాములూరు వద్ద కృష్ణానదిపై అమరావతి బ్యారేజీకి ఈ ఏడాదే శంకుస్థాపన చేస్తామని జలవనరుల మంత్రి దేవినేని ఉమ ప్రకటించారు. శుక్రవారం సాయంత్రం నూజివీడు మండలం సీతారాంపురంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ బ్యారేజీలో నీటినిల్వ సామర్థ్యం 12 నుంచి 14 టీఎంసీల వరకు ఉంటుందని, ప్రస్తుతం ప్రకాశం బ్యారేజీ వద్ద నిల్వ మూడు టీఎంసీలేనని తెలిపారు. నూతన బ్యారేజీ నిర్మించాక కృష్ణా నీరు అమరావతి నగరం చుట్టూ గ్రావిటీ ద్వారా తిరిగి కొండవీటి వాగు ద్వారా ప్రకాశం బ్యారేజీకి చేరుతుందన్నారు. దీనివల్ల అమరావతి నగరానికి జలమార్గం కూడా ఏర్పడుతుందని చెప్పారు. రాష్ట్రానికి వస్తున్న 100 ఐటీ కంపెనీల్లో 60 శాతం విశాఖకు, 25శాతం గన్నవరంలో ఏర్పాటవుతున్నాయన్నారు. అధికారులు చంద్రబాబును స్ఫూర్తిగా తీసుకుని.. కష్టాలను ఎదుర్కొంటూ రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తున్నారని కొనియాడారు. 'నేను, నా అధికారులు తప్పుచేసినా.. 1100కు ఫిర్యాదు వెళ్తే మాపైనా చర్యలు తప్పవు' అని మంత్రి స్పష్టం చేశారు.

ముగిసిన ఓడీఎఫ్ పరిశీలన

▸▸ పది రోజుల్లో సర్టిఫికెట్ ప్రకటించే అవకాశం

విజయవాడ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): రెండు రోజులుగా నగరంలో నిర్వహించిన ఓడీఎఫ్ (బహిరంగ మల, మూత్ర విసర్జన రహిత నగర) పరిశీలన శుక్రవారంతో ముగిసింది. డిసెంబరులో పూర్తయిన ఓడీఎఫ్ సర్టిఫికెట్ కాలపరిమితి కారణంగా రానున్న ఆరు నెలలకు కూడా సర్టిఫికెట్ జారీ చేయడంలో భాగంగా ఈ పరిశీలనలను కార్పొరేషన్ పరిధిలో చేపట్టారు. న్యూఢిల్లీకి చెందిన క్వాలిటీ కంట్రోల్ ఆఫ్ ఇంజనీరింగ్ లక్ష్మణరావు ఆధ్వర్యంలో చేపట్టిన పరిశీలనలో భాగంగా శుక్రవారం నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. మధురానగర్, లూనాసెంటర్, ముత్యాలంపాడు, వించిపేట, మొగల్రాజపురం, కబేళా, భవానీపురం, ఫిటింగల్ పేట తదితర ప్రాంతాల్లో బహిరంగ ప్రదేశాల్లో మల,మూత్ర విసర్జన జరగకుండా తీసుకున్న జాగ్రత్తలు, ప్రజలకు అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత పరిశీలనకు సంబంధించిన సర్టిఫికెట్‌ను క్వాలిటీ కంట్రోల్ ఆఫ్ ఇంజనీరింగ్ క్వాలిటీ రానున్న పదిరోజుల్లో ప్రకటించే అవకాశమున్నట్లుగా చీఫ్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ ఇన్‌చార్జి బాబూ శ్రీనివాసన్ తెలియజేశారు.

నూతన టాయిలెట్ల పరిశీలన

విజయవాడ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛ భారత్ నిధులతో నగరంలో నూతనంగా నిర్మించిన మరుగుదొడ్ల సముదాయాన్ని మేయర్ కోనేరు శ్రీధర్ శుక్రవారం పరిశీలించారు. కొత్త వంతెన పక్కన ఉన్న టాయెలెట్లను పరిశీలించిన ఆయన మరుగుదొడ్ల శుభ్రత, నిర్వహణపై సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అందులో తాళం వేసి ఉన్న టాయిలెట్‌లో పాత సామగ్రి ఉందని చెప్పిన సిబ్బందితో వెంటనే ఆ సామగ్రిని తొలగించి జనాలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. మరుగుదొడ్లు శుభ్రంగా లేకపోయినా.. నిర్వహణ నిమిత్తం సిబ్బంది డబ్బులు డిమాండ్ చేసినా.. వెంటనే ఫిర్యాదు చేయాలని స్థానికులకు ఆయన చెప్పారు.

జన్మభూమి - మన ఊరులో భాగంగా

5 కిలోమీటర్ల పరుగు రేపు

పటమట, జనవరి 5: ఐదవ విడత జన్మభూమి - మన ఊరు కార్యక్రమంలో భాగంగా ఆదివారం అన్ని మండలాల్లో, మున్సిపాలిటీలలో యువజన సర్వీసుల శాఖ, క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో 5 కి.మీ. పరుగు జరుగుతుందని జిల్లా సంక్షేమాధికారి ఆర్.యుగంధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని యువజన సంఘాలు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు. ఈ పరుగులో పాల్గొనే వారికి జన్మభూమి లోగోతో టీ-షర్టులు, టోపీలు ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే విజేతలకు ట్రోఫీ ప్రదానం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆర్.యుగంధర్ కోరారు.


ఇ.ఎస్.ఐ ఆస్పత్రి ముఖ ద్వారం


మూలపడ్డ వాషింగ్ మెషిన్


చెత్త కుప్పలు, పిచ్చి మొక్కలు


శిథిలావస్థలో సిబ్బంది క్వార్టర్స్

జబ్బు ముదిరింది

- ఇ.ఎస్.ఐలో సమస్యల తిష్ఠ
- సిబ్బంది కొరత
- అత్యాధునిక పరికరాల లేమి
- చాలీచాలని నిధులు

ప్రభుత్వాసుపత్రి, జనవరి 5 : గుణదలలోని ఇ.ఎస్.ఐ ఆస్పత్రికి విజయవాడ నుంచే కాక, గుంటూరు, ప్రకాశం, కృష్ణ, పశ్చిమ గోదావరి జిల్లాల కార్మికులకు వైద్యసేవ లందించడంలో ముందు స్థానంలో నిలిచింది. ప్రతి రోజు 300 నుంచి 400 మంది వరకు రోగులు ఈ ఆసుపత్రికి వస్తుంటారు. వీరికి రోగ నిర్ధారణకు సిటిస్కాన్, లేదు ఫిజియోథెరపీ కేంద్రంలేదు. ఆర్థో, గైనిక్, సర్జరీ, పిడియాట్రిక్, ఈఎన్‌టీ, నేత్ర విభాగం, రేడియాలజీ, డెర్మటాలజీ విభాగాలు మాత్రమే ఉన్నాయి. పలు విభాగాలలో పూర్తిస్థాయి విభాగాధిపతులు లేరు. సర్జరీ విభాగంలో పూర్తిస్థాయి శిక్షణ పొందిన నర్సులు నాలుగో తరగతి సిబ్బంది కొరత ఉన్నది. 25 మంది వైద్యులు, నర్సులు 25 మంది, 4వ తరగతి సిబ్బంది 15 మందితో పాటు అవుట్ సోర్సింగ్ నర్సులు 60 మంది పనిచేస్తున్నారు. 110 పడకలకు 80 శాతం రోగులు నిత్యం ఇక్కడ ఇన్‌పేషెంట్‌లుగా సేవలు పొందుతున్నారు. ఓపీ సేవలకు, ఇన్‌పేషెంట్ రోగుల సేవలకు పూర్తిస్థాయి సిబ్బంది లేకపోవడంతో ఉన్నవారిపైనే పని భారం పడుతోంది. ఆస్పత్రికి రావడానికి గతుకుల రోడ్డే గతి. గర్భిణులు ఈ రహదారిపై ఆటోల్లో రావాడానికి నానా అవస్థలు పడుతున్నారు. రోగులు బట్టలు ఉతుక్కోవడానికి వినియోగించే వాషింగ్ మెషిన్ పాడైపోవడంతో మూలపడేశారు. కొత్తది కొన్నా వినియోగంలోకి తీసుకురాలేదు. జనరేటర్‌ను ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ పిచ్చిమొక్కల మధ్య పడేశారు. దాని ఆలనాపాలనా చూసే నాథుడు లేడు. రోగుల అదృష్టం బాగుంటే సరి లేకపోతే అంతే సంగతులు. డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తం. ఎప్పుడూ డ్రెయిన్లు, మరుగుదొడ్లు నిండిపోతూనే ఉంటాయి. రోగం నయం చేసుకోవడానికి వస్తే కొతవి తెచ్చుకోవాల్సి వస్తోందని వ్యాధిపీడితులు వాపోతున్నారు. 3 1/2 లక్షల మంది కార్మికుల కుటుంబాలను సేవలనందించే ఆసుపత్రికి నిధుల కొరత అని తెలుస్తోంది. ముఖ్యంగా రోగులకు ఇవ్వాల్సిన మందులు కూడా లేక పోవడం విచారకరం. కొన్ని మందులు ఇచ్చి మళ్లీ రేపు రండి అంటూ చెప్పడంతో దూర ప్రాంతాల నుంచి వచ్చే రోగులు ఇబ్బందులు పడుతున్నారు.

నగరంలో ఐదు దశాబ్దాల కిందట 30 పడకలతో ఇఎస్ఐ (ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్) ఆసుపత్రిని ఏర్పాటు చేశారు. ఇప్పుడు 110 పడకలకు చేరినా వసతుల కల్పనలో వెనకపడే ఉంది. పడకల సామర్థ్యం పెరిగినా తగిన సిబ్బంది మాత్రం లేరు. సౌకర్యాల పెంపుపై అధికారులు శ్రద్ధ చూపకపోవడంతో కార్మికులు ఆందోళన చెందుతున్నారు. వేలకు వేలు ఖర్చు పెట్టి కార్పొరేట్ ఆస్పత్రులకు వెళ్లలేని వారు అరకొర వసతులున్నా ఈ ఆస్పత్రిలోనే వైద్యం చేయించుకుంటున్నారు.

అధికారుల దృష్టికి తీసుకువెళతాం



సమస్యలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతాం. వారి సహాయంతో ఉన్న సమస్యలను సాధ్యమైనంత త్వరలో పరిష్కరించడానికి కృషి చేస్తాం. రోగులకు మెరుగైన వైద్యం అందించడానికి కృషి చేస్తున్నాం.

జాన్సన్ (ఆస్పత్రి సూపరింటెండెంట్)

శిథిలావస్థలో సిబ్బంది క్వార్టర్లు

ఆసుపత్రి ప్రాంగణంలో 90 మంది వైద్య సిబ్బందికి క్వార్టర్సు నిర్మించారు. ఇవి శిథిలావస్థకు చేరాయి. 90 మంది కుటుంబాలు నివాసం ఉండాల్సి ఉండగా కేవలం 12 మంది సిబ్బంది కుటుం బాలు ఇక్కడ ఉంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికార్లు సమస్యలపై దృష్టి సారించి ఇఎస్ఐ ఆసుపత్రి ప్రతిష్టను పెంచి ప్రతి కార్మికుని కుటుంబానికి వైద్య సేవలు అందించేదిశగా ఉండేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



విద్యుత్ స్తంభానికి అల్లుకుపోయిన కొమ్మలు


అస్తవ్యస్తంగా డ్రెయినేజీ


గతుకుల దారి

పంచాయతీ కార్యదర్శుల పోస్టుల భర్తీకి శ్రీకారం

- పీఆర్ ముఖ్య కార్యదర్శి జవహర్ రెడ్డి



పామర్రు, జనవరి 5 : రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న గ్రామ పంచాయతీ కార్యదర్శుల నియామకానికి శ్రీకారం చుట్టునున్నట్టు రాష్ట్ర పంచాయితీ, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి జవహర్‌రెడ్డి తెలిపారు. స్థానిక ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఖాళీల భర్తీకి ఏపీపీఎస్‌సీ ద్వారా వెయ్యి మందిని తీసుకున్నట్లు తెలిపారు. శిథిలావస్థలో ఉన్న పంచాయతీ భవనాలు దాదాపు 500 మంది వరకు ఉన్నట్లు గుర్తించామని, వీటన్నింటినీ వచ్చే ఏడాది నూతన భవనాలుగా మారుస్తామన్నారు.

కత్తి కడితే కఠిన చర్యలు



- పందెపు రాయుళ్ల ముందస్తు అరెస్టులు
- ఆంధ్రజ్యోతితో ఎస్పీ త్రిపాఠి

మచిలీపట్నం, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) సంప్రదాయ ముసుగులో పశువులు, పక్షులపై క్రూరంగా వ్యవహరిస్తే కఠిన చట్టాలు అమలు చేస్తామని ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి హెచ్చరికలు జారీ చేశారు. సంక్రాంతి సంబరాలను సాకుగా చూపించి సంప్రదాయమంటూ పందెంకోళ్ళకు కత్తులు కట్టి వినోదించడాన్ని క్రూరమైన చర్యగా భావిస్తామని త్రిపాఠి శుక్రవారం ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. కోడి పందెంరాయుళ్లపై క్రూయలిటి ఎగైనెస్ట్ యానిమల్ అండ్ బర్డ్ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని తెలిపారు.. అలాగే జూదాలు నిర్వహించే వారిపై సెక్షన్ 3 అండ్ 4 ఏపీజీయాక్టు ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఈ చట్టాల కింద కేసులు నమోదు చేస్తే జరిమానాతో పాటు జైలు శిక్షలకు బాధ్యులవుతారని పేర్కొన్నారు. కోడి పందేలు పేకాటకు ప్రత్యామ్నాయంగా గ్రామీణ క్రీడలైన చెడుగుడు పోటీలను ప్రోత్సహించాలని సూచించారు. ఈ ఆటల వల్ల యువత దేహదారుఢ్యాన్ని పెంపొందించుకోవడమే కాక వ్యసనాలకు దూరమవుతారని తెలిపారు. కోడి పందేలు, జూదాలను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రచారం మొదలు పెట్టామని ఆయన తెలియజేశారు. దీనిపై గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామనీ, పోస్టర్లు అంటించడం, మైక్ ద్వారా ప్రచారం చేస్తున్నామని ఆయన తెలియజేశారు. ప్రజలు అవగాహన చే సుకుని పో లీసు లకు సహ కరించాలని కోరారు.

పందెం రాయుళ్ల అరెస్టు

కోడి పందెంరాయుళ్లపై ఎస్పీ ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లాలో ఇప్పటికే చర్యలు మొదలయ్యాయి. అరెస్టులు జరుగుతున్నాయి. అనంతరం వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేస్తున్నారు. ఇప్పటి వరకు జిల్లాలో ఈ తరహాలో దాదాపు 200 మందిని అరెస్టు చేసి విడుదల చేశామని ఆయన తెలిపారు.. ఈ ప్రక్రియ ప్రతి రోజు కొనసాగుతోంది. ఫలితంగా సంక్రాంతి పండుగ వచ్చేసరికి పందెపు రాయుళ్ళ మైండ్‌సెట్ మార్చాలనే యోచనతో పోలీసులున్నారని చెప్పారు. ఆ ప్రయత్నాలు ఎంత వరకు సఫలీకృతమవుతాయో చూడాల్సి ఉంది.

సంక్షిప్తం

హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ ప్రాంగణ ఎంపికలు రేపు

మొగల్రాజపురం, జనవరి 5 : హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ ఫైనాన్సియల్ ఎనలిస్టు ఉద్యోగాల కోసం రేపు (ఆదివారం) పీబీ సిద్ధార్థలో ప్రాంగణ ఎంపికలు చేపట్టబోతున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్, కళాశాల శిక్షణ ఉపాధి అధికారి కావూరి శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2016-17 సంవత్సరాలలో బీకాం, బీబీఏ, బీఏ (ఎకనామిక్స్), ఎంకాం, లేదా ఎంబీఏ ఉత్తీర్ణులైన విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. ఉదయం 9 గంటలకు మొదలయ్యే ఎంపికలో పాల్గొనే అభ్యర్థులు తమ బయోడేటా, సర్టిఫికెట్‌లు, ప్రభుత్వం జారీ చేసిన ఎదైనా గుర్తింపు కార్డు, పాసుపోర్టు ఫొటోలు తీసుకు రావాలని వారు కోరారు. వివరాలకు 9849965036లో సంప్రదించ వచ్చని తెలియజేశారు.

పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత తెలుసుకోవాలి

ఇంటర్ విద్యా మండలి డీవైఈవో

మొగల్రాజపురం, జనవరి 5 : ప్రతి విద్యార్థి బాల్య దశ నుంచే పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత తెలుసుకోవాలని ఇంటర్ విద్యా మండలి డీవైఈవో (డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్) కె .వెంకట్రామయ్య తెలిపారు. జన్మభూమి మావూరులో భాగంగా పీబీ సిద్ధార్థ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో శుక్రవారం విద్య-వికాశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ ప్రాంతాలలో బహిరంగ మల విసర్జన చేసే వారికి మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన కల్పించాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యేశ్వరరావు పర్యావరణాన్ని ఎలా కాపాడుకోవాలో వివరించారు. విద్యార్థులకు వ్యాసరచన, వ్యక్తృత్వ పోటీలు నిర్వహించారు.

జడ్పీ ఉద్యోగుల సహకార ఎన్నికలు

రేపే పోలింగ్

మచిలీపట్నం-టౌన్, జనవరి 5 : జడ్పీ ఉద్యోగుల సహకార సంఘ ఎన్నికలకు వాడిగా వేడిగా ప్రచారం జరుగుతోంది. ఈనెల ఏడో తేదీన జరగనున్న ఈ ఎన్నికలకు మాజీ అధ్యక్షుడు కె.వి. రామకృష్ణకు చెందిన ఆర్‌కె ప్యానల్, చలసాని అశోక్ కుమార్‌కు చెందిన ప్యానల్ మధ్య గట్టి జరుగుతోంది. ఇరువర్గాల నాయకులు జోరుగా ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. తొమ్మిది డెరెక్టర్ల పదవులకు 18 మంది పోటీ చేస్తున్నారు. 893 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికల అధికారిగా రిటైర్డు కో ఆపరేటివ్ రిజిస్ట్రారు మూర్తిని నియమించారు. ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ ఎన్నికలు జరుగుతాయి. ఓటర్లు బ్యాలెట్ పేపరులో తొమ్మిది సార్లు స్వస్తిక్ గుర్తును తమకు నచ్చిన అభ్యర్థుల గుర్తులపై ఉంచాలి. తొమ్మిది లోపు స్వస్తిక్ గుర్తులు మార్క్ చేసినా ఓటు చెల్లుతుంది. 9 పైన 10 గుర్తులపై స్వస్తిక్ ముద్ర వేస్తే ఆ ఓటు చెల్లకుండా పోతుంది. ఎన్నికలు ముగిసిన వెంటనే రెండున్నర నుంచి లెక్కింపు కార్యక్రమం ప్రారంభిస్తారు. రాత్రి 7 గంటలలోపు ఫలితాలు వెలువడే అవకాశాలు ఉన్నాయి.

What is myopia?



N. Sunilkumar
Senior Faculty

Sr. Inter PHYSICS

RAY OPTICS

VERY SHORT ANSWER QUESTIONS

1. Define focal length and radius of curvature of a concave lens.

Ans: Focal length of a concave lens is the distance between optical centre and principal focus of the lens.
Radius of curvature of a concave lens is the radius of the sphere from which the lens is cut.

2. What are the laws of reflection through curved mirrors?

Ans: **Laws of reflection:**
1. The angle of reflection is equal to the angle of incidence.
2. The incident ray, reflected ray and the normal to the reflecting surface at the point of incidence lie in the same plane.

3. Define 'power' of a convex lens. What is its unit?

Ans: The power of a convex lens is defined as the tangent of the angle by which a lens converges a beam of light falling at unit distance from the optical centre. It is reciprocal of focal length $P = \frac{1}{f}$
SI unit of power of lens is dioptre (D).

4. What is dispersion? Which composite colour gets relatively more dispersed?

Ans: The phenomenon of splitting of white light into its constituent colours is known as dispersion.
Violet colour is relatively more dispersed.

5. What is myopia? How can it be corrected?

Ans: When the light from a distant object get converged at a point infront of retina then the distant object is not clearly visible. This defect is called myopia or short-sightedness.
Myopia is corrected by using spectacles having divergent lens (concave lens)
(or)
If the image of a distant object is focussed before the retina then it can not be seen clearly. This defect of eye is called myopia.


6. What is hypermetropia? How can it be corrected?

Ans: When the image of near object is formed behind the retina then near objects are not clearly visible. This defect of eye is called hypermetropia. Hypermetropia can be corrected by using spectacles having convergent lens.

SHORT ANSWER QUESTIONS

7. Define critical angle. Explain total internal reflection using a neat diagram.


Ans: The angle of incidence corresponding to an angle of refraction of 90^0 is called critical angle. i.e for a given pair of media.
When light travelling from denser medium towards rarer medium is incident on the interface of two media at an angle greater than critical angle it is totally reflected back into denser medium. This phenomenon is called total internal reflection.




Explanation:
When light ray enters from denser medium to a rarer medium it bends away from normal as shown by the ray AO_1B.
The incident ray AO_1 is partially reflected (O_1C) and partially refracted (O_1B). Here angle of refraction 'r' is greater than angle of incidence (i).
As the angle of incidence increases the angle of refraction also increases and finally bacomes $\frac{\pi}{2}$ as shown for ray AO_3. Here refracted ray AO_3D grazes the interface.
Now, if the angle of incidence is further increased as shown for ray AO_4 the refraction is not possible and the incident ray is totally reflected back into denser medium which is called total internal reflection.

8. With a neat labelled diagram explain the formation of image in a simple microscope.

Ans: A simple microscope is a converging lens of small focal length.
In a simple microscope object is to be kept at a distance less than or equal to focal length of lens and eye is very close to lens. This forms an erect, magnified and virtual image between object and infinity.



When the object is at distance equal to focal length of the lens, the rays from the object after passing through the lens are parallel to each other. Hence image is formed at infinity as shown in figure (a)



When the object is at a distance less than focal length f of the lens, the rays after passing through the lens diverge away. When these diverging rays are produced back they meet between object and infinity i.e. image is formed between object and infinity (generally at near point) as shown in figure (b).


LONG ANSWER QUESTIONS

9. (a) Define snell's law. Using a neat labelled diagram derive an expression for the refractive index of the material of an equilateral prism.
(b) A ray of light, after passing through a medium, meets the surface separating the medium from air at an angle of 45^0 and is just not refracted. What is the refractive index of the medium?

Ans: **Snell's law:** The ratio of sine of angle of incidence (i) to the sine of angle of refraction (r) is a constant. This is called Snell's law.

$\frac{\sin i}{\sin r} = \text{constant}$ or $\frac{\sin i}{\sin r} = \mu_{21}$

Here, n_{21} is refractive index of second medium with respect to first medium which is a constant for a given pair of media and for a given wave length of light.



Expression for refractive index of material of prism:
Consider a triangle prism ABC
Let the angle of incidence and angle of refraction of first face AB are i and r_1
The angle of incidence at second face AC be r_2 and angle of refraction or angle of emergence be e.
Here, The angle between emergent ray RS and direction of incident ray PQ is called angle of deviation δ.
From quadrilateral AQNR
$\angle A + \angle QNR = 180^0$ ...(i) ($\because$ angles at vetices Q and R are right angles)
From triangle QNR, $r_1 + r_2 + \angle QNR = 180^0$ ...(ii)
from Eq. (i) and (ii), $r_1 + r_2 = A$ ...(iii)
As total deviation δ is external angle in triangle QMR
$\delta = (i - r_1) + (e - r_2)$
$\delta = i + e - A$ ...(iv)
From Eq.(iv) it is clear that angle of deviation depends upon angle of incidence.
From the graph between angle of incidence (i) and angle of deviation (δ) as shown in figure except for $i = e$ the ray will have same deviation for two values of i and e
At minimum deviation D_m the refracted ray inside the prism is parallel to base BC.
When $\delta = D_m$ we have $i = e$ and $r_1 = r_2$
$\therefore$ from Eq. (iii) $2r = A$ or $r = \frac{A}{2}$
from Eq. (iv) $D_m = 2i - A$ or $i = \frac{A + D_m}{2}$
The refractive index of prism material with respect to surroundings is

$$\mu_{21} = \frac{\mu_2}{\mu_1} = \frac{\sin i}{\sin r} = \frac{\sin\left(\frac{A+D_m}{2}\right)}{\sin\left(\frac{A}{2}\right)}$$

$$\therefore \mu_{21} = \frac{\sin\left(\frac{A+D_m}{2}\right)}{\sin\left(\frac{A}{2}\right)}$$


(b) Angle of incidence $i = 45^0$
angle of refraction $r = 90^0$
refractive index $n = ?$
As the ray of light is travelling from denser towards rarer (air) medium

$$\mu = \frac{\sin r}{\sin i} = \frac{\sin 90^0}{\sin 45^0} = \frac{1}{\left(\frac{1}{\sqrt{2}}\right)} = \sqrt{2} = 1.414$$

10. (a) Using a neat labelled diagram derive the mirror equation. Define linear magnification.
(b) An object is placd at 5cm from a convex lens of focal length 15cm. What is the position and nature of the image?

Ans. Mirror equation is the relation between object distance (u) image distance (v) and focal length (f)

$$\frac{1}{v} + \frac{1}{u} = \frac{1}{f}$$



Derivation: Consider a concave mirror MPN of focal length f
Let an object AB is kept on the principal axis at a distance 'u' from the pole 'P' of the mirror. Consider three rays from A as shown in figure.
The ray AM parallel to principal axis after reflection passes through focus F.
The ray ACN passing through centre of curvature retraces its path after reflection.
The ray AP incident at pole 'P' is reflected back following the laws of reflection.
Now the point A' where all these rays meet is in the image of point 'A'. In the same way the image of point B is at B'.
Here for the object AB image $A'B'$ is formed at a distance v from the pole.
For paraxial rays MP is almost a straight line perpendicular to CP.
From similar triangles $A'B'F$ and MPF

$\frac{B'A'}{PM} = \frac{B'F}{FP}$ or $\frac{B'A'}{BA} = \frac{B'F}{FP}$ $(\because PM = AB)$ ...(i)

Also as $\angle APB = \angle A'PB'$ the triangles $A'B'P$ and ABP are also similar.

$\therefore \frac{B'A'}{BA} = \frac{B'P}{BP}$ ....(ii)

From Eq.(i) and (ii)

$\frac{B'F}{FP} = \frac{B'P}{BP}$ ....(iii)

But $B'F = B'P - FP$

$\therefore$ Eq. (iii) becomes. $\frac{B'P - FP}{FP} = \frac{B'P}{BP}$

Now taking the cartesian sign convention
$B'P = -v, FP = -f$ and $BP = -u$

$\frac{-v-(-f)}{-f} = \frac{-v}{-u}$ or $\frac{v}{f} - 1 = \frac{v}{u}$

$\frac{v}{f} = 1 + \frac{v}{u}$ $\therefore \frac{1}{f} = \frac{1}{v} + \frac{1}{u}$

This relation is mirror equation.
Linear magnification: Linear magnification is defined as the ratio of height of the image to height of the object.

$m = \frac{h'}{h} = -\frac{v}{u}$

(b) Object distance $u = -5cm$
focal length $f = 15cm$
image distance $v = ?$
from lens formula, $\frac{1}{v} - \frac{1}{u} = \frac{1}{f}$

$\frac{1}{v} + \frac{1}{5} = \frac{1}{15}$

$\frac{1}{v} = \frac{1}{15} - \frac{1}{5} = \frac{1-3}{15} = \frac{-2}{15}$ $\therefore v = -7.5cm$

Image is virtual.

సామవేదంలో 'సామ' అనే పదానికి సరైన అర్థం?

పోటీ పరీక్షల ప్రత్యేకం

ఇండియన్ హిస్టరీ

ప్రాచీన భారతదేశ చరిత్ర

1. ఆర్యులు భారతదేశంలో స్థిరపడిన సంవత్సరం?
ఎ) క్రీ.పూ.2000 బి) క్రీ.పూ.1750
సి) క్రీ.పూ.1500 డి) క్రీ.పూ.1000

2. ఆర్యులు భారతదేశంలో నివసించిన తొలి ప్రాంతానికి గల పేరు?
ఎ) గంగా యమున అంతర్వేది బి) ఎగువ సింధు
సి) హిమాలయాలు డి) సప్తసింధు

3. ఆర్యులు స్థానికంగా నివాసం ఏర్పర్చుకొన్న సింధు ప్రజలను ఏ పేరుతో వ్యవహరించేవారు?
ఎ) ద్రవిడులు బి) దస్యులు
సి) పాణీలు డి) దేశీయులు

4. ఆర్యులు ఆగమనం, వారి స్వస్థలాలకు సంబంధించి, రచయితల అభిప్రాయంలో సరైనది?
ఎ) ఆర్యులు జన్మస్థలం యురేషియా - మాక్స్‌ముల్లర్
బి) ఆర్యుల తొలి నివాసం పర్షియా - రోడ్స్
సి) ఆర్యులు టిబెట్ ప్రాంతవాసులు - దయానంద సరస్వతి
డి) పైవన్నీ

5. ఆర్యులు ఆర్కిటిక్ ప్రాంతం నుంచి వలసవచ్చారని పేర్కొంటూ 'ద ఆర్కిటిక్ హోమ్ ఆఫ్ ఆర్యన్స్' గ్రంథాన్ని రచించింది?
ఎ) లాసెన్ బి) బాలగంగాధర్ తిలక్
సి) రాజారామ్మోహన్‌రాయ్ డి) ఎవరూ కాదు

6. ఆర్యుల గురించి, వారి ఇష్ట దైవాల గురించి తెలిపే భోగజ్‌కోయి శాసనాన్ని ఎక్కడ కనుగొన్నారు?
ఎ) టర్కీ బి) ఇరాన్ సి) ఇండోనేషియా డి) చైనా

7. ఆర్య సంస్కృతికి ప్రతీకమైన వేదాలను 'అపౌరుషేయాలు' అనడానికి కారణం?
ఎ) ప్రపంచంలో తొలి మత గ్రంథాలు కావడం
బి) వీటిని మానవులు సృష్టించలేదు
సి) ప్రాచీన కాలానికి చెంది ఉండటం డి) పైవన్నీ

8. కర్మ, భక్తి, యోగ, జ్ఞాన మార్గాలను గురించిన చర్చలు ఉన్న వేద భాగం?
ఎ) అరణ్యకాలు బి) బ్రాహ్మణాలు
సి) ఉపనిషత్తులు డి) ఏవీకావు

9. భారత ఆధ్యాత్మిక చింతనకు మూలాధారాలు?
ఎ) ఉపనిషత్తులు బి) అరణ్యకాలు
సి) ఉపవేదాలు డి) బ్రాహ్మణాలు

10. ప్రపంచంలో అతి ప్రాచీన గ్రంథం?
ఎ) రుగ్వేదం బి) జెండ్ అవెస్తా
సి) ఓల్డ్ టెస్ట్‌మెంట్ డి) పంచ్‌జంగ్

11. రుగ్వేదానికి సంబంధించి కింది వాటిలో వాస్తవాన్ని గుర్తించండి?
ఎ) రుగ్వేదంలో మండలాలు 10
బి) రుగ్వేదంలో శ్లోకాలు 1028
సి) రుగ్వేదంలో 1028 సార్లు ప్రయోగించిన పదం 'ఓం'
డి) పైవన్నీ

12. పురుష సూక్తంలో చాతుర్వర్ణ వ్యవస్థను ప్రస్తావించిన వేదం?
ఎ) రుగ్వేదం బి) సామవేదం
సి) యజుర్వేదం డి) అధర్వణవేదం

13. రుగ్వేదంలో ప్రస్తావించిన జంతువు, ముఖ్యనదిని పేర్కొనండి?
ఎ) ఆవు - గంగానది బి) ఏనుగు - సింధునది
సి) పులి - గంగానది డి) సింహం - సరస్వతి

14. ఆంధ్రుల ప్రస్తావన ఉన్న ఐతరేయ బ్రాహ్మణం ఏ వేదంలో ఉంది?
ఎ) రుగ్వేదం బి) సామవేదం
సి) యజుర్వేదం డి) అధర్వణవేదం

15. సామవేదంలో 'సామ' అనే పదానికి సరైన అర్థం?
ఎ) సంగీతం బి) మధురం సి) గీతం డి) శ్రావ్యం

16. బ్రాహ్మణాల్లో పెద్దదైన శతపథ బ్రాహ్మణం ఏ వేదంలో ఉంది?
ఎ) రుగ్వేదం బి) యజుర్వేదం
సి) సామవేదం డి) అధర్వణవేదం

17. 'సత్యమేవ జయతే' అనే వాక్యం ఉన్న మండోక ఉపనిషత్తు ఏ వేదంలో ఉంది?
ఎ) రుగ్వేదం బి) సామవేదం
సి) యజుర్వేదం డి) అధర్వణవేదం

18. కింది వాటిలో అధర్వణవేదానికి సంబంధించి వాస్తవం ఏది?
ఎ) ఆయుర్వేద వైద్యానికి నిలయం
బి) మంత్రాలు, వశీకరణ శక్తులకు నిలయం
సి) గణిత శాస్త్రానికి నిలయం డి) పైవన్నీ

19. కింది వాటిలో వేదాంగాలు, వాటి అంశాల సరిజత క్రమం.

1. కల్ప	ఎ. సక్రమ ఉచ్ఛారణ
2. శిక్ష	బి. సూత్రాలు
3. నిరుక్త	సి. స్వర ఉచ్ఛారణ
4. చందస్సు	డి. భాషోత్తత్తి
5. జ్యోతిష్యం	ఇ. భవిష్యత్ తరం

ఎ) ఎ, బి, సి, డి, ఇ బి) ఇ, డి, సి, బి, ఎ
సి) బి, ఎ, డి, సి, ఇ డి) ఎ, డి, సి, ఇ, బి

20. కింది వాటిలో ప్రాచీన కాలం నాటి నదులను నూతన పేర్లతో జతపరచండి.
ఎ) అస్కిణి - చీనాబ్ బి) సురౌపి - సరస్వతి
సి) సుతుద్రి - సట్లెజ్ డి) పైవన్నీ

21. ఆర్యుల రాజ్యాలకు గల పేరు?
ఎ) నగర రాజ్యాలు బి) తెగల రాజ్యాలు
సి) ఉన్నత రాజ్యాలు డి) వలస రాజ్యాలు

22. ఆర్య తెగల మధ్య జరిగిన చారిత్రక యుద్ధం?
ఎ) దశరాజగణ యుద్ధం బి) తెగ రాజుల యుద్ధం
సి) కురుక్షేత్ర యుద్ధం డి) ఏదీకాదు

23. దశరాజగణ యుద్ధంలో విజయం సాధించిన భరత తెగ పాలకుడు?
ఎ) సుధాముడు బి) శత్రుఘ్నుడు సి) తక్షుడు
డి) భరతుడు

24. ఆర్యుల పరిపాలనలో వివిధ స్థాయిలను తెలిపే పాలన క్రమం.
ఎ) గ్రామ - విష్ - కుల - జన
బి) కుల - గ్రామ - విస్ - జన
సి) జన - కుల - విష్ - గ్రామ
డి) విస్ - గ్రామ - కుల - జన

25. ఆర్యుల కాలంలో సభ, సమితుల కర్తవ్యం?
ఎ) పన్నుల వసూళ్లు బి) సలహా సంస్థలు
సి) శాసన సంస్థలు
డి) గ్రామ పాలన సంస్థలు

26. రుగ్వేదం కాలంలో అత్యంత ప్రాముఖ్యం పొందిన ప్రభుత్వ ఉద్యోగి?
ఎ) సేనాని బి) యువరాజు
సి) పురోహితుడు డి) గ్రామణి

27. ఆర్యుల కాలంలో ప్రజాస్వామ్య విధానానికి నిదర్శనంగా నిలిచే లక్షణం?
ఎ) గ్రామ పాలన బి) రాజును ఎన్నుకోవడం
సి) స్త్రీలకు ఉన్నత అవకాశాలు ఇవ్వడం
డి) కుల వ్యవస్థ లేకపోవడం

28. తెగలోని ప్రజలందరికీ సభ్యత్వం కలిగి, రాజన్‌ను ఎన్నుకొనే సంస్థ?
ఎ) సభ బి) సమితి
సి) విధాత డి) గణ

29. రుగ్వేద ఆర్యుల ప్రధాన వృత్తి?
ఎ) వడ్రంగం బి) వ్యవసాయం
సి) పశుపోషణ డి) వాణిజ్యం

30. పశువుల మందల కోసం ఆర్య తెగల మధ్య జరిగే యుద్ధాలు?
ఎ) పాణీలు బి) గోవిష్టులు సి) గవిష్టి డి) గణాలు

31. ఆర్యులకాలంలో పరిపాలన అధికారులు, విధులకు సంబంధించి సరైనది?
ఎ) గూఢచారి - స్పాస బి) రక్షక భటుడు - జీవగృభ
సి) పచ్చిక మైదానాల పర్యవేక్షకుడు - వ్రజపతి
డి) పైవన్నీ

32. ఆర్యుల కాలంలో సోమ, సుర అనేవి?
ఎ) గ్రామసభలు బి) రెవెన్యూ డివిజన్లు
సి) మత్తు పానీయాలు డి) న్యాయస్థానాలు

33. రుగ్వేద ప్రజలు తమ రక్షణ కోసం రాజుకు చెల్లించే పన్ను?
ఎ) బలి బి) భాగ సి) సుల్క డి) పైవన్నీ

34. రుగ్వేద కాల యుద్ధాల్లో తరచూ వాడే పదం 'పురచరిస్ను' అంటే?
ఎ) పదాతి దళాలు బి) రథాల వరుసలు
సి) అశ్విక దళాలు డి) కదిలే కోటలు

35. ఆర్యుల కాలంలో విశ్వపర, లోపాముద్ర, గార్గి, ఘోష్ అనేవారు?
ఎ) వేద పండితులు బి) మహిళా విద్వాంసులు
సి) మహిళా పాలకులు డి) రాజు బంధువులు

36. ఆర్యులు ఎక్కువగా ధరించే వస్త్రాలు?
ఎ) పట్టు వస్త్రాలు బి) నూలు వస్త్రాలు
సి) ఉన్ని వస్త్రాలు డి) పైవన్నీ

37. ఆర్యుల ఆభరణంగా, ప్రామాణిక ద్రవ్యంగా చెలామణి అయినది?
ఎ) నిష్కం బి) శతమానం సి) కర్షాపణం డి) సువర్ణం

38. ఆర్యులు గుర్రాలను ఎక్కువగా ఏ కార్యక్రమాలకు ఉపయోగించారు?
ఎ) వ్యవసాయం బి) యుద్ధాలు
సి) రథ పందేలు డి) రవాణా

39. ఆర్యులకు సంబంధించి వస, అభివసు, నివి అనేవి దేనికి సంబంధించినవి?
ఎ) వస్త్రాలు బి) ఆహార పదార్థాలు
సి) పన్నులు డి) నాణేలు

40. ఆర్యుల ప్రధాన ఆరాధ్య దైవం?
ఎ) ఇంద్రుడు బి) బ్రహ్మ
సి) మహేశ్వరుడు డి) శ్రీరాముడు

41. రుగ్వేద ఆర్యులు ఇంద్రుడిని ఏ పేరుతో పూజించేవారు?
ఎ) విజయుడు బి) పురంధరుడు
సి) వజ్రాయుధుడు డి) సురరాజు

42. సర్వాంతర్యామిగా, నీతి పాలకుడిగా ఆర్యులు ఏ దేవుడ్ని ఆరాధించారు?
ఎ) ఇంద్రుడు బి) వరుణుడు
సి) ఆశ్వని దేవతలు డి) అగ్ని

43. ఆర్యులు మధ్యవర్తి, పథకృతి అనే పేర్లతో ఆరాధించే దైవం?
ఎ) ఇంద్రుడు బి) వరుణుడు సి) అగ్ని డి) సోముడు

44. నార్ఢిక్ జాతికి చెందిన ఆర్యులు అనుసరించిన మతాన్ని 'హెనోథియిజం' అంటారు. దాని అర్థం?
ఎ) ప్రకృతి ఆరాధన బి) దేవుడు సర్వాంతర్యామి
సి) అన్ని మతాలు ఒక్కటే
సి) దేవుడు ఒక్కడే, రూపాలు వేరు

45. రాజకీయ అంశాల్లో రుగ్వేద, మలివేద కాలాల మధ్య తేడాల్లో సరైనది.
ఎ) రాజన్ విరాట్, సామ్రాట్ బిరుదులు ధరించారు
బి) సభ, సమితులు ప్రాధాన్యం కోల్పోయాయి
సి) మహిళల స్వేచ్ఛ అడుగంటింది డి) పైవన్నీ

46. పురోహితుడికి వధువును కానుకగా ఇవ్వడాన్ని ఏ వివాహంగా పరిగణిస్తారు?
ఎ) ఆర్ష వివాహం
బి) దైవ వివాహం
సి) బ్రహ్మ వివాహం
డి) ప్రజాపత్య వివాహం


ఎస్.రాజా చక్రధర్
సీనియర్ ఫ్యాకల్టీ

47. వరకట్నం, కన్యాశుల్కం లేకుండా జరిగే వివాహాలను ఆర్యుల కాలంలో ఏమని పిలిచారు?
ఎ) ఆర్ష వివాహం
బి) అసుర వివాహం
సి) ప్రజాపత్య వివాహం
డి) బ్రహ్మ వివాహం

48. భారతదేశంలో క్రీ.పూ. 1000లో ఇనుమును కనుగొన్న ప్రాంతం?
ఎ) గాంధార బి) తక్షశిల సి) వారణాసి డి) గిరివ్రజం

49. మలివేద కాలంలో విధులు నిర్వహించే ఉద్యోగుల్లో సరైనది.
ఎ) సంగ్రాహిత - కోశాధికారి
బి) బాగదఘ - పన్నుల వసూళ్లు
సి) అక్షవహ - జూదగృహ పర్యవేక్షణ డి) పైవన్నీ

50. భారతీయ సంస్కృతిని ప్రతిబింబించే గ్రంథాలు వాటి సంఖ్యను తెలిపే సరైన క్రమం?
ఎ) వేదాలు 4, ఉపవేదాలు 4, ఉపనిషత్తులు 108, పురాణాలు 18
బి) వేదాలు 4, ఉపవేదాలు 5, ఉపనిషత్తులు 100, పురాణాలు 3
సి) వేదాలు 4, ఉపవేదాలు 4, ఉపనిషత్తులు 100, పురాణాలు 21
డి) వేదాలు 4, ఉపవేదాలు 6, ఉపనిషత్తులు 108, పురాణాలు 18

51. పంచమవేదం, జయసంహితగా పేరుపొందిన భారత ఇతిహాస గ్రంథం?
ఎ) రామాయణం బి) మహాభారతం
సి) భాగవతం డి) ఏదీకాదు

52. కురుక్షేత్రంలో కౌరవ పాండవుల మధ్య చారిత్రక యుద్ధం జరిగిన సంవత్సరం?
ఎ) క్రీ.పూ.800 బి) క్రీ.పూ.750
సి) క్రీ.పూ.700 డి) క్రీ.పూ.620

సమాధానాలు

1) సి	12) ఎ	23) ఎ	34) డి	45) డి
2) డి	13) డి	24) బి	35) బి	46) బి
3) బి	14) ఎ	25) సి	36) సి	47) సి
4) డి	15) డి	26) సి	37) ఎ	48) ఎ
5) బి	16) బి	27) బి	38) ఎ	49) డి
6) బి	17) డి	28) బి	39) ఎ	50) ఎ
7) బి	18) డి	29) సి	40) ఎ	51) బి
8) సి	19) సి	30) సి	41) బి	52) బి
9) ఎ	20) డి	31) డి	42) బి	
10) ఎ	21) బి	32) సి	43) సి	
11) డి	22) ఎ	33) ఎ	44) డి	

అడ్మిషన్స్

ఏపీ ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశాలు

ఆంధ్రప్రదేశ్‌లోని 164 ఆదర్శ పాఠశాలల్లో 2018-19 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశానికి రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ దరఖాస్తులు కోరుతోంది.

అర్హత: సంబంధిత జిల్లాలో ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2017-18 విద్యా సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు అర్హులు. ఆయా పాఠశాలల్లో 2016-17, 2017-18 సంవత్సరాల్లో నిరవధికంగా చదివి ఉండాలి.

వయసు: 01-09-2016 నుంచి 31-08-2008 మధ్య జన్మించివారై ఉండాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా

ప్రవేశ పరీక్ష తేదీ: 2018 ఏప్రిల్ 8

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా

దరఖాస్తు ప్రారంభం: 2018 జనవరి 16

చివరి తేదీ: 2018 ఫిబ్రవరి 16

వెబ్‌సైట్: http://cse.ap.gov.in/DSE/

మ్యాట్ - ఫిబ్రవరి 2018

దేశవ్యాప్తంగా ఉన్న వివిధ మేనేజ్‌మెంట్ సంస్థలోని ఎంబిఏ, పిజిడిఎం కోర్సుల్లో ప్రవేశానికి ఆలిండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్(ఎఐఎంఏ) దరఖాస్తులు కోరుతోంది.

అర్హత: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత. డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు కూడా అర్హులే.

ఎంపిక: మేనేజ్‌మెంట్ ఆప్టిట్యూడ్ టెస్ట్(మ్యాట్) ద్వారా

ప్రవేశ పరీక్ష తేదీ: 2018 ఫిబ్రవరి 4 (పేపర్ బేస్డ్ టెస్ట్), 2018 ఫిబ్రవరి 10 (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్)

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్

చివరి తేదీ: 2018 జనవరి 26

వెబ్‌సైట్: http://apps.aima.in/matfeb18/

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 6,8,9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఆరోగ్యం మెరుగవుతుంది. ఆస్పత్రులు, ఫార్మా, రెస్టారెంట్లు, రిక్రియేషన్ రంగాల వారు పై అధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి ప్రోత్సాహకరం. విందు, వినోదాల్లో ఉల్లాసంగా పాల్గొంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): పొదుపు పథకాలు లాభిస్తాయి. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతములకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. బంధుమిత్రులతో సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు.

మిథునరాశి: (మే21-జూన్21): సమీక్షలకు అనుకూలం. గృహోపకరణాల కోసం అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల సహకారం లభిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకర సమయం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): వేడుకల్లో పాల్గొంటారు. శుభవార్త అందుకుంటారు. బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. జన సంబంధాలు విస్తరిస్తాయి. స్టేషనరీ, ప్రింటింగ్, కమ్యూనికేషన్ల రంగాల వారికి శుభప్రదం. ప్రియతములతో ఉల్లాసంగా గడుపుతారు.

సింహరాశి: (జూలై24-ఆగస్టు23): అదనపు ఆదాయం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అనుకూలం. సహోద్యోగుల ఆర్థిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, చిట్‌ఫండ్‌లలో పనిచేసే వారికి ప్రోత్సాహకరం.

కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): సంతతి విషయాల్లో శుభప్రదం. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. చిట్‌ఫండ్‌లు, పొదుపు పథకాలు లాభిస్తాయి. చిన్నారుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు. దూరంలోఉన్న ప్రియతములు ఇల్లు చేరుతారు. వేడుకలు, బృంద కార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తారు. రాజకీయ, సినీ రంగాల వారు కీలక పదవులు అందుకుంటారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): కొత్త స్నేహాలు చిగురిస్తాయి బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రముఖుల్ని కలుసుకుంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. లక్ష్యం నెరవేరుతుంది. ప్రమోషన్లకు అనుకూలం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ప్రత్యర్థులపై విజయం సాధిస్తారు. కొత్త వ్యూహాలు అమలు చేసి సత్ఫలితాలు సాధిస్తారు. న్యాయ, బోధన, రవాణా రంగాల వారికి అనుకూలం. నూతన ప్రాజెక్టులను విజయవంతంగా చేపడతారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సంస్మరణలు, ఆధ్యాత్మిక సమావేశాల్లో పాల్గొంటారు. పూర్వ మిత్రులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. యోగ, ధ్యానాలపై దృష్టి పెడతారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): బృంద కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

సిటీ డైరీ 2018

కీర్తనలు
విషయం: పంచరత్న కీర్తనలు
సమయం: ఉదయం 9 గంటలకు
వేదిక: సంగీత కళాశాల

సందర్శన
విషయం: వీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి సందర్శన
సమయం: ఉదయం 10 గంటలకు
వేదిక: దుర్గగుడి ఘాట్ రోడ్డు

సమావేశం
విషయం: దళిత హక్కుల పోరాట సమితి సమావేశం
సమయం: ఉదయం 10 గంటలకు
వేదిక: ప్రెస్‌క్లబ్

ప్రదర్శన
విషయం: ఛాంపియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు కోసం పల్లవి ప్రదర్శన
సమయం: ఉదయం 11 గంటలకు
వేదిక: ప్రెస్‌క్లబ్

ప్రారంభం
విషయం: ఇంటర్నేషనల్ ట్రాక్‌పోస్ట్ ప్రారంభం
సమయం: ఉదయం 11 గంటలకు
వేదిక: హెడ్ పోస్టాఫీసు, వన్‌టౌన్

అవగాహన
విషయం: ఫోల్డర్, నెక్ ప్రాబ్లమ్స్‌పై అవగాహన
సమయం:మధ్యాహ్నం 12 గంటలకు
వేదిక: వాసవ్య నర్సింగ్ హోమ్

ఆత్మీయ కలయిక
విషయం: ఆత్మీయ కలయిక
సమయం: మధ్యాహ్నం 3 గంటలకు
వేదిక : సిద్ధార్థ ఆడిటోరియం

విభావరి
విషయం: ప్రమోద ఆర్ట్ భక్తి సంగీత విభావరి
సమయం: సాయంత్రం 6 గంటలకు
వేదిక: ప్రెస్‌క్లబ్

జన్మభూమి
విషయం:జన్మభూమి
సమయం: ఉదయం 9 గంటలకు
వేదిక: 43వ డివిజన్, టీవీఆర్ ఎంపీఎల్ స్కూల్, దుర్గాపురం
సమయం: ఉదయం 9 గంటలకు
వేదిక: 2వ డివిజన్, పటమట ఓంకారం కమ్యూనిటీ హాలు, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ
సమయం: ఉదయం 10 గంటలకు
వేదిక: 32వ డివిజన్, చిట్టినగర్, ఈద్గా మహల్ రోడ్డు
సమయం: ఉదయం 11 గంటలకు
వేదిక: పన్‌ప్రైమ్స్ వద్ద, పటమట
సమయం:మధ్యాహ్నం 12 గంటలకు
వేదిక: 34వ డివిజన్, తేలప్రోలురాజా హైస్కూల్
సమయం: సాయంత్రం 4 గంటలకు
వేదిక: 20వ డివిజన్, అబ్దుల్ కలాం మున్సిపల్ ఉర్దూ స్కూల్



యువర్ ఫెస్ట్ ప్రారంభ సభలో మాట్లాడుతున్న వైస్ చాన్సలర్ కుమార్

పారిశ్రామికవేత్తలు కావడమే లక్ష్యం కావాలి

»ఇంజినీరింగ్ విద్యార్థులకు జేఎన్టీయూకే వీసీ ప్రొఫెసర్ కుమార్ సూచన

తేలప్రోలు(ఉంగుటూరు) జనవరి 5: పారిశ్రామికవేత్తలు కావడమే ఇంజినీరింగ్ విద్యార్థుల లక్ష్యం కావాలని కాకినాడ జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ వీఎస్సెస్ కుమార్ సూచించారు. తేలప్రోలు ఉషారామ ఇంజినీరింగ్ కళాశాలలో యువర్ ఫెస్ట్- 2018ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ ఇంజినీరింగ్ పూర్తి చేసే నాటికే విద్యార్థులందరికీ ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో జేఎన్టీయూ కాకినాడ పరిధిలోని ఇంజినీరింగ్ కళాశాలల్లో వివిధ పథకాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. విద్యాబోధనలో ఉన్నత ప్రమాణాలందుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్న ఉషారామ కళాశాల యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. గౌరవ అతిథిగా విచ్చేసిన రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చీఫ్ అడ్వయిజర్ డాక్టర్ పి.త్రిమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు మంచి సాంకేతిక నిపుణులే కాకా, మంచి వ్యక్తులుగా ఎదగాలని సూచించారు. యువజనోత్సవాల్లో భాగంగా కళాశాలలో కొత్తగా నిర్మించిన 100అడుగుల ఎత్తైన స్తంభంపై జాతీయ జెండా ఆవిష్కరించారు. కళాశాల ఛైర్మన్ సుంకర రాంబ్రహ్మం, సెక్రటరీ సుంకర అనిల్, జాయింట్ సెక్రటరీ అజయ్, వైస్ ప్రెసిడెంట్ లంకా అరుణ్, డైరెక్టర్ కె. రాజశేఖరరావు, ప్రిన్సిపాల్ జీవీకేఎస్‌వీ ప్రసాద్, యువర్ ఫెస్ట్ కన్వీనర్ వై. వరప్రసాద్ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.

20 నుంచి స్వర్ణభారత్ ట్రస్ట్‌లో ఉచిత కంప్యూటర్ శిక్షణ

ఆత్కూరు(ఉంగుటూరు) జనవరి 5: ఆత్కూరు స్వర్ణభారత్ ట్రస్ట్‌లో ఈనెల 20 నుంచి ఉచిత కంప్యూటర్(జీఐఎస్) శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు మేనేజింగ్ ట్రస్టీ దీపావెంకట్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సైంట్ టెక్నాలజీస్ హైదరాబాదు వారి సాంకేతిక సహకారంతో ట్రస్ట్ ఆవరణలోని అతుల్ నిస్సార్ కంప్యూటర్ సెంటర్‌లో గ్లోబల్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ కోర్సులో మూడు నెలలు ఉచితంగా శిక్షణ ఇచ్చేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. 2016, 2017 సంవత్సరాలలో ఏదైనా డిగ్రీ, డిప్లొమా కోర్సులో పాస్ అయిన యువతీ యువకులు అర్హులన్నారు. శిక్షణా కాలంలో సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్, ఆటోకాడ్ డ్రాయింగ్స్, ఎడిటింగ్ స్కిల్స్ వంటి సమగ్ర శిక్షణ ఇస్తారన్నారు. శిక్షణ అనంతరం సైంట్ టెక్నాలజీస్ వారు అర్హతను బట్టి వారి సంస్థలో ఉద్యోగాలు ఇస్తారని చెప్పారు. ఆసక్తి గలవారు తమ విద్యార్హత ధ్రువీకరణ పత్రాలతో పాటు పూర్తి బయోడేటాతో నేరుగా స్వర్ణభారత్ ట్రస్ట్‌లో గాని పోస్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. వివరాలకు 9441165290 నంబరులో సంప్రదించాలని ఆయన కోరారు.

సినిమా గైడ్

అలంకార్	అమెజాన్ అడ్వెంచర్
అన్నపూర్ణ	హలో
అప్సర	ఎంసీఏ
శ్రీదుర్గాకళామందిర్	తల్లిదండ్రులు
జయరామ్	ప్రాజెక్ట్ జడ్
కళ్యాణచక్రవర్తి	రాజా ది గ్రేట్
కపర్ధి	పిదా
నవరంగ్	ఇన్సిడియస్
నీలిమ	2 కంట్రీస్
రాజ్	ఎంసీఏ
రామ్‌గోపాల్	అమెజాన్ అడ్వెంచర్
రాజకుమారి	ఎంసీఏ
రామవేంద్ర	ఎంసీఏ
స్వర్ణప్యాలెస్	2 కంట్రీస్
శకుంతల	సారధి
శైలజ	జుమాంజి
శ్రీనివాసమహల్	2 కంట్రీస్
స్వాతి	ఒక్క క్షణం
సౌమ్య	సారధి
వెంకటేశ్వరప్యాలెస్	ఖాకీ
వెంకటస్వర్ణ ప్యాలెస్	ఒక్కక్షణం
యువరాజ్	జుమాంజి/ఇన్సిడియస్

పాయకాపురం

రవీంద్ర సినిమాస్	ఎంసీఏ/హలో/అమెజాన్ అడ్వెంచర్

స్వర్ణలక్ష్మి	ఒక్కక్షణం
శ్రీవెంకటేశ్వరడీలక్స్	2 కంట్రీస్

పటమట

దుర్గామహల్	గృహం
రామకృష్ణ	ది లాస్ట్ హర్రర్
వినాయక్	ఎంసీఏ
విజయలక్ష్మి (కానూరు)	ఎంసీఏ

పోరంకి

బాలాజీ సినీవిల్లా	హలో
వెంకటకృష్ణ	ఎంసీఏ
శ్రీనివాస	2 కంట్రీస్

కంకిపాడు

శ్రీవిజయలక్ష్మి	ఎంసీఏ
శ్రీచంద్ర	ఇది నా ప్రేమకథ
శ్రీరామచంద్ర	దేవిశ్రీ ప్రసాద్

గన్నవరం

శాంతి	ఒక్క క్షణం
శ్రీవెంకటేశ్వర	2 కంట్రీస్

ఇబ్రహీంపట్నం

బాలాజీ	ఒక్క క్షణం
శ్రీ స్వర్ణ సినీమ్యాక్స్	2 కంట్రీస్/ఇన్సిడియస్
శివకృష్ణ(కొండపల్లి)	ఎంసీఏ

ఊర్వశి ఐనాక్స్: ఇన్సిడియస్, ఒక్కక్షణం, హలో, ఎంసీఏ
మిరజ్ సినిమాస్: అమెజాన్ అడ్వెంచర్, ఒక్కక్షణం, జుమాంజి, ఎంసీఏ, హలో, ఇన్సిడియస్
పై స్క్రీన్స్: అమెజాన్ అడ్వెంచర్, హలో, 2 కంట్రీస్, ఎంసీఏ, ఒక్కక్షణం
పీవీఆర్ సినిమాస్: ఎంసీఏ, ఒక్కక్షణం, జుమాంజి, హలో, అమెజాన్ అడ్వెంచర్, ఇన్సిడియస్, టైగర్ జిందాహై
క్యాపిటల్ సినిమాస్: జుమాంజి, ఇన్సిడియస్, ఒక్కక్షణం, హలో, ఎంసీఏ, మళ్లీ రావా, అమెజాన్ అడ్వెంచర్, టైగర్ జిందాహై, ప్రాజెక్ట్-జడ్, ఖోఖో, పిచ్ పర్‌ఫెక్ట్
ఎల్‌ఈపీఎల్ ఐనాక్స్: ఒక్కక్షణం, ఇన్సిడియస్, ఎంసీఏ, జుమాంజి, టైగర్ జిందాహై, హలో, అమెజాన్ అడ్వెంచర్

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూపాయల్లో)	
బ్రాయిలర్ బర్డ్	88, 95, 105
చికెన్ విత్ స్కిన్	170
చికెన్ స్కిన్‌లెస్	180

వెన్‌కాబ్ (రూపాయల్లో)	
ఫారం ధర	86
రిటైల్ ధర	108
చికెన్ విత్ స్కిన్	157
చికెన్‌స్కిన్‌లెస్	178

నెక్ కోడిగుడ్ల ధర

విజయవాడ జోన్ రైతు ధర
రూ. 3.93

బులియన్

బిస్కెట్ (100 గ్రా)	రూ.3,04,000
బిస్కెట్ బంగారం	
22 క్యారెట్లు (10గ్రా)	రూ.28,300
వెండి (కిలో)	రూ.40,200
వెండి (10 గ్రా)	రూ.402

నందిని అకాడమీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు రేపు


పోస్టర్ విడుదల చేస్తున్న నందిని ఐఏఎస్ అకాడమీ ఎండీ రామస్వామి, టి. శ్రీకాంత్, టి. వాసవి

మొగల్రాజపురం, జనవరి5: పీబీ సిద్ధార్థలో ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ వంటి ఉన్నత ఉద్యోగాలను పొందడానికి ప్రిపరేషన్ ఏ విధంగా ఉండాలనే అంశంపై ఈ నెల7వ తేదిన ఉచిత అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని నందిని ఐఏఎస్ అకాడమీ మేనేజింగ్ డైరెక్టర్ సిహెచ్ రామస్వామి తెలిపారు. సిద్ధార్థ ఆడిటోరియంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సదస్సు జరిగే రోజు ఉదయం 8 గంటల నుంచి 9 గంటల వరకు నిర్వహించే పరీక్షలో ప్రతిభ చూపిన వారికి మెడల్స్‌తో పాటు తమ సంస్థలో ఫీజు రాయితీ కూడా కల్పిస్తామని తెలిపారు. మొదటి స్థానం పొందిన వారికి పూర్తిగా ఫీజు రాయితీ ఉంటుందని, ద్వితీయ స్థానం వచ్చిన వారికి 50 శాతం, మూడో స్థానం వచ్చిన వారికి 25 శాతం ఫీజు రాయితీ ఉంటుందన్నారు. సదస్సుకు హాజరయ్యేవారు ముందుగా 9666474466, 80199 88299 నెంబర్లలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. అనంతరం నందిని అకాడమీకి చెందిన బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈ సమావేశంలో నందిని ప్రతినిధులు టి. శ్రీకాంత్, టి. వాసవి తదితరులు పాల్గొన్నారు.



సమన ఇన్‌స్టిట్యూట్‌లో శుక్రవారం లెనిన్ ఫ్యాబ్రిక్స్‌తో తయారు చేసిన దుస్తులతో ర్యాంప్ వాక్ చేస్తున్న ఆ సంస్థలో శిక్ష ణ పొందుతున్న విద్యార్థినులు
విజయవాడ, ఆంధ్రజ్యోతి

18 ,19 తేదీలలో ఆర్టీసీ డిపోల వద్ద ధర్నా

▸▸ ఎన్ఎంయూ రాష్ట్ర నాయకులు

బస్‌స్టేషన్ (వన్‌టౌన్), జనవరి 5 : ఆర్టీసీ సంస్థ కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ ఈ నెల 18, 19 తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపోల వద్ద ధర్నా చేపడుతున్నట్టు ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ (ఎన్ఎంయూ) రాష్ట్ర నాయకులు తెలిపారు. శుక్రవారం విజయవాడ బస్‌స్టేషన్‌లోని ఎన్ఎంయు కార్యాలయం లో 4 జోన్ల అధ్యక్ష కార్యదర్శులు, 12 రీజియన్ల అధ్యక్ష, కార్యదర్శులు, డివిజనల్ అధ్యక్ష, కార్యదర్శుల సమావేశం జరిగింది. యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చల్లా చంద్రయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పి.వి.రమణారెడ్డి, ముఖ్య ఉపాధ్యక్షుడు డి.ఎస్.పి.రావు, ప్రధాన కార్యదర్శి వై.శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ గత ఏడాది డిసెంబరులో ఆర్టీసీ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్‌కు ఇచ్చిన మెమోరాండమ్‌లోని సమస్యల పై చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ 2017 ఏప్రిల్ 1వ తేదీ నుంచి అమలు చేయవలసిన పే-స్కేల్కు, సర్వీసు కండిషన్స్‌ను వెంటనే అమలు చేయాలని, 2013 పే-స్కేల్కు ఏరియర్స్ బాండ్లను రద్దు చేసి, కార్మికులకు నగదు చెల్లించాలని, రద్దు చేసిన బస్సులను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అద్దె బస్సుల డ్రైవర్లకు టిమ్ ఇచ్చే విధానం నిలుపుదల చేయాలని, కార్గోలో ప్రస్తుతం జరుగుతున్న లోపాలు సరిచేసి మరింత పటిష్టంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి బేస్ బాల్ జట్ల ఎంపిక రేపు

విజయవాడ స్పోర్ట్స్ , జనవరి 5 : జిల్లా బేస్‌బాల్ సంఘం ఆధ్వర్యంలో ఉయ్యూరులోని ఏజీఅండ్ఎస్‌జీ డిగ్రీ కళాశాల క్రీడా ప్రాంగణంలో బేస్‌బాల్ సీనియర్స్ పురుషుల, మహిళల విభాగంలో జిల్లా జట్ల ఎంపికలు నిర్వహించనున్నట్లు జిల్లా బేస్‌బాల్ సంఘం అధ్యక్షుగు టి.తులసిరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. 01-01-2018 నాటికి 16 ఏళ్లు నిండిన క్రీడాకారులు ఈ ఎంపికకు అర్హులని ఆయన పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన వారు తమ వయస్సు ధ్రువీకరణ పత్రంతో ఉయ్యూరులోని ఏజీఅండ్ఎస్‌జీ డిగ్రీ కళాశాల క్రీడా ప్రాంగణంలో ఈ నెల 7వ తేదీ ఉదయం 9 గంటలకు హాజరుకావాలని ఆయన కోరారు. ఇతర వివరాలకు టి.తులసీరావు 9866395929 నంబరులో సంప్రదించాలని సూచించారు..

విజేత చత్తీస్‌గఢ్

▸▸ వన్‌డే క్రికెట్ మ్యాచ్‌లో

▸▸ ఆంధ్రా బ్లూస్ వర్సెస్ చత్తీస్‌గఢ్

▸▸ 5 వికెట్ల నష్టానికి 191 పరుగులు తీసిన చత్తీస్‌గఢ్

▸▸ 43 . 3 ఓవర్లలో 188 పరుగులకు ఆంధ్రా బ్లూస్ ఆలౌట్

విజయవాడ స్పోర్ట్స్, జనవరి 5: ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన పురుషుల అండర్-23 వన్డే క్రికెట్ మ్యాచ్‌లో చత్తీస్‌గఢ్ జట్టు విజేతగా నిలిచింది ఆంధ్రా బ్లూస్ వర్సెస్ చత్తిస్ఘడ్ జట్ల మధ్య మూలపాడు క్రికెట్ స్టేడియంలో మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచి ఆంధ్రా బ్లూస్ జట్టు బ్యాటింగ్‌ను ఎంచుకున్నారు. ఈ జట్టు 43 ఓవర్ల 3 బంతులకు 188 పరుగులను సాధించి ఆలౌట్ అయ్యింది. జట్టులో యుఎంఎస్ గిరినాత్ 67 బంతులను ఆడి ఆరు ఫోర్లతో 49 పరుగులను, డి.నరేన్‌రెడ్డి రెండు సిక్స్‌లు, ఎనిమిది ఫోర్లతో 61 పరుగులను సాధించారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన చత్తీస్‌గఢ్ జట్టు 44 ఓవర్ల 5 బంతులలో 5 వికెట్ల నష్టానికి 191 పరుగులను సాధించి విజయాన్ని కైవసం చేసుకుంది. జట్టులో సంజీత్ డి.సాయి, 88 బంతులను ఆడి 4 ఫోర్లతో 67 పరుగులను సాధించగా ఎండి.ఇర్ఫాన్ ఒక సిక్స్, నాలుగు ఫోర్లలో 90 బంతులను ఆడి 66 పరుగులను సాధించి మ్యాచ్ విజయంలో కీలకపాత్రను పోషించారు.





స్వామివారి కల్యాణాన్ని తిలకిస్తున్న సాంస్కృతిక శాఖ సీఈవో డి. విజయభాస్కర్, పారిశ్రామికవేత్త కోగంటి సత్యం, నగర కమిషనర్ నివాస్, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి మన్మోహన్‌సింగ్, ఐఏఎస్ అధికారి జె.మురళి




స్వామివారి కల్యాణంలో మాతా శివ చైతన్య, విజయదుర్గా పీఠాధిపతులు, కమిటీ సభ్యులు, భక్తులు

అఖిలాండ నాయకునికి అభిషేకాలు

విజయవాడ కల్చరల్, జనవరి 5 : అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకునికి అభిషేకాలు నిర్వహించారు. శ్రీలక్ష్మీశ్రీనివాస వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో పటమట రైతుబజారు ఎదుట ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న శ్రీవారి నిత్యోత్సవాలలో భాగంగా ఆరవ రోజు శుక్రవారం మూలమూర్తికి అభిషేకం కన్నుల పండువగా జరిగింది. అర్చకులు భక్తి ప్రపత్తులతో బంగారు శంఖంతో కృష్ణజలం అందించగా శ్రీవారి శిరస్సుపై సమర్పిస్తూ "హరిః ఓం సహస్ర శీర్షా పురుషః" అని పురుష సూక్తిని ప్రారంభించారు. కస్తూరి, జవ్వాది, చందనం, వంటి సుగంధ ద్రవ్యాలతో, కృష్ణా జల తీర్థంతో సుమారు ఒక గంటపాటు అభిషేకం నిర్వహించారు. చివరిగా పసుపునీటితో, కృష్ణమ్మ నదీజలాలతో అభిషేకాలు చేసి గంధం పూశారు. వారంతర సేవగా అభిషేకోత్సవం భక్తులను విశేషంగా ఆకర్షించింది.

● నిజపాద దర్శనం...

108 కలశాలతో చేసిన అభిషేకానంతరం అభిషేకాది కైంకర్యాలనంతరం నిజపాద దర్శనంతో భక్తులకు దర్శనమిచ్చారు. ఎలాంటి తొడుగు, అలంకారం లేకుండా పట్టు వస్త్రాలతో మాత్రమే స్వామివారు దర్శనమిచ్చారు. వేదమంత్రాలు, మంగళ వాద్యాలు, అష్టోత్తర శతనామావలి నడుమ కర్పూర హారతి ఇచ్చారు. అనంతరం తలుపులు వేసి స్వామివారిని బంగారు వర్ణ ఆభరణాలు, తొడుగులు, వివిధ వర్ణపుష్పమాలలతో అలంకరించి పంచహారతులు అందించారు. సుప్రభాతసేవతో ప్రారంభమైన కైంకర్యాలు తోమాలసేవ, కొలువు, సహస్రనామార్చన, నివేదనలు, ఆయుర్హోమం, శ్రీవారి కళ్యాణోత్సవం నిర్వహించారు.

● పోటెత్తిన భక్తులు

శుక్రవారం శ్రీవారి నిత్యోత్సవాలను సందర్శించేందుకు భక్తులు పోటెత్తారు. సుమారు 18 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం నుంచి రాత్రి 10 గంటల వరకు భక్తులు బారులు తీరి ఉన్నారు. భక్తులందరికి అన్న సంతర్పణం నిర్వహించారు.

● మహిళల కోసం సౌభాగ్యవ్రతం

మహిళల కోసం సాయంత్రం సౌభాగ్యవ్రతం నిర్వహించారు. విజయదుర్గా పీఠాధిపతి బృందం పర్యవేక్షణలో ఈ వ్రతం జరిగింది. వేద, నాద, వాద్య, గాన, సమ్మేళనాల మధ్య శ్రీవారికి సహస్రదీపాలంకరణ ఊంజల్ సేవను నిర్వహించారు. మాతా శివ చైతన్య, విజయదుర్గా పీఠాధిపతులు భక్తులనుద్దేశించి ప్రవచనం చేశారు.

● శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు...

శుక్రవారపు అభిషేక శ్రీనివాసున్ని దర్శించుకుని పలువురు ప్రముఖులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రభుత్వ సృజనాత్మక, సంస్కృతి సమితి సీఈవో డాక్టర్ డి.విజయభాస్కర్, రాష్ట్ర దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి మన్మోహన్‌సింగ్, కోఆపరేషన్, రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీ స్పెషల్ కమిషనర్ జె.మురళి, నగర కమిషనర్ నివాస్, ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, గోళ్ల నారాయణరావు, పారిశ్రామికవేత్త కోగంటి సత్యనారాయణలు పాల్గొన్నారు. కోగంటి సత్యనారాయణ రూపొందించిన గోవింద - గోవింద వేంకటేశ్వర శ్లోకాల గ్రంధాన్ని సాంస్కృతిక శాఖ సీఈవో డాక్టర్ డి.విజయ భాస్కర్ ఆవిష్కరించారు. శ్రీవారి కళ్యాణం తిలకించారు. కమిటీ సభ్యులు గరిమెళ్ల నాని, దూపగుంట్ల శ్రీనివాస్, చిన్నా, ఉదయగిరి, మామిడి కృష్ణ, రెడ్డి ఉమామహేశ్వరగుప్తా, శ్రీధర్‌లు పాల్గొని అతిథులను సత్కరించారు.

వరి నాట్లు ముమ్మరం


వరి నాట్లు వేస్తున్న కూలీలు

ఉయ్యూరు, జనవరి 5 : మండలంలో పలు గ్రామాల పరిధిలో దాళ్వా వరినాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. గతేడాది మినుము గిట్టుబాటుధర లేకపోవడం, పైరుకు పల్లాకుతెగులు వంటి సమస్యలు ఎదుర్కొన్న రైతులు బోరు సౌకర్యం ఉన్న పొలాల్లో దాళ్వా సాగు చేస్తున్నారు.

సంక్రాంతి పందేలకు సై

- రంగం సిద్ధం చేసుకుంటున్న పందెంరాయుళ్లు
- కోర్టు ఆదేశాలు తుంగలోకి
- నిర్వాహకులపై చర్యలు తీసుకోని పోలీసులు
- చిన్నాచితకలపై కేసులు

ఉయ్యూరు, జనవరి 5: ఉయ్యూరు పరిసర గ్రామాల్లో సంక్రాంతికి పందెం కోళ్లు సై అంటున్నాయి. సంస్కృతి, సంప్రదాయాల ముసుగులో పందేలు నిర్వహించేందుకు ఓవైపు నిర్వాహకులు, లక్షల్లో పందేలు వేసేందుకు పందేల రాయుళ్లు సిద్ధం అవుతున్నారు. మరోవైపు ప్రత్యేకంగా మేపుతున్న కోడిపుంజులను పెంపకందార్లు అమ్మకానికి రెడీ చేస్తున్నారు. పండుగకు ప్రతిఏటా ఉయ్యూరు, పరిసర మండలాల గ్రామాల్లో పెద్ద ఎత్తున కోడి పందేలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది కూడా ఏవిధంగానైన పందేలు ఉంటాయని నిర్వాహకులు, పందేళ రాయుళ్లు గట్టినమ్మకంతో ఉన్నారు.

పందేలు ఆపాల్సిందే అని హైకోర్టు ఆదేశించినా కత్తులులేకుండా జింకిని పందేలు వేస్తున్నట్లు కోర్టు కళ్ల కప్పి ప్రతిఏటా పందేలు నిర్వహిస్తున్నారు. ఇందుకు అధికార, ప్రతిపక్షపార్టీల నాయకులు రంగంలోకి దిగుతున్నట్లు సమాచారం. ఉయ్యూరుతోపాటు పొరుగు మండలాలైన తోట్లవల్లూరు, పమిడిముక్కల మండలాల గ్రామాల్లో గతేడాది కంటే ఎక్కువ గ్రామాల్లో పందేలు వేసేందుకు ఎవరిప్రయత్నాల్లో వారు నిమగ్నమై ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా పలుగ్రామాల్లో పందెం కోళ్ల పెంపకం కుటీర పరిశ్రమగా వెలుగొందుతుందంటే అతిశయోక్తికాదు. కోడి


పెద్దులోని గాబుల్లో పెంచుతున్న కోడి పుంజులు

పందేలు వేస్తే చర్యలు తీసుకుంటామని కోళ్లకు కత్తులు కట్టేవారిని, చిన్న చితక వాళ్లను తీసుకువచ్చి పోలీసులు కేసులుపెట్టి బైండోవర్ చేస్తూ బెదిరిస్తున్నారేతప్ప నిర్వాహకులపై ఏలాంటి చర్యలు తీసుకోవడంలేదన్న వాదనలు వినవస్తున్నాయి. అధికారులు పందేల నిరోధక కమిటీ పేరుతో గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నారు. మొత్తం మీద పందెం రాయుళ్లు, అధికారులు, పోలీసులు ఎవరి పనుల్లో వారు బీజీగా ఉన్నారు.




ఉయ్యూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ ఆవరణలో పెంచుతున్న పందెం కోళ్లు

సంక్షిప్తం

ఉపాధ్యాయుల ర్యాలీ


పోరంకిలో ర్యాలీలో ఉపాధ్యాయులు

పోరంకి (పెనమలూరు), జనవరి 5 : జన్మభూమి కార్యక్రమంలో భాగంగా పోరంకిలో శుక్రవారం ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు కలిసి జిల్లా పరిషత్ పాఠశాల నుంచి ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ వి.స్వరూపారాణి అధ్యక్షతన జరిగిన ఈ ర్యాలీలో ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి పిల్లవాడిని బడిలో చేర్పించండి బంగారు భవిష్యత్తు కల్పించండి అంటూ నినాదాలు చేశారు. ర్యాలీలో బడిఈడు పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పాఠశాలలో చేర్పించే విధంగా వారిని ఒప్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వెంకటేశ్వరరెడ్డి, కార్యదర్శి దివి బాపూజీ, జన్మభూమి కమిటీ సభ్యులు గోపాలరావు, ఎంపీటీసీ సభ్యుడు కోలా శివశంకర్‌ప్రసాద్ పాల్గొన్నారు.

దాడి కేసులో జైలు

ఉయ్యూరు, జనవరి 5 : ఆకునూరుసెంటర్‌లో 2015వ సంవత్సరంలో బస్సును అడ్డగించి డ్రైవర్‌ను కొట్టిన కేసులో ముద్దాయిలైన ఎస్.నాగేంద్రబాబు, షేక్ జిన్నాకు ఉయ్యూరు జూనియర్ ఇన్‌చార్జ్ సివిల్‌జడ్జి అనితారెడ్డి ఆరు నెలల జైలు శిక్ష విధిస్తూ శుక్రవారం తీర్పు ఇచ్చినట్లు రూరల్ ఎస్సై రామారావు తెలిపారు.

కొనసాగుతున్న నవదిన ప్రార్థనలు


దివ్యబలిపూజలో పాదర్లు

పెద అవుటపల్లి(ఉంగుటూరు), జనవరి 5 : ప్రభువు ఆత్మతో గురువులు ఆధ్యాత్మికంగా సిద్ధం కావాలని కొండపావులూరు విచారణ గురువులు పోలిమెట్ల థామస్ అన్నారు. తంబి తిరునాళ్ల సందర్భంగా జరుగుతున్న నవదిన ప్రార్థనలు శుక్రవారం రెండోరోజు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా క్రైస్తవ మత గురువులు దివ్యబలిపూజను సమర్పించి ప్రసంగించారు. నవదిన ప్రార్థనల్లో పాల్గొంటే దేవుని దీవెనలు మెండుగా ఉంటాయన్నారు. ఈ పూజలో పాదర్లు దేవదాసు, ఇన్నాబాబు, జోసఫ్, ప్రాన్సిస్, కన్యా స్త్రీలు, సంఘస్తులు పాల్గొన్నారు.

కోడి పందేలపై పోలీసుల ఉక్కుపాదం

పెనమలూరు, జనవరి 5 : మండల పరిధిలో కోడిపందాలను పూర్తిగా నిషేధించేదుకుగాను పోలీస్, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా కఠిన చర్యలు చేపట్టారు. పోలీస్ స్టేషన్ పరిధిలో స్టేషన్ అధికారి, రెవెన్యూ సిబ్బందితో కలిసి కమిటీ ఏర్పాటు చేశారు. గురువారం నుంచి పది గ్రామాల్లో కోడిపందాలు నిర్వహకులను, కత్తులుకట్టే వాళ్లను, కోళ్లను పెంచేవాళ్ల వివరాలు సేకరించి వారిని అదుపులోకి తీసుకొని స్టేషన్‌కి తరలించారు. స్టేషన్‌లో వారిపై బైండోవర్ కేసులు నమోదు చేసి తహసీల్దార్ ఎదుట హాజరుపర్చారు. సిఐ దామోదరరావు ఆధ్వర్యంలో మరి కొంత మందిని శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు.

కోడి పందాల రాయుళ్లపై కేసు

మండలంలో పలు ప్రాంతాల్లో కోడిపందాలు నిర్వహిస్తున్న నిర్వహకులను శుక్రవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. డొక్కా వెంకట సుబ్బారావు, దనేకుల శ్రీధర్‌బాబు, మోట్నూరి బాబూరావు, మెరకపల్లి శ్రీనివాసరావు, దావులూరి శ్రీనివాసరావులను అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేశారు.

ఐక్యంగా ఉద్యమించాలి

- నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యానాదయ్య

ఉయ్యూరు, జనవరి 5 : అనాదిగా అన్యాయం, వివక్షకు గురవుతున్న నాయిబ్రాహ్మణుల సంక్షేమం, అభివృద్ధికి ఐక్యంగా ఉద్యమించాల్సిన ఆవసరం ఉందని నాయిబ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.యానాదయ్య అన్నారు. ఆర్యవైశ్య ప్రార్థనా మందిరంలో శుక్రవారం జరిగిన ఉయ్యూరు మండల నాయిబ్రాహ్మణ సంక్షేమ సంఘం సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాజకీయం, సామాజికంగా నాయిబ్రాహ్మణులు ఎంతోకాలంగా వివక్షకు గురై వెనుకబడి పోయారన్నారు.

రాష్ట్రంలోని 49 మండలాల్లో ప్రజాప్రతినిధుల గెలుపు ఓటములు నిర్ణయించే సత్తాఉన్నా సాధించింది శూన్యమన్నారు. శాతియుతంగా పోరాడి హక్కులు సాధించుకునేలా చైతన్యవంతులై ఐక్యమత్యంగా నిలవాలన్నారు. మన వృత్తి ద్వారా నాయకులు, పార్టీల గురించి ప్రచారం చేసి నిర్ణయాత్మకత ఉందని గుర్తుచేశారు. ఈనెల 30న విజయవాడలో జరిగే సమావేశానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

జిల్లా సంఘ అధ్యక్షుడు కె.రామారావు, స్థానిక నాయకులు మంచిగంటి నాగేశ్వరరావు, కృత్తివెంటి రామకృష్ణ, గాలిబు, ఆర్.మల్లేశ్వరరావు, వణుకూరి సురేష్, రంగారావు, సుబ్రహ్మణ్యం పాల్గొని ప్రసంగించారు.


సమావేశంలో మాట్లాడుతున్న యానాదయ్య

పశ్చిమ నియోజకవర్గం

వన్‌టౌన్ - విద్యాధరపురం - చిట్టినగర్ - వించిపేట
పాత రాజరాజేశ్వరిపేట - కబేళా - భవానీపురం

నేడు జన్మభూమి సభలు జరిగే ప్రాంతాలివే

విజయవాడ : జన్మభూమి-మాఊరు సభలు శనివారం పశ్చిమ నియోజకవర్గంలోని 32, 34 డివిజన్లలో జరుగుతాయి. 32వ డివిజన్‌లో ఉదయం 10 నుంచి 12 గంటల వరకు చిట్టినగర్ ఈద్గా మహల్ రోడ్డులో జన్మభూమి సభ నిర్వహిస్తారు. 34వ డివిజన్‌లో మధ్యాహ్నం 12 నుంచి 2 గంటల వరకు తేలప్రోలు రాజా హైస్కూల్ వద్ద సభ జరుగుతుంది. ప్రజలు ఈ సభలను వినియోగించుకోవాలని రేషన్ కార్డులు, పింఛన్లు ఇతర అవసరాల కోసం దరఖాస్తులు అందజేయాలని అధికారులు తెలిపారు.

సంక్షిప్తం



సీసీ రోడ్ల ప్రారంభం

నగరాభివృద్ధే లక్ష్యంగా టీడీపీ పాలన సాగుతోందని ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ అన్నారు. 30వ డివిజన్ వీఎంసీ కాలనీలో రూ.12లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను, 31వ డివిజన్‌లో కుమ్మరివీధులో రూ 22లక్షలతో చేపట్టిన సీసీ రోడ్లను శుక్రవారం ఎమ్మెల్యే జలీల్‌ఖాన్, స్థానిక కార్పొరేటర్లు గుర్రం కనకదుర్గ, నాగోతి నాగమణితో కలసి ప్రారంభించారు. కార్యక్రమంలో టీడీపీ నగర ఉపాధ్యక్షుడు గుర్రం కొండ, 30, 31వ డివిజన్ల అధ్యక్షులు పోతినేడి లోకేష్, నాగోతి రామరావు, గుర్రం ప్రసాద్ (బుడ్డి) తదితరులు పాల్గొన్నారు. **- చిట్టినగర్**

'కార్పొరేట్' స్థాయిలో వసతులు

చిట్టినగర్ జనవరి 5 : రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ స్థాయిలో వసతులను కల్పించి విద్యను అందిస్తోందని సర్కిల్-1 ఈఈ కె.కోటేశ్వరరావు అన్నారు. శుక్రవారం 31వ డివిజన్ జన్మభూమి ప్రాంగణంలో విద్య-వికాసంపై కళాశాల, పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 6 నుంచి 14 సంవత్సరాల వయసున్న బడి ఈడు బాలబాలికల ఆధార్ గుర్తింపు సంఖ్యను ముఖ్యమంత్రి డాష్ బోర్డుకు అనుసంధానం చేస్తారన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య నగరపాలక సంస్థ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మురళీకృష్ణ, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం



మొగల్రాజపురం, జనవరి 5 : విజయవాడ లయన్స్ క్లబ్ సామరస్య ఆధ్వర్యాన మొగల్రాజపురం సున్నపు బట్టీల వద్ద ఇందిరానగర్‌లో శుక్రవారం వృద్ధులకు అన్నదానం చేసినట్లు క్లబ్ అధ్యక్షురాలు ఆర్.శ్రీలక్ష్మీదేవి తెలిపారు. ముఖ్య అతిథులుగా జీఎస్‌టీ నాయకులు సుభాష్‌బాబు, మొదటి వైస్ గవర్నర్ ఎ.కోటిరెడ్డి ముఖ్య అతిథులుగా వచ్చి లయన్స్ సేవలను వివరించారు. కార్యక్రమంలో ఆర్‌సీలు లయన్ దివ్యవాణి, జెడ్‌సీ లక్ష్మీపార్వతి, టి.స్వర్ణకుమారి పాల్గొన్నారు.

చిత్రం చెప్పే..

గమనించకపోతే గాయాలే..



స్థానిక 36వ డివిజన్‌లోని అంబేద్కర్ రోడ్డులో కల్వర్టును గమనించకపోతే గాయాలపాలవ్వడమే. ఈ వీధిలో ఉన్న కల్వర్టుపై చప్టాలను వేసి చాలా కాలమైంది. వీటిలో రెండు దిమ్మెలు శిథిలమై కాల్వలోకి జారి పడిపోయాయి. దీంతో వాటి మధ్య చాలా ఖాళీ ఏర్పడింది. పట్టించుకునే వారే లేక అలా వదిలేశారు. కల్వర్టు సమీపానికి వచ్చే వరకూ ఇది కనపడటం లేదు. చీకటి పడితే మరిన్ని ఇబ్బందులు వస్తున్నాయి. ఇది జరిగి పది రోజులవుతోంది. కొందరు స్థానికులు ఇక్కడ రెండు కర్రలు ఉంచి వాటి ఎర్ర వస్త్రం ఉంచారు. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా కాల్వలో పడటం ఖాయం అధికారులు స్పందించి దిమ్మెలు వేయించాలని స్థానికులు కోరుతున్నారు.

- వించిపేట

ఆహ్లాదం ఆవిరి..



హెచ్‌బీకాలనీలోని పార్కు ఆవరణలో మట్టి దిబ్బలు

భవానీపురం, జనవరి 5 : హెచ్‌బీ కాలనీలోని వీఎంసీ పార్కు అధ్వానంగా తయారైంది. కార్పొరేషన్ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో, కొందరు స్థానికులు చెత్తను పార్కులోపల వేస్తున్నారు. పార్కు ప్రవేశ ద్వారం తెరచి ఉండటంతో ఆకతాయిలు ఇక్కడకు వచ్చి ధూమపానం, మద్యం తాగుతున్నారని స్థానికులు చెబుతున్నారు. అధికారులు స్పందించి పార్కుని అభివృద్ధి చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.



పార్కు ఆవరణ ఇలా

శిథిలావస్థలో..



భవానీపురం, జనవరి 5 : హౌసింగ్ బోర్డు కాలనీలో అవే అవస్థలను స్థానికులు ఎదుర్కొంటున్నారు. కాలనీలో 27 ఏళ్ల కిందట ఓల్డ్ ఎంఐజీ ఫ్లాట్లను నిర్మించారు. ఇవి శిథిలావస్థకు చేరి పడేలా కనిపిస్తున్నాయి. కొందరు ఇక్కడ ఫ్లాట్లను కొని ఇతరులకు అద్దెకు ఇస్తున్నారు. ఇళ్ల యజమానులు ఉండకపోవడంతో ఇక్కడ సమస్యలను ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇక్కడ డ్రెయినేజీ వ్యవస్థ అధ్వానంగా కనిపిస్తోంది. వర్షాలు పడితే ఎక్కడికక్కడ మురుగు నిలిచిపోతోంది. మోకాలి లోతు ఎత్తులో నీళ్లు నిలిచిపోతాయి. కాలనీలో ఆరు నెలల కిందట స్ట్రాం వాటర్ డ్రెయిన్ పనులు ప్రారంభమయ్యాయి. ఇవి పూర్తయితే స్థానికుల కష్టాలు తప్పుతాయని కార్పొరేటర్ రామయ్య తెలిపారు. కాలనీలో ఇతర సమస్యలను పరిష్కరించాల్సి ఉంది.

గోతుల రోడ్డు



పాత ఆర్‌ఆర్‌పేట ప్రధాన రహదారిలో మణికంఠ మెడికల్ షాపు ఎదురుగా రోడ్డుపై గోతులు పడ్డాయి. కొన్ని నెలలుగా ఇదే పరిస్థితి నెలకొంది. దీంతో వాహనచోదకులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయించాల్సి ఉంది.

- పాతరాజరాజేశ్వరిపేట

పర్మినెంట్ పార్కింగ్‌లు...



పూర్ణానందంపేట మెయిన్‌రోడ్డులో కాలువగట్టుపై కార్ల పార్కింగ్

పూర్ణానందంపేట (పాతరాజ రాజేశ్వరి పేట), జనవరి 5 : నగరంలో కొన్ని ప్రాంతాలు పర్మినెంట్ పార్కింగ్‌లుగా మారాయి. కారులు, ఆటోలు తదితర వాహనాలను రోడ్డు పక్కనే నిలుపుతుంటారు. ఇలా పెజ్జోనిపేట, పూర్ణానందం పేట మెయిన్ రోడ్డు కాలువగట్టు ప్రాంతం, కేదారేశ్వరపేట ప్రభాస్ కాలేజీ రోడ్లు పార్కింగ్ జోన్లుగా మారాయి. స్థానికులే కాకుండా, స్థానికేతరులు వాహనాలను పార్కింగ్ చేస్తుంటారు. ఇదిలా ఉండగా పార్కింగ్ చేసిన వాహనాల్లో పాడైనవి, అనుమానిత వాహనాలు కూడా ఉన్నాయని ఈ ప్రాంతాలవాసులు చెబుతున్నారు. వాటినిండా దుమ్ము, ధూళి పట్టి కనిపిస్తున్నాయి. వీటిపై అధికారులు దృష్టి సారించాల్సి ఉంది.



కేదారేశ్వరపేట ప్రభాస్ కాలేజీ రోడ్డులో..

ఆదరణ చూసి ఓర్వలేకే వైసీపీ ఆరోపణలు : టీడీపీ

చిట్టినగర్ జనవరి 5 : టీడీపీ చేస్తున్న అభివృద్ధిని, ప్రజాదరణను చూసి ఓర్వలేక వైసీపీ నేతలు ఆరోపణలు చేస్తున్నారని టీడీపీ నగర ఉపాధ్యక్షుడు, కృష్ణకిషోర్, నగర కార్యనిర్వాహక కార్యదర్శి పి.రాజా అన్నారు. మంత్రి లోకేష్, ఎమ్మెల్సీ బుద్దా వెంకన్నపై అవాకులు, చవాకులు పేలితే సహించబోమని హెచ్చరించారు. శుక్రవారం సొరంగం రోడ్డులోని కార్యాలయంలో వారు విలేకర్ల సమావేశం నిర్వహించారు. అభివృద్ధికి పాటుపడుతున్న మంత్రి లోకేష్, ఎమ్మెల్సీ వెంకన్నపై విమర్శలు మానాలని హితవు పలికారు. సమావేశంలో టీడీపీ సీనియర్ నేత దామోదరరావు, 33వ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, 32వ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎస్.కె.సుభానీ తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ ఫలాలు..



ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజలు



జన్మభూమి సభలో ప్రతిజ్ఞ చేయిస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం, వేదికపై ఎమ్మెల్యే జలీల్‌ఖాన్, మేయర్ శ్రీధర్, డిప్యూటీ మేయర్ రమణారావు, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్‌మీరా తదితరులు

చిట్టినగర్ జనవరి 5 : ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, అర్హులకు సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా జన్మభూమి- మా ఊరు కార్యక్రమం జరుగుతోందని ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ అన్నారు. 30వ డివిజన్ కె.ఎల్.రావుపార్కు రోడ్డులో, 31వ డివిజన్‌లోని కె.ఎల్.రావునగర్ ఎస్.ఎస్.నాయుడు చికెన్ సెంటర్ రోడ్డులో శుక్రవారం జన్మభూమి జరిగింది. ఆ డివిజన్ల కార్పొరేటర్లు గుర్రం కనకదుర్గ, నాగోతి నాగమణి అధ్యక్షత వహించారు. తొలుత నోడల్ అధికారి, సర్కిల్-1 కార్యాలయం ఈఈ కె.కోటేశ్వరరావు, టీం లీడర్ వి.శ్రీనివాస్ ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. 31వ డివిజన్‌లో కలెక్టర్ బి.లక్ష్మీకాంతం జన్మభూమి ప్రతిజ్ఞను చేయించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ లోటు బడ్జెట్‌లో ఉన్నా సీఎం చంద్రబాబు అనేక సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నారన్నారు. 30వ డివిజన్‌లో రూ. 15 కోట్లతో, 31వ డివిజన్‌లో రూ.11 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. పించన్ల కోసం దరఖాస్తు చేస్తే

జన్మభూమి సభల్లో ఎమ్మెల్యే జలీల్‌ఖాన్

అర్హులకు అందజేస్తామన్నారు. కలెక్టర్ లక్ష్మీకాంతం మాట్లాడుతూ జనవరిలో నగరంలో 40 వేల మందికి, గ్రామీణ ప్రాంతంలో 40 వేల మందికి మొత్తం 80 వేల మంది లబ్దిదారులకు ఇళ్ళు, స్థలాల పంపిణీకి ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. మేయర్ కోనేరు శ్రీధర్ మాట్లాడుతూ 'పశ్చిమ'లో రెండున్నర కోట్లతో ఉర్దూ కళాశాల, ముస్లింకు ఫంక్షన్ హాల్ నిర్మిస్తున్నామన్నారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీకాంతం పలువురు గర్భిణులకు సీమంతం చేయించారు.

రేషన్‌కార్డులు, పింఛన్ల మంజూరు

30వ డివిజన్‌లో 51 మందికి తెల్లరేషన్‌కార్డులు, 149 మందికి పింఛన్లు, 31వ డివిజన్‌లో 169 కార్డులు, 169 పింఛన్లు మంజూరైనట్లు అధికారులు తెలియజేశారు. కార్యక్రమంలో ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కె.నాగుల్‌మీరా, డిప్యూటీ మేయర్ గోగుల రమణరావు, తహసీల్దార్ శివరావు, కార్పొరేటర్ కొణపర్తి వెంకటేశ్వరరావు, ఎమ్మెల్సీ కార్యాలయం ఇన్‌చార్జి కె.రవీంద్ర, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

లింకేజీ రుణాల పంపిణీ

30వ డివిజన్‌లో 32 గ్రూపులకు రూ.కోటి 22 లక్షల బ్యాంక్ లింకేజీ రుణాలు, రూ.10వేల చొప్పున 7 గ్రూపులకు రూ 70వేలు, అభయహస్తం స్కాలర్ షిప్‌లు రూ.1200 చొప్పున 24మందికి, చంద్రన్న బీమాలో 20 మందికి రూ.15లక్షల 40వేలు అందజేశారు.

● 31వ డివిజన్‌లో 41 గ్రూపులకు బ్యాంక్ లింకేజీ రుణాలు రూ. 2 కోట్ల 50 వేలు, కొత్త గ్రూపుల్లో రూ 10వేల చొప్పున 6 గ్రూపులకు రూ 60వేలు, అభయహస్తం స్కాలర్ షిప్‌లు రూ.1200 చొప్పున ఏడు మందికి, చంద్రన్న బీమాలో 28 మందికి రూ.17లక్షల 80వేలు అందజేశారు.

దరఖాస్తుల వెల్లువ

30వ డివిజన్‌లో తెల్లరేషన్ కార్డుల కోసం 320, పింఛన్ల కోసం 115, ఇళ్ల కోసం 391మంది దరఖాస్తు చేసుకున్నారు. 31వ డివిజన్‌లో తెల్లరేషన్ కార్డుల కోసం 259, ఇళ్ల కోసం 394, పింఛన్ల కోసం 38 దరఖాస్తులు అందాయి.

● మేనిఫెస్టో ప్రకారం కొండ ప్రాంత ప్రజలకు పట్టాలు, రిజిస్ట్రేషన్ చేయాలని, ఇళ్లులేని పేదలకు ఇళ్లు కేటాయించాలని తదితర సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే జలీల్‌ఖాన్‌కు పలువురు నాయకులతో కలసి డి.వి.రమణబాబు అందజేశారు. ఎస్సీల సమస్యలు పరిష్కరించాలని సంఘం రాష్ట్ర నేత కట్టా సాంబయ్య కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చారు.



31వ డివిజన్‌లో సీమంతం కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీకాంతం, కార్పొరేటర్ నాగమణి



30వ డివిజన్‌లో జరిగిన జన్మభూమిలో సీమంతం చేస్తున్న కార్పొరేటర్ కనకదుర్గ

సంక్షిప్తం

భవానీపురంలో గ్యార్మీ వేడుకలు



విద్యాధరపురం, జనవరి 5 : భవానీపురం స్వాతి సెంటర్‌లోని హజరత్ మహబూబ్ సుభానీ జెండా చెట్టు గ్యార్మీ పండుగ వేడుకలు శుక్రవారం సాయంత్రం జరిగాయి. 27వ డివిజన్ కార్పొరేటర్ షేక్ హబీబుల్లా ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యాన జరిగిన వేడుకల్లో అన్నదానం చేశారు. కార్యక్రమంలో 27వ డివిజన్ కార్పొరేటర్ షేక్ హబీబుల్లా స్థానిక ముస్లిం నేతలు అబ్దుల్ వహీద్, ఎస్.కె.సలీమ్, ఉస్మాన్, మున్నా, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

28న షాదీఖానా కమిటీ ఎన్నికలు



చిట్టినగర్, జనవరి 5 : చిట్టినగర్ మోతీ మసీదు షాదీఖానా కమిటీ ఎన్నికలు ఈ నెల 28వ తేదీన జరగనున్నట్లు ఎన్నికల అధికారి మహమ్మద్ ఫతావుల్లా పేర్కొన్నారు. దానిలో భాగంగా శుక్రవారం రెండు ప్యానళ్లకు చెందిన సభ్యులు నామినేషన్లు అందజేశారన్నారు. వీటిని శనివారం పరిశీలిస్తారన్నారు. 2015 ఫిబ్రవరిలో కమిటీ ఎన్నికలు జరిగాయని, కమిటీ మూడేళ్ల కాలపరిమితి ముగియటంతో ఎన్నికలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆ రోజు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పోలింగ్ జరుగుతుందని, సాయంత్రం ఫలితాలను ప్రకటిస్తామని చెప్పారు.

సర్కిల్-1లో పిటిషన్ అదాలత్



పిటిషన్లు తీసుకుంటున్న డీసీఆర్ సుబ్బారావు

చిట్టినగర్, జనవరి 5 : అదాలత్‌లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కార మయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని వీఎంసీ డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి.సుబ్బారావు అన్నారు. చిట్టినగర్‌లోని సర్కిల్-1 కార్యాలయంలో శుక్రవారం పిటిషన్ అదాలత్ జరిగింది. వివిధ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పలువురు సుమారు 10 పిటిషన్లను డీసీఆర్‌కు అందజేశారు. జక్కంపూడి హౌసింగ్ కాలనీలో తనకు ఫ్లాట్ మంజూరైనా ఇంతవరకు ఎలాట్ చేయలేదని, నీటి పన్ను ఎక్కువగా వస్తోందని, స్ట్రాం వాటర్ డ్రెయిన్లంటూ ఎడాపెడా తవ్వేస్తున్నారన్నారు. దీంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని డీసీఆర్‌కు వివరించారు. కార్యక్రమంలో ఈఈ కోటేశ్వరరావు, ఏసీ అనసూయాదేవి, ఏఎంహెచ్‌వో రాజు పాల్గొన్నారు.

నీడిచ్చే చెట్టును నరికేశారు..



సుబ్బరామయ్య వీధిలో చెట్టు నరికివేత

వన్‌టౌన్, జనవరి 5 : రాష్ట్ర ప్రభుత్వం పచ్చదనాన్ని పెంపొందించాలని, పరిసరాల్లో మొక్కలు నాటాలని విస్తృతంగా ప్రచారం చేస్తుంటే, పాతబస్తీలో కార్పొరేషన్ అధికారులు శుక్రవారం చెట్టును నరికేశారు. నీడను ఇచ్చే చెట్టును నరికేయడంపై స్థానికులు, రిక్షా పుల్లర్లు, ముఠా కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాతబస్తీ సుబ్బరామయ్య వీధిలోని వరుణ్‌బజార్ షోరూమ్ సమీపంలో రోడ్డు పక్కన చెట్టు కింద ముఠాకార్మికులు, రిక్షావాలాలు సేదతీరుతుంటారు. చెట్టు కొమ్మలు రోడ్డుపైకి వాలడంతో కార్పొరేషన్‌కు ఫిర్యాదులు అందాయి. అయితే కార్పొరేషన్ సిబ్బంది చెట్టును పూర్తిగా నరికేశారు. దీనిపై స్థానికులు కార్పొరేషన్ తీరుపై అసహనం వ్యక్తం చేశారు.

మధ్య నియోజకవర్గం

గవర్నర్‌పేట - గాంధీనగర్ - సత్యనారాయణపురం - మధురానగర్ - అజిత్‌సింగ్‌నగర్ - పాయకాపురం - హిమాయత్‌నగర్

ఆదరణ చూసి ఓర్వలేకే వైసీపీ ఆరోపణలు : టీడీపీ

చిట్టినగర్ జనవరి 5 : టీడీపీ చేస్తున్న అభివృద్ధిని, ప్రజాదరణను చూసి ఓర్వేలేక వైసీపీ నేతలు ఆరోపణలు చేస్తున్నారని టీడీపీ నగర ఉపాధ్యక్షుడు, కృష్ణకిషోర్, నగర కార్యనిర్వాహక కార్యదర్శి పి.రాజా అన్నారు. మంత్రి లోకేష్, ఎమ్మెల్సీ బుద్దా వెంకన్నపై అవాకులు, చవాకులు పేలితే సహించబోమని హెచ్చరించారు. శుక్రవారం సొరంగం రోడ్డులోని కార్యాలయంలో వారు విలేఖర్ల సమావేశం నిర్వహించారు. అభివృద్ధికి పాటుపడుతున్న మంత్రి లోకేష్, ఎమ్మెల్సీ వెంకన్నపై విమర్శలు మానాలని హితవు పలికారు. సమావేశంలో టీడీపీ సీనియర్ నేత దామోదరరావు, 33వ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, 32వ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎస్.కె.సుభానీ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం



భవానీపురంలో గ్యార్మీ వేడుకలు

విద్యాధరపురం, జనవరి 5 : భవానీపురం స్వాతి సెంటర్‌లోని హజరత్ మహబూబ్ సుభానీ జెండా చెట్టు గ్యార్మీ పండుగ వేడుకలు శుక్రవారం సాయంత్రం జరి గాయి. 27వ డివిజన్ కార్పొరేటర్ షేక్ హబీబుల్లా ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యాన జరిగిన వేడుకల్లో అన్నదానం చేశారు. కార్యక్రమంలో 27వ డివిజన్ కార్పొరేటర్ షేక్ హబీబుల్లా స్థానిక ముస్లిం నేతలు అబ్దుల్ వహీద్, ఎస్.కె.సలీమ్, ఉస్మాన్, మున్నా, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.



గోతుల రోడ్డు

పాత ఆర్ఆర్‌పేట ప్రధాన రహదారిలో మణికంఠ మెడికల్ షాపు ఎదురుగా రోడ్డుపై గోతులు పడ్డాయి. కొన్ని నెలలుగా ఇదే పరిస్థితి నెలకొంది. దీంతో వాహనచోదకులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయించాల్సి ఉంది.

- పాతరాజరాజేశ్వరి పేట

మరుగుదొడ్డి వాడితే ఆరోగ్యం

గుణదల జనవరి 5 : మరుగుదొడ్లు వాడటం వల్ల ఆరోగ్యంగా ఉంటామని లేకుంటే అనారోగ్యం బారిన పడటం ఖాయమని కలెక్టర్ లక్ష్మీకాంతం అన్నారు. ఐదో విడత జన్మభూమి-మన ఊరు కార్య క్రమంలో భాగంగా శుక్రవారం ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల చుట్టుపక్కల ఉన్న ప్రైవేట్ కళాశాలలకు చెందిన మూడు వేల మంది విద్యార్థులు మరుగుదొడ్లను వాడదాం- ఆరోగ్యవం తంగా జీవిద్దామంటూ ప్రదర్శన నిర్వహించారు. ఎస్ఆర్ఆర్ కళాశాల నుంచి సీతారామపురం వరకు శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఇంటర్మీడియట్ ఆర్ఐవో రెడ్డి, ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వెలగా జోషి తదితరులు పాల్గొన్నారు.

బాబోయ్ ఖాళీ స్థలాలు



ఉడా ఎల్ఐజీ కాలనీలో ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు పెరిగి, నీళ్ల నిలిచిపోతున్నాయి. దోమలు, సర్పాల సంచారంతో ఇబ్బందిగా ఉంది. ప్రజల ఇబ్బందులు తొలగించాల్సి ఉంది. -శ్రీనివాసరావు, స్థానికుడు

సమాధానం : సిబ్బందిని పంపించి పరిశీలిస్తాం. పిచ్చి మొక్కలు తొలగించి, స్థలాల యజమానులు మెరక చేయించేలా చర్యలు తీసుకుంటాం.

- విజయరాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్



సామాజిక సమస్యల పరిష్కారానికి ముందుకు రండి. మీప్రాంతంలో ఉన్న సమస్యలపై ఫొటో తీసి ఆంధ్రజ్యోతి వాట్సప్‌కు వివరాలను పంపండి. మీకు, అధికారులకు వారధిగా ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం. సెంట్రల్ నియోజకవర్గంలో మీ సమస్యలను ఈ కింది వాట్సప్ నెంబర్లకు పంపండి.

అజిత్‌సింగ్‌నగర్ (52,53,54,55,56 డివిజన్లు)	9494126786
పాయకాపురం (55,57,58,59)	9966881178
గవర్నర్‌పేట (20, 21)	7396124801
గాంధీనగర్ (42, 51)	9440915485
సత్యనారాయణపురం (43,44,46,47)	8885972333
మధురానగర్ (45)	9866004979
గుణదల (1, 5)	9440671864



మురుగు ముందుకెళ్లదు

రాజీవ్‌నగర్, కండ్రికకాలనీ కరకట్ట వద్ద అవుట్‌ఫాల్ డ్రెయిన్ వ్యర్థాలతో నిండిపోయింది. ప్రధాన కాలువ స్తంభించడంతో దుర్వాసన వస్తోంది. దోమల సమస్య కూడా ఎక్కువగా ఉంది.

- ఎ.విజయ్, స్థానికుడు

సమాధానం : సిబ్బందిని పంపించి డ్రెయిన్‌లో వ్యర్థాలను తొలగించి సమస్యను పరిష్కరిస్తాం.

- విజయరాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

సత్యనారాయణపురం : ప్రతి ఒక్కరూ ఇంటినే కాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఏకేటీపీఎం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ అన్నారు. సత్యనారాయణపురంలోని ఏకేటీపీఎం పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు, పాఠశాల స్వచ్ఛతా కమిటీ ఇన్‌చార్జి శంభుప్రసాద్ విద్యార్థులతో కలసి శుక్రవారం స్వచ్ఛతే సేవ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో పేరుకు పోయిన చెత్తను తొలగించారు. ఆయన మాట్లాడుతూ పాఠశాల పరిశుభ్రంగా ఉండటంతో వీఎంసీ కమిషనర్ ఏ గ్రేడ్‌ను ప్రదానం చేశారని తెలిపారు. శంభు ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల సహకారంతో ఉద్యానవనాలు పెంచుతున్నామని చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పాఠశాల ఆవరణలో స్వచ్ఛతే సేవ చేస్తున్న విద్యార్థులు



మున్సిపల్ కమిషనర్ జె.నివాస్ నుంచి ఎ గ్రేడ్ సర్టిఫికెట్‌ను అందుకుంటున్న ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, శంభుప్రసాద్

విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభం



సబ్‌స్టేషన్‌ను ప్రారంభిస్తున్న మంత్రి కళా వెంకట్రావు, ఎమ్మెల్యే ఉమా

గాంధీనగర్ : ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టిన విద్యుత్ సంస్కరణల కారణంగా రాష్ట్రానికి మిగులు విద్యుత్‌తో పాటు, నాణ్యమైన కరెంట్‌ను అందించగలుగుతున్నామని, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి కళా వెంకట్రావు పేర్కొన్నారు. గాంధీనగర్ అలంకార్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌ను మంత్రి కళా వెంకట్రావు శుక్రవారం ప్రారంభించారు. 1998లో ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు విద్యుత్ సంస్కరణలపై ప్రత్యేక దృష్టి సారించారని, దాని ఫలితమే నేడు నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయగలుగుతున్నామని తెలిపారు. ఎమ్మెల్యే బొండా ఉమా మాట్లాడుతూ నియోజకవర్గంలో విద్యుత్ అభివృద్ధి పనుల కోసం రూ.48 కోట్లను ఖర్చు చేశామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ముప్పా వెంకటేశ్వరరావు, బాలస్వామి, శివరంజని, నేతలు జి.రామారావు, బోను సుందరయ్య, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం



సున్నపుబట్టీల సెంటర్ ఇందిరానగర్‌లో వృద్ధులకు అన్నదానం చేస్తున్న క్లబ్ సభ్యులు

మొగల్రాజపురం, జనవరి 5 : విజయవాడ లయన్స్ క్లబ్ సామరస్య ఆధ్వర్యంలో మొగల్రాజపురం సున్నపుబట్టీలు ఇందిరానగర్‌లో శుక్రవారం వృద్ధులకు అన్నదానం చేసినట్టు క్లబ్ అధ్యక్షురాలు ఆర్.శ్రీలక్ష్మీదేవి తెలిపారు. ముఖ్య అతిథులుగా జీఎస్‌టీ నాయకులు సుభాష్‌బాబు, మొదటి వైస్ గవర్నర్ ఎ.కోటిరెడ్డిలు ముఖ్య అతిథులుగా విచ్చేసి లయన్స్ సేవలను వివరించారు. కార్యక్రమంలోఆర్‌సీలులయన్ దివ్యవాణి, జెడ్‌సీ లక్ష్మీపార్వతి, టి.స్వర్ణకుమారి, జి.లక్ష్మి, కె. శారద, ఎం. సీతారత్నం, ఎన్. ధనలక్ష్మి, పాల్గొన్నారు.

నేడు జన్మభూమి సభలు జరిగే ప్రాంతాలివే

విజయవాడ : జన్మభూమి-మాఊరు సభలు శనివారం సెంట్రల్ నియోజకవర్గంలోని 20, 43వ డివిజన్‌లో జరుగుతాయి. 43వ డివిజన్‌లోని దుర్గాపురం టీవీఆర్ ఎంపీఎల్ స్కూల్లో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు జన్మభూమి సభ నిర్వహిస్తారు. 20వ డివిజన్‌లో సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు అబ్దుల్ కలాం మునిసిపల్ ఉర్దూ స్కూల్ వద్ద సభ జరుగుతుంది. ప్రజలు ఈ సభలను వినియోగించుకోవాలని రేషన్ కార్డులు, పింఛన్లు ఇతర అవసరాల కోసం దరఖాస్తులు అందజేయాలని అధికారులు తెలిపారు.

అభివృద్ధిలో టాప్.. సెంట్రల్

- మాటలు కాదు.. చేతలే
- దశల వారీగా ఇళ్లు
- మంత్రులు ఉమా, వెంకట్రావు
- 19, 56, 58 డివిజన్లలో జన్మభూమి

గవర్నర్‌పేట/అజిత్‌సింగ్‌నగర్, జనవరి5 : సంక్షేమం, అభివృద్ధిలో సెంట్రల్ నియోజకవర్గం పరుగులు పెడుతోందని జలవనరుల శాఖ మంత్రి మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. 56వ డివిజన్ వాంబేకాలనీలో శుక్రవారం జన్మభూమి - మా ఊరు కార్యక్రమం జరిగింది. మంత్రి దేవినేని ఉమా, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమా సంక్షేమ ఫలాలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఇళ్ల పట్టాలు, చెత్త సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ప్రజా సంక్షేమ పాలన చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రజలు నిండు మనస్సుతో దీవించాలని ఎమ్మెల్యే బొండా ఉమా కోరారు. మునిసిపల్ కమిషనర్ జె.నివాస్ మాట్లాడుతూ చంద్రన్న బీమా అసంఘటితరంగ కార్మికుల కుటుంబాలకు కొండంత అండగా నిలబడుతోందని, ఈ పథకాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. తొలుత నోడల్ అధికారి సర్కిల్ -2 ఇ.ఇ. శ్రీనివాస్ ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బుగతా ఉమామహేశ్వరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సీపీఎం నేతల అరెస్టు

అర్హులకు ఇళ్ల కేటాయించడంతో పాటు వాంబేకాలనీ ఇళ్లకు రిజిస్ట్రేషన్లు చేయాలని నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నేతలను పోలీసులు అరెస్టు చేశారు. మునిసిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన డివిజన్ కార్యదర్శి షేక్ సుభానీ, పీరు అనంతరం నినాదాలు చేయడంతో వీరిని సభాప్రాంగణం నుంచి పోలీసులు బయటకు తీసుకెళ్లారు. అనంతరం స్టేషన్‌కు తరలించారు.

కష్టాల్లోనూ సంక్షేమానికి పెద్ద పీట

ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా అనేక సంక్షేమ



వాంబేకాలనీలో జరిగిన జన్మభూమి సభలో మాట్లాడుతున్న మంత్రి దేవినేని ఉమా, పక్కన ఎమ్మెల్యే ఉమా



బ్యాంకు లింకేజీ రుణం చెక్ అందజేస్తున్న మంత్రి కళావెంకట్రావు, ఎమ్మెల్యే బొండా ఉమా



19వ డివిజన్ జన్మభూమిలో స్థానికులు

పథకాలకు సీఎం చంద్రబాబు పెద్ద పీట వేశారని రాష్ట్ర విద్యుత్‌శాఖా మంత్రి కళా వెంకట్రావు అన్నారు. 19వ డివిజన్‌లోని కర్నాటి రామ్మోహనరావు మున్సిపల్ ఉన్నతపాఠశాలలో శుక్రవారం జన్మభూమి జరిగింది. ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం లక్ష్యాలుగా రాష్ట్రంలో పాలన పరుగులు తీస్తోందన్నారు. అభివృద్ధి విషయంలో అన్ని పార్టీలు కలిసి పని చేయాలని కోరారు. ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ మూడున్నరేళ్లలో ఒక్క రూపాయి కూడా కరెంట్ బిల్లుల రేట్లు పెంచకుండా, విద్యుత్ కోతలు లేకుండా ప్రజలకు సేవ చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా 19వ డివిజన్‌లో కొత్తగా 34 మందికి తెల్ల రేషన్ కార్డులు, 71 మందికి పింఛన్లు, 600 మందికి చంద్రన్న బీమా బాండ్లు పంపిణీ చేశారు. అనంతరం 20 మంది గర్భిణులకు ఎమ్మెల్యే సొంత నిధులతో సామూహిక సీమంతం చేయించారు. కార్యక్రమంలో జన్మభూమి స్పెషల్ ఆఫీసర్ కె. సుజాత, 19వ డివిజన్ కార్పోరేటర్ వీరమాచనేని లలిత, అధికారులు నరసింహరాజు, అర్బన్ తహసీల్దార్ ఆర్. శివరావు, హౌసింగ్ బోర్డు ఏఈ సత్యనారాయణరాజు, యూసీడీ అధికారి జగదీశ్వరి, సివిల్ సప్లయ్ అధికారి వైకుంఠరావు, టీడీపీ డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉదయభాస్కర్, మురళి తదితరులు పాల్గొన్నారు.

ఇది చేతల ప్రభుత్వం

పాయకాపురం : టీడీపీ .. మాటలు చెప్పదని, చేతల ప్రభుత్వమని ఇది సీఎం చంద్రబాబు సాధించిన ఘనతని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు చెప్పారు. 58వ డివిజన్ రాజీవ్‌నగర్ కమ్యూనిటీ హాల్లో శుక్రవారం జన్మభూమి మన ఊరు జరిగింది. నోడల్ ఆఫీసర్ జె.శ్రీనివాసరావు సీఎం సందేశాన్ని వినిపించారు. కార్పొరేటర్ పైడి తులసి అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది డివిజన్‌లో రూ.8.97కోట్లు డ్వాక్రా రుణాలు ఇచ్చామని, సీఎం సహాయనిధి కింద కోటి రూపాయలు అందజేశామని చెప్పారు. డివిజన్‌లో రేషన్‌కార్డులకు దరఖాస్తు చేసుకున్న 125 మందికి కొత్తకార్డులు, మరో 297మందికి పింఛన్లు, ముఖ్యమంత్రి సహాయనిధి కింద రూ.12లక్షల చెక్కులు, రూ.6.30లక్షలు చంద్రన్న బీమా చెక్కులను అందజేశారు. 15 మంది గర్భిణులకు సామూహిక సీమంతాలు చేసి చీరలు, పసుపు, కుంకుమ, గాజులు అందజేశారు. కొత్త రేషన్ కార్డులు, పింఛన్ల కోసం అనేక మంది దరఖాస్తులు అందజేశారు. స్థానిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఎం నేతలు పి.సాంబిరెడ్డి, వెంకటరెడ్డి ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు.ఇటీవల జరిగిన జన్మభూమిలో జరుగుతున్న ఆందోళనలను దృష్టిలో ఉంచుకుని పాయకాపురం పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



సీమంతాలు చేసి చీరలు అందజేస్తున్న ఎమ్మెల్యే ఉమా, కార్పొరేటర్ తులసి

సంక్షిప్తం



కాలువల్లో సామగ్రి తొలగింపు

పాయకాపురం, జనవరి 5 : పాయకాపురం సుందరయ్యనగర్‌లో రెండు నెలల నుంచి సైడు కాలువల్లో ఉండి మురుగు నీటి పారుదలకు ఆటంకంగా మారిన ఇనుప సెంట్రింగ్ సామగ్రిని శుక్రవారం కాంట్రాక్ట్ సిబ్బంది తొలగించారు. కాలువల్లో సెంట్రింగ్ రేకులు వదిలేయడంతో మురుగుపారుదలకు ఆటంకంగా మారుతోందంటూ 'ఆంధ్రజ్యోతి' ఇటీవల కథనం ప్రచురించింది. దీనిపై స్పందించిన వీఎంసీ అధికారులు కాంట్రాక్ట్ సిబ్బందిని పంపించి ఆ రేకులను తీయించారు. గురువారం రాత్రి నుంచి శుక్రవారం మధ్యాహ్నం వరకు శ్రమించిన సిబ్బంది మెషిన్ల సాయంతో సామగ్రిని తొలగించారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

'కార్పొరేట్' స్థాయిలో వసతులు

చిట్టినగర్ జనవరి 5 : రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ స్థాయిలో వసతులను కల్పించి విద్యను అందిస్తోందని సర్కిల్-1 ఈఈ కె.కోటేశ్వరరావు అన్నారు. శుక్రవారం 31వ డివిజన్ జన్మభూమి ప్రాంగణంలో విద్య-వికాసంపై కళాశాల, పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 6 నుంచి 14 సంవత్సరాల వయసున్న బడి ఈడు బాలబాలికల ఆధార్ గుర్తింపు సంఖ్యను ముఖ్యమంత్రి డాష్ బోర్డుకు అనుసంధానం చేస్తారన్నారు. పలు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మీ సేవలో నగదు చోరీ

సత్యనారాయణపురం : మీసేవా కేంద్రంలో నగదు చోరీకి గురైందని నిర్వాహకుడు సత్యనారాయణపురం పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. మధురానగర్ మెయిన్‌రోడ్డులో సుంకర వెంకట నందిభాస్కరరావు మీ సేవ కేంద్రం నిర్వహిస్తున్నారు. గురువారం సాయంత్రం ఐదు గంటల సమయంలో భాస్కరరావు బయటకు వెళ్తూ డబ్బులున్న డెస్కుకు తాళం వేశాడు. మరో ఇద్దరు అక్కడ వేరే కౌంటర్లలో బిల్లులు కట్టించుకుంటున్నారు. తిరిగి రాత్రి తొమ్మిది గంటలకు వచ్చి చూస్తే డెస్క్‌లో ఉన్న రూ.30 వేలు కనిపించలేదు. మీసేవా కేంద్రంలోని సీసీ ఫుటేజ్‌ను పరిశీలించగా బిల్లులు కట్టడానికి వచ్చిన ఒక యువకుడు అక్కడ నిల్చుని అందరూ పనిలో ఉండగా డెస్క్‌కు వెళ్లే కేబుల్స్ రంధ్రంలో చెయ్యి పెట్టి డబ్బు తీసినట్లు గుర్తించారు. భాస్కరరావు ఎస్ఎన్‌పురం పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేశాడు.

ఆస్తి లావాదేవీలను రిజిస్టర్ చేయించుకోండి

- ఒకటో అదనపు సీనియర్ సివిల్ జడ్జి మీనాదేవి



మాట్లాడుతున్న మీనాదేవి

సత్యనారాయణపురం : ఆస్తి లావాదేవీలను తప్పకుండా రిజిస్టర్ చేయించుకోవాలని ఒకటవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎం.మీనాదేవి అన్నారు. ముత్యాలంపాడు గొట్టిముక్కల సూర్యనారాయణరాజు మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలలో శుక్రవారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యాన శుక్రవారం సాయంత్రం న్యాయవిజ్ఞాన సదస్సు జరిగింది. ఆమె మాట్లాడుతూ కొంత మంది ఆస్తుల విలువను తక్కువ చేసి రిజిస్టేషన్ చేయించుకుంటున్నారని అలా చేస్తే భవిష్యత్తులో నష్టం వస్తుందన్నారు. విద్యార్థులు లైసెన్స్ లేకుండా వాహనాలు నడపొద్దన్నారు. వాహనచోదకులు నిబంధనలు పాటించాలని, ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. కార్యక్రమంలో న్యాయవాది రాము, పుష్పలత పాల్గొన్నారు.

రజక చైతన్య సంస్థ చేయూత



జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో సంక్షేమ పథకాల కోసం దరఖాస్తులు అందజేసే పేదలకు ఏపీ రజక చైతన్య సంస్థ చేయూతనందించింది. 56వ డివిజన్ వాంబేకాలనీలో శుక్రవారం జరిగిన జన్మభూమి సభాప్రాంగణం సమీపంలో ప్రత్యేక శిభిరం ఏర్పాటు చేసిన రజక చైతన్య సంస్థ ప్రతినిధులు ప్రజలకు ఉచితంగా దరఖాస్తులు అందజేయడంతో పాటు వాటిని పూర్తి చేసి ఇచ్చారు. కార్యక్రమంలో రజక చైతన్య సంస్థ గౌరవాధ్యక్షుడు జి.వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు పి.గంగయ్య, సింహాచలం, అర్బన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వలివేటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

-అజిత్‌సింగ్‌నగర్

తూర్పు నియోజకవర్గం

నేడు రెండో డివిజన్‌లో జన్మభూమి

భారతీనగర్, జనవరి 5 ఐదో విడత జన్మభూమి రెండవ డివిజన్‌లో శనివారం శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీలోని పరిటాల ఓంకారం కళ్యాణ మండపంలో జరుగుతుందని కార్పొరేటర్ దేవినేని అపర్ణ శుక్రవారం ఒక ప్రకకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి 11 వరకు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర కమిషనర్, నగర మేయర్, ఎమ్మెల్యేలతో పాటు పలువురు అధికారులు పాల్గొంటారని తమ సమస్యలను వారికి దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు.

సంక్షిప్తం

వేదికలో రక్తదాన శిబిరం నేడు

పటమట, జనవరి 5 : నూతన సంవత్సరం, జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్‌ఐ) తూర్పు నగర కమిటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వ హిస్తున్నారు. శనివారం ఉదయం బెంజ్‌సర్కిల్‌లోని వేదిక కల్యాణ మండ పంలో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు డీవైఎఫ్‌ఐ విజయవాడ తూర్పు నగర కార్యదర్శి ఆర్.రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు, కె.ఎస్.లక్ష్మణరావు, చెన్నుపాటి వజీర్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొంటారు.

ఇంటి ముందు ఉంచిన కారు చోరీ

గుణదల, జనవరి 5 : ఇంటి ముందు పార్క్ చేసిన కారు చోరీ అయినట్లు మాచవరం పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. వరలక్ష్మీనగర్లో నివాసం ఉంటున్న మెరుగు ప్రదీప్ డీహెచ్ఎఫ్ఎల్ కంపెనీలో సేల్స్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేస్తుంటాడు. గురువారం రాత్రి డ్యూటీ నుంచి ఇంటికి వచ్చి ఇంటిముందు కారు పార్క్ చేశారు. శుక్రవారం ఉదయం చూసే సరికి ఇంటి ముందు పార్క్ చేసిన వర్ణ కారు కనబడలేదు. 201 1మోడల్ వర్ణకారు చోరీ అయినట్లు మాచవరం పోలీసులకు ప్రదీప్ ఫిర్యాదు చేశాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కారు చోరీ అయినట్లు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మాచవరం పోలీసులు తెలిపారు.

విధులకు ఆటంకం కలిగించిన నిందితుడికి జైలు

విజయవాడ క్రైం, జనవరి 5 : బందోబస్తు నిర్వహిస్తున్న కానిస్టేబుల్‌ను దుర్భాషలాడి, విధులకు ఆటంకం కల్గించిన కేసులో నిందితుడికి రూ.2000 జరిమానా లేదా నాలుగు నెలలు జైలు శిక్ష విధిస్తూ మొదటి స్పెషల్ మేజిస్ట్రేట్ కోర్టు శుక్రవారం తీర్పునిచ్చింది. కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న డి.నాగేంద్ర 2016 అక్టోబర్ 20వ తేదీన లబ్బీపేట, బీఎస్ఎన్ఎల్ క్వార్టర్స్ వద్ద సీఎం రూట్ బందోబస్తు నిర్వహిస్తున్నారు. రాత్రి బీఎస్ఎన్ఎల్ క్వార్టర్ నుంచి వాహనాలు రాకుండా గేటు వేసి తన బైకును అడ్డుపెట్టి విధులు నిర్వహిస్తున్నాడు. బీఎస్ఎన్ఎల్ క్వార్టర్స్‌కు చెందిన తట్టూరి రవి కానిస్టేబుల్‌పై దౌర్జన్యం చేసి, బైకును పక్కకు తోసి, దుర్భాషలాడుతూ విధులకు ఆటంకం కల్గించాడు.

కానిస్టేబుల్ ఇచ్చిన ఫిర్యాదుతో కృష్ణలంక పోలీస్‌స్టేషన్ ఎస్ఐ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేశారు. నిందితుడు నేరం అంగీకరించటంతో మొదటి స్పెషల్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి రమేష్ బాబు రూ.2000 జరిమానా లేదా నాలుగు నెలలు జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు.

మరుగుదొడ్లు వాడితే ఆరోగ్యం

- ర్యాలీలో కలెక్టర్ లక్ష్మీకాంతం
- జన్మభూమి సభల్లో ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, గద్దె రామ్మోహన్, మేయర్ కోనేరు శ్రీధర్



ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులతో వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగంపై నిర్వహించిన అవగాహన ర్యాలీలో కలెక్టర్ లక్ష్మీకాంతం

గుణదల జనవరి 5 : మరుగుదొడ్లు వాడటం వల్ల ఆరోగ్యంగా ఉంటామని లేకుంటే అనారోగ్యాల బారిన పడటం ఖాయమని కలెక్టర్ లక్ష్మీకాంతం అన్నారు. ఐదో విడత జన్మభూమి-మన ఊరు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల చుట్టుపక్కల ఉన్న ప్రైవేట్ కళాశాలలకు చెందిన మూడు వేల మంది విద్యార్థులు మరుగుదొడ్లను వాడదాం- ఆరోగ్యవంతంగా జీవిద్దామంటూ ప్రదర్శన నిర్వహించారు. ఎస్ఆర్ఆర్ కళాశాల నుంచి సీతారామపురం వరకు శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. లక్ష్మీకాంతం మాట్లాడుతూ...మరుగుదొడ్ల వాడకం విషయం బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయడం నేరమనే అంశాలపట్ల యువత అవగాహన ఉండాలని చెప్పారు. ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ఈవిషయమై గ్రామాల్లో నివసిచే వారిలో చైతన్యం తీసుకొచ్చేందుకు ర్యాలీలు నిర్వహించాలని కోరారు. స్వచ్ఛభారత్ నిర్వహణలో జిల్లాను మొదటి స్థానంలో ఉంచేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఇంటర్మీడియట్ ఆర్ఐవో .రెడ్డి, ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వెలగాజోషి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.రాజారావు తదితరులు పాల్గొన్నారు.

పింఛన్‌దారులు పెరిగారు

కృష్ణలంక : ప్రజా సంక్షేమానికి రోజుకు 18 గంటలు పని చేసే ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక్కరేనని శాసనమండలి విప్ బుద్దా వెంకన్న అన్నారు. కృష్ణలంక పొట్టి శ్రీరాములు హైస్కూల్ ఆవరణలో ఐదో విడత జన్మభూమి శుక్రవారం జరిగింది. వెంకన్న మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రన్న బీమా సథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు భరోసా కల్పిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ 30 ఏళ్ల నుంచి ఇప్పటి వరకు ఇచ్చిన పెన్షన్లు వందల్లో వుంటే మూడున్నరేళ్లకాలంలో చంద్రబాబు వాటిని లక్షల్లోకి తీసుకెళ్లారన్నారు. అనంతరం గద్దె సొంత నిధులతో డివిజన్‌లోని బాలింతలకు సీమంతం నిర్వహించారు. డివిజన్‌లో పలు సమస్యలపై సీపీఎం నాయకులు భాను, రంగారావులు బుద్ధా వెంకన్న, గద్దె రామ్మోహన్‌లకు వినతిపత్రాలు సమర్పించారు. సగర కార్పొరేషన్ చైర్మన్ ఏడుకొండలు, నోడల్ ఆఫీసర్ కోటేశ్వరరావు, ఏఎస్ఓ ఉదయ్‌భాస్కర్, కార్పొరేటర్లు గొరిపర్తి నర్సింహారావు, నజీర్, చెన్నుపాటి గాంధీ, టీడీపీ నాయకులు ముమ్మనేని ప్రసాద్, చెన్నుపాటి ఉషారాణి, వెన్నా శంకర్, భావన్నారాయణ, మహ్మద్ హాజీ, వేములపల్లి రంగారావు, వేముల దుర్గారావు, కోడూరు రామకృష్ణ, మోటేపల్లి చిన్నా తదితరులు పాల్గొన్నారు.

ఏడాదికొకసారి వచ్చే పండుగ జన్మభూమి

పటమట, జనవరి 5 : సంవత్సరానికి ఒక్కసారి వచ్చె పండగ జన్మభూమి, ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజలు తమ సమస్యలు పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. 12వ డివిజన్ దర్శిపేటలో శుక్రవారం జరిగిన జన్మభూమిలో ఆయన మాట్లాడుతూ ఎంతో దూరదృష్టి కల నాయకుడు చంద్రబాబు అన్నారు. కలెక్టర్ బి.లక్ష్మీకాంతం, మేయరు కోనేరు శ్రీధర్ మాట్లాడుతూ ప్రజలందరూ జన్మభూమి కార్యక్రమాల ఫలాలు అందుకోవాలని కోరారు.

డివిజన్‌లో డ్వాక్రా సంఘాలకు రూ.4 కోట్ల 10 లక్షలను రుణాలుగా అందించారు. డివిజన్‌లోని తొమ్మిది మందికి అభయహస్తం పింఛన్లను పంపిణీ చేశారు. అలాగే డివిజన్‌లోని 32 మంది గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. కార్పొరేటర్ కర్నా రమాదేవి, చెన్నుపాటి గాంధీ, వీరంకి డాంగేకుమారి, చెన్నుపాటి ఉషారాణి, ముమ్మనేని ప్రసాద్, డివిజన్ పార్టీ నాయకులు బాబి, చిట్టా నిర్మల, గల్లా సదాశివరావు, అధికారులు ఐజక్ ప్రభాకర్, శివరావు, చంద్రశేఖర్, ఉదయభాస్కర్, సుబ్బారెడ్డి, పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, వేదికపై ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, కార్పొరేషన్ చైర్మన్ ఏడుకొండలు, కార్పొరేటర్ గొరిపర్తి నర్సింహారావు



జన్మభూమి సభలో అర్జీలు ఇస్తున్న 12వ డివిజన్ వాసులు

ప్రభుత్వాసుపత్రి వద్ద స్పీడ్ బ్రేకర్లు వేయాలి



భారతీనగర్ జనవరి 5 : ప్రభుత్వాసుపత్రి సర్వీస్ రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారింది. ఈ రోడ్డులో వాహనాలు వేగంగా దూసుకువస్తున్నాయని పాదచారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది ప్రధాన సర్వీస్ రోడ్డు . ఇక్కడ పలు కార్లు మెకానిక్ షెడ్స్, సిద్ధార్థ మెడికల్ కాలేజీ ఉంది. దీనితో నిత్య వాహనాలతో రద్దీగా ఉంటుంది. జిల్లాలోని అతిపెద్ద ప్రభుత్వాసుపత్రి ఇక్కడే ఉండటంతో నిత్యం వందలాది మంది రోగులు వస్తుంటారు. వారు ఈ రోడ్డు దాటాలంటే భయపడుతున్నారు. గతంలో ఆసుపత్రి సమీపంలో స్పీడ్ బ్రేకర్ ఉండేదని, కొత్తగా రోడ్డు వేయడంతో అవి రోడ్డులో కలిసిపోయాయనిస్థానికులు తెలియజేస్తున్నారు. ప్రభుత్వాసుపత్రి ఎదుట స్పీడ్‌బ్రేకర్లు వేయాల్సిందిగా స్థానికులు కోరుతున్నారు.

పిల్లల్ని బడికి పంపించండి



సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ దేవినేని అపర్ణ

భారతీనగర్, జనవరి 5 : పిల్లల్ని సక్రమంగా బడికి పంపించండని రెండో డివిజన్ కార్పొరేటర్ దేవినేని అపర్ణ అన్నారు. ఇఎస్ఐ ఆసుపత్రి సమీపంలోని దాసరి వెంకట గిరిధర్‌కుమార్ అవంతిక నగర పాలక సంస్థ పాఠశాల స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. దేవినేని అపర్ణ మాట్లాడుతూ చదువులో సక్రమంగా రాణిస్తే రాబోయే రోజుల్లో ఉన్నత స్థాయికి చేరుతారన్నారు. కో ఆర్డినేటర్ రాజేష్, ఎస్ఎంసీ చైర్మన్ లక్ష్మి, వైస్ చైర్మన్ ప్రకాష్, స్కూల్ హెచ్ఎం ప్రశాంతి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆదరణ చూసి ఓర్వలేకే వైసీపీ ఆరోపణలు : టీడీపీ

చిట్టినగర్ జనవరి 5 : టీడీపీ చేస్తున్న అభివృద్ధిని, ప్రజాదరణను చూసి ఓర్వేలేక వైసీపీ నేతలు ఆరోపణలు చేస్తున్నారని టీడీపీ నగర ఉపాధ్యక్షుడు, కృష్ణకిషోర్, నగర కార్యనిర్వాహక కార్యదర్శి పి.రాజా అన్నారు. మంత్రి లోకేష్, ఎమ్మెల్సీ బుద్దా వెంకన్నపై అవాకులు, చవాకులు పేలితే సహించబోమని హెచ్చరించారు. శుక్రవారం సొరంగం రోడ్డులోని కార్యాలయంలో వారు విలేఖర్ల సమావేశం నిర్వహించారు. అభివృద్ధికి పాటుపడుతున్న మంత్రి లోకేష్, ఎమ్మెల్సీ వెంకన్నపై విమర్శలు మానాలని హితవు పలికారు. సమావేశంలో టీడీపీ సీనియర్ నేత దామోదరరావు, 33వ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, 32వ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎస్.కె.సుభానీ తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా నలందలో సంక్రాంతి ఫెస్ట్



వాలుజడ పోటీల్లో చిన్నారులు


వంటకాల పోటీల్లో పాల్గొన్న మహిళలు


పంచెకట్టు కట్టి ..


పల్లెసీమలో పట్నం పిల్ల



పటమట, జనవరి 5 : స్థానిక నలంద విద్యానికేతన్‌లో శుక్రవారం సంక్రాంతి ఫెస్ట్ 201 వేడుకగా సాగింది. మహిళలు, విద్యార్థుల ఎ తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారులకు సూపర్ కిడ్స్ కాంటెస్ట్, మహిళలకు రంగోళి, మెహందీ, వాలుజడ, వంటకాలు పోటీలు, హ్యాపీ ఫ్యామిలీ వంటి అంశాలలో పోటీలు నిర్వహించారు. మెహందీ, రంగోళి, ఫ్యాషన్ షోలకు మహిళలు నుంచి విశేష స్పందన లభించింది. స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మాదల పద్మజ మాట్లాడుతూ నలంద విద్యానికేతన్‌లో జరిగే వేడుకలలో విద్యార్థులనే కాకుండా వారి తల్లిదండ్రులను భాగస్వాములను చేస్తూ, వారిలో ప్రతిభను వెలికితీయటమే పోటీల ప్రధాన లక్ష్యమన్నారు. విజేతలందరికి బహుమతులు అందజేశారు.



ముత్యాల ముగ్గులు


మెహంది పోటీల్లో మహిళామణులు



అయ్యప్పనగర్, పటమట, ఆటోనగర్, పటమటలంక, బెంజ్‌సర్కిల్, భారతీనగర్ మొగల్రాజపురం, గుణదల, కృష్ణలంక, రాణిగారితోట, లబ్బీపేట తదితర ప్రాంతాల్లో సమస్యలు మీ దృష్టికి వచ్చిన వెంటనే ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. క్లుప్తంగా సమస్య రాసి, మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నెంబర్ 9985411602

అడ్డు తీయరూ!

ఏడో రోడ్డులోని బాలాజీ గ్రాండ్ అపార్ట్‌మెంట్ దగ్గర భవన నిర్మాణ సామాగ్రిని రోడ్డుపైనే పడవేశారు. దీనితో రాకపోకలకు ఇబ్బందిగా తయారైంది.

- దుర్గాప్రసాద్ (స్థానికుడు)



సమాధానం : సమస్యను పరిశీలించి, తగు చర్యలు తీసుకుంటాం

- తులసీరాజన్ (అధికారి)

డ్రైయిన్‌లో పూడిక తీయండి

పటమట డొంకరోడ్డులో డ్రెయిన్లు వ్యర్థాలతో పూడుకుపోయాయి. దీని వల్ల దోమలు పెరుగుతున్నాయి. పూడిక తీసి శుభ్రం చేయండి

- ఆళ్ల వెంకటేశ్వరరావు (స్థానికుడు)

సమాధానం : సమస్యను శనివారం ఉదయం పరిష్కారిస్తాం

- జానకీరామ్ (శానిటరీ ఇన్‌స్పెక్టర్)



సంక్షిప్తం

రోడ్డు పనులు ప్రారంభం

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్


రోడ్డుకు మరమ్మతులు

భారతీనగర్, జనవరి 5 : మూడో డివిజన్‌లోని సున్నంబట్టీల సెంటర్ సమీపంలో మిథిలా నగర రోడ్లు పనులు తిరిగి ప్రారంభమయ్యాయి. ఇటీవల ఆంధ్రజ్యోతిలో ఈ రోడ్లపై రాకపోకలు సాగేదెలా...! శీర్షికతో వచ్చిన కథనానికి స్పందించిన అధికారులు శుక్రవారం మిథిలానగర్ రోడ్డు పనులు ప్రారంభించి పూర్తి చేశారు. స్థానికులు ఆంధ్రజ్యోతి అభినందనలు తెలిపారు.

వృద్ధులకు అన్నదానం


సున్నపుబట్టీల సెంటర్ ఇందిరానగర్‌లో వృద్ధులకు అన్నదానం చేస్తున్న క్లబ్ సభ్యులు

మొగల్రాజపురం, జనవరి 5: విజయవాడ లయన్స్ క్లబ్ సామరస్య ఆధ్వర్యంలో మొగల్రాజపురం సున్నపబట్టీలు ఇందిరానగర్‌లో శుక్రవారం వృద్ధులకు అన్నదానం చేసినట్టు క్లబ్ అధ్యక్షురాలు ఆర్.శ్రీలక్ష్మీదేవి తెలిపారు. ముఖ్య అతిథులుగా జీఎస్‌టీ నాయకులు సుభాష్‌బాబు, మొదటి వైస్ గవర్నర్ ఎ.కోటిరెడ్డిలు ముఖ్య అతిథులుగా విచ్చేసి లయన్స్ సేవలను వివరించారు. కార్యక్రమంలోఆర్‌సీలులయన్ దివ్యవాణి, జెడ్‌సీ లక్ష్మీపార్వతి, టి.స్వర్ణకుమారి, జి.లక్ష్మి, కె. శారద, ఎం. సీతారత్నం, ఎన్. ధనలక్ష్మి, పాల్గొన్నారు.

విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభం

గాంధీనగర్ : ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టిన విద్యుత్ సంస్కరణల కారణంగా రాష్ట్రానికి మిగులు విద్యుత్‌తో పాటు, నాణ్యమైన కరెంట్‌ను అందించ గలుగుతున్నామని, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి కళా వెంకట్రావు పేర్కొన్నారు. గాంధీనగర్ అలంకార్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌ను మంత్రి కళా వెంకట్రావు శుక్రవారం ప్రారంభించారు.

గన్నవరం నియోజకవర్గం

దివ్యాంగులకు సేవా దైవానికి చేసినట్టే

దావాజీగూడెం(గన్నవరం) జనవరి 5: దివ్యాంగులకు చేసే సేవా దైవానికి చేసినట్లేనని వీరవల్లి విశ్వభారతి పాఠశాల కరస్పాండెంట్ ఎస్‌డి లాల్ అన్నారు. దావాజీగూడెం స్పందన ప్రత్యేక అవసరాల బాలల పాఠశాల విద్యార్థులకు శుక్రవారం యూనిఫాం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ఎస్ రజిత అధ్యక్షత వహించగా. లాల్ మాట్లాడుతూ దివ్యాంగులకు చేసే సేవలో ఆత్మ సంతృప్తి కలుగుతుందన్నారు. సేవా దృక్పదంతో ప్రతి ఒక్కరు ముందుకు రావాలని సూచించారు. హెల్పింగ్ హ్యాండ్స్ డిఎడ్ కళాశాల డైరెక్టర్ వి.అమల్‌దాస్, ప్రిన్సిపాల్ అనుదీప్, ఛైర్మన్ ఎస్ వెంకట్ పాల్గొన్నారు.

వార్తలు



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వంశీ

పాతపాడు సర్పంచ్‌కి పితృవియోగం

పాతపాడు (విజయవాడ రూరల్), జనవరి 5: పాతపాడు సర్పంచ్ ధారవతు హరినాయక్‌కు పితృవియోగం కలిగింది. హరినాయక్ తండ్రి బాలూ నాయక్ (86) గుండెపోటుతో గురువారం అర్ధరాత్రి మృతి చెందారు. ఎమ్మెల్యే వంశీ మోహన్ బాలూ నాయక్ భౌతికకాయాన్ని శుక్రవారం సందర్శించి నివాళులర్పించారు. భౌతికకాయాన్ని సందర్శించిన వారిలో టీడీపీ పాతపాడు గ్రామ అధ్యక్షుడు బెజవాడ రామకోటయ్య, నీటి సంఘం అధ్యక్షుడు బెజవాడ వానాపతి తదితరులు ఉన్నారు.

రేపు టెన్త్ విద్యార్థులకు మోడల్ టెస్ట్

హనుమాన్‌జంక్షన్, జనవరి 5: ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ఆదివారం మోడల్‌టెస్ట్ నిర్వహించనున్నట్టు సంఘం మండల అధ్యక్షకార్యదర్శులు ఎమ్.ఎస్.ఆర్ ప్రసాద్, వి.రవిబాబు తెలిపారు. విజయవాడ రోడ్డులోని గీతాంజలి జూనియర్ కళాశాలలో తెలుగు, ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు విడి విడిగా పరీక్ష ఉంటుందని వివరించారు. అన్ని సబ్జెక్టులకు కలిపి 100 మార్కులకు గంటన్నర కాలపరిమితితో పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల పదోతరగతి విద్యార్థులు అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

బీమా పరిహారం వెంటనే అందించాలి

హనుమాన్‌జంక్షన్, జనవరి 5: బాపులపాడు మండలంలోని మినుము రైతులకు 2016-17కు సంబంధించి బీమా పరిహారం అందని రైతులందరికి తక్షణం బీమా సొమ్ము అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మండల కాంగ్రెస్ బీసీ సెల్ కన్వీనర్ పడకల శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం ఇక్కడి విలేకరులతో మాట్లాడుతూ మండలంలో మొత్తం 1800 మంది రైతులు పంటల బీమా ప్రీమియం చెల్లించారని, అందులో కేవలం 750మందికి మాత్రమే బీమా కంపెనీవారు పరిహారం చెల్లించారని తెలిపారు. ఇంకా వెయ్యిమందికి పైగా రైతులకు కోటి రూపాయలకు పైగా పరిహారం చెల్లించాల్సి ఉన్నా, అదిగో ఇదిగో అంటూ తాత్సారం చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం ఈ విషయంలో కలుగజేసుకుని బీమా పరిహారం అందరికి అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



కానుమోలు సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్



ఆత్కూరులో చంద్రన్న సంక్రాంతి కానుక అందజేస్తున్న ఎంపీపీ ఇందిర, తదితరులు



స్కాలర్‌షిప్‌లు అందజేస్తున్న ఎంపీపీ కవిత, జడ్పీటీసీ లక్ష్మీదుర్గ

రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాల అమలు

హనుమాన్‌జంక్షన్ రూరల్, జనవరి 5: కుల మత రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నదే తెలుగుదేశం ప్రభుత్వం లక్ష్యమని గన్నవరం శాసనసభ్యులు వల్లభనేని వంశీమోహన్ అన్నారు. శుక్రవారం బాపులపాడు మండలం కానుమోలులో జరిగిన జన్మభూమి గ్రామ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా పింఛన్లు మంజూరు చేశారు. గ్రామ వైసీపీ అధ్యక్షులు ఎనికేపల్లి శ్రీనివాసరావు తల్లి సావిత్రమ్మకు, ఆయన వదిన నాగమణిలకు వితంతు పెన్షన్లు మంజూరు చేసి రుజువు చేశారు. తక్షణ సాయంగా రూ.4 వేలు వంశీ అందించారు. గ్రామానికి చెందిన మరో వైసీపీ నేత తల్లికి కూడా వృద్ధాప్య పింఛను మంజూరు చేయడంతో సభలో ప్రజానీకం హర్షం వెలిబుచ్చారు. అనారోగ్యంతో ఇబ్బందిపడుతున్న కాలిదాసు దుర్గకు వంశీ రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. కానుమోలు హైస్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలను వంశీమోహన్ తిలకించి అభినందించారు. ఎంపీపీ తుమ్మల కోమలి, గ్రామ సర్పంచ్ కాటుమాల థెరిస్సా, ఎంపీటీసీ పొన్నంపల్లి రూప, మాజీ ఎంపీపీ తట్టి అర్జునరావు, బాపులపాడు మండల తెలుగుదేశం పార్టీ కార్యదర్శి చెన్నుబోయిన శివయ్య,ఎ వేగిరెడ్డి పాపారావు, వెలుగు ఏపీఓ గురవయ్య, డిప్యూటి తహసీల్దార్ మోహనరావు, పాల్గొన్న సభకు ఎంపీడీఓ ఆర్ వేకశరెడ్డి నాయకత్వం వహించారు. పెరికీడు సభ ఎంపీడీఓ నిర్వహించారు. కాగా ఓగిరాల ఆర్‌ఏపేట గ్రామాల్లో తహసీల్దార్ కె.గోపాలకృష్ణ ఆధ్వర్యంలో గ్రామసభలు జరిగాయి. సర్పంచ్‌లు వేగిరెడ్డి ప్రసన్న, నన్నపనేని సరోజని సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఉంగుటూరు మండలంలో...

ఉంగుటూరు, జనవరి 5: మండలంలో ఆత్కూరు, వెన్నూతల, ఎలుకపాడు గ్రామాల్లో శుక్రవారం జన్మభూమి-మాఊరు గ్రామసభలు నిర్వహించారు. ఎంపీడీవో ప్రసాద్, తహసీల్దార్ శ్రీనివాసరావుల సారధ్యంలో రెండు బృందాలుగా నిర్వహించిన ఈ గ్రామ సభల్లో ఎంపీపీ ఇందిర మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తూ ప్రజల వద్దకు పాలన తీసుకురావలనే గ్రామ సభలు నిర్వహిస్తుందన్నారు. ఆత్కూరులో ఇటీవల గ్రామాభివృద్ధి చేసేందుకు చెరువు గట్లపై ఉన్న ఆక్రమణ దారులను తొలగించడంతో తమకు నివేశ స్థలాలు కేటాయించాలని అధికారులను నిలదీశారు. దీంతో కొద్ది సేపు ఆప్రాంతం ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. జన్మభూమి కార్యక్రమాలు ముగిసిన తరువాత ఎమ్మెల్యే వంశీ సమక్షంలో రెవెన్యూ అధికారులు, నిర్వాసితులు చర్చించి స్థలాలు పంపిణీకి చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ శ్రీనివాసరావు హామీ ఇవ్వడంతో నిర్వాసితులు శాంతించారు. అనంతరం గర్భిణీలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఆత్కూరు గ్రామంలో చంద్రన్న బీమా 19 మందికి రూ.26లక్షలు, 157మంది విద్యార్థులకు రూ.1.87లక్షలు చంద్రన్న స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. మూడు గ్రామాలనుంచి 560 అర్జీలు వచ్చాయి. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ఆర్.యుగందర్, వైస్‌ఎంపీపీ ఆర్నేపల్లి సింహాచలం, ఈవోపీఆర్‌డి నరసింహారావు, ఆయా గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జన్మభూమి కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జన్మభూమి గ్రామ సభల్లో ఎమ్మెల్యే వంశీ



జన్మభూమి ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎండీఓ కొడాలి అనురాధ

గన్నవరం మండలంలో...

చిక్కవరం(గన్నవరం) జనవరి 5: ప్రజల సమస్యల పరిష్కారానికి జన్మభూమి కార్యక్రమం చక్కని వేదిక అని ఎంపీపీ పట్రా కవిత పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని గొల్లనపల్లి, చిక్కవరం, బిబిగూడెం గ్రామాల్లో జరిగిన జన్మభూమి సభల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు సంతృప్తికర పాలన అందిస్తున్నట్లు చెప్పారు. జడ్పీటీసీ మరీదు లక్ష్మీదుర్గ మాట్లాడుతూ రైతు, కార్మిక, ఉద్యోగ, విద్యార్థి, మహిళా సంక్షేమానికి సీఎం పెద్ద పీట వేశారని చెప్పారు. మండల ప్రత్యేకాధికారి సుధాకర్ ఆధ్వర్యంలో గొల్లనపల్లిలో జరిగిన సభలో గ్రామస్తులు అర్జీలు అందజేశారు. క్వారీ లారీల వల్ల ఇబ్బందులు పడుతున్నామని, మందకండెం భూములు పంచాలని కోరారు. చిక్కవరం పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన సభలో ఎంపీడీవో ఇందిరా ప్రియదర్శినికి గ్రామంలో మరిన్ని పెన్షన్‌లు మంజూరు చేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. బిబిగూడెంలో వేదిక వద్ద సీఎం సందేశాన్ని ల్యాప్ ట్యాప్ ద్వారా గ్రామస్తులు చూసేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో సీమంతాలు జరిగాయి. తహసీల్దారు మాధురీ, ఏవో తేజశ్వి, ఎంపీటీసీ సభ్యురాలు బర్రె పాప, సర్పంచ్‌లు జయకాంతమ్మ, మహలక్ష్మీ, తమ్మిశెట్టి రఘుబాబు, బ్రహ్మయ్యలింగం చెరువు సాగునీటి సంఘం అధ్యక్షుడు అన్నే లక్ష్మణరావు, బిబిగూడెం మాజీ సర్పంచ్ బోయపాటి బసవపూర్ణయ్య, పార్టీ నాయకులు కోటగిరి వెంకట్రావు, జగన్నాధరావు, బర్రె రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నిడమానూరులో..

గుణదల జనవరి 5: తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేస్తున్న జన్మభూమి కార్యక్రమం పేదలకు వరం లాంటిదని జడ్‌పీటీసీ కందిమళ్ల అంజనీకుమారి అన్నారు. శుక్రవారం నిడమానూరులో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె స్థానికులను ఉద్దేశించి మాట్లాడుతూ...పేదలకోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు సద్వినియోగం చేసుకునేందుకు జన్మభూమి వేదికగా ఉపయోగపడుతుందని తెలిపారు.. ఏ సమస్య ఉన్నా ఆయాశాఖల అధికారులకు తెలియజేసేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. తద్వారా పేదలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఎండీవో కొడాలి అనురాధ మాట్లాడుతూ...గత జన్మభూమిలో పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఐదో విడత జన్మభూమి పూర్తయ్యేలోపుగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం అర్హులైన పేదలకు సంక్రాంతి కానుకను పంపిణీ చేశారు. నిడమానూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లాలో ఉన్నత పాఠశాలగా తీర్చిదిద్దడానికి తగిన చర్యలు తీసుకుంటున్నామని ఎంఈఓ వెంకటరత్నం తెలిపారు. కార్యక్రమంలో ఎంఆర్‌ఓ ఎ.రవీంద్ర, ప్రత్యేక అధికారి మనోహర్, గ్రామ స్పెషల్ ఆఫీసర్ మురళీకృష్ణ, గ్రామ కార్యదర్శి శ్రీధర్, గ్రామ టీటీపీ అధ్యక్షులు ఐనంపూడి వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు కందిమళ్ల ఆంజనేయులు, మండల టీడీపీ అధ్యక్షుడు కొల్లా ఆనంద్, యుగంధర్, వేములపల్లి వెంకటేశ్వరరావు(బోసు), పంచాయతీ సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గూడవల్లిలో...

గూడవల్లిలో గర్భిణీలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని ఓ రైతుకు ఎండీవో, జడ్పీటీసీ, ఎంఆర్‌వోలు ట్రాక్టర్‌ను అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కందిమళ్ళ అంజనీకుమారి, ఎండీవో కొడాలి అనురాధ, ఎంఆర్‌ఓ ఎ.రవీంద్ర, ఎంఈఓ వెంకటత్నం, ప్రత్యేక అధికారి మనోహర్, టీడీపీ నాయకులు కందిమళ్ళ ఆంజనేయులు పంచాయతీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంచాలి

గన్నవరం, జనవరి 5: విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంచి వారికి నగదు బహుమతులు అందజేస్తున్న అధ్యాపకురాలు జ్యోతి భాస్కర్ అభినందనీయుడని విద్యావేత్త కొడాలి రాజేశ్వరీ అన్నారు. శుక్రవారం స్థానిక వీకేఆర్ కళాశాలలో విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందించేందుకు రూ.40వేలు సమకూర్చిన జ్యోతి భాస్కర్ అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల శ్రేయస్సు కోసం కృషి చేసే వారు కొందరే ఉంటారని చెప్పారు. జ్యోతి భాస్కర్‌ను పూలమాలతో, శాలువాలతో సత్కరించారు. ప్రతి సంవత్సరం మెరిట్ విద్యార్థులకు రూ.40వేలు ప్రోత్సాహకాలు ఇవ్వటం జరుగుతుందని చెప్పారు. సన్మాన గ్రహీత జ్యోతి భాస్కర్ మాట్లాడుతూ మంచి ర్యాంకులు సాధించాలని విద్యార్థులకు సూచించారు.

ప్రతి విద్యార్థి ఉన్నతంగా ఎదిగి సమాజానికి సేవలందించాలని చెప్పారు. అధ్యాపకులు అడవి నాగరాణి, ప్రసాద్ బాబు, సిబ్బంది స్వర్ణమంజు పాల్గొన్నారు.



జ్యోతి భాస్కర్‌ను సన్మానిస్తున్న డాక్టర్ రాజేశ్వరి

ఆంధ్రజ్యోతి 5
విజయవాడ • శనివారం 6 జనవరి 2018
www.andhrajyothy.com

పులిపర్తి కోటేశ్వరరావుకు అరుణ ట్రస్ట్ ఆర్థిక సాయం

గన్నవరం, జనవరి 5: దావాజీగూడెం గ్రామానికి చెందిన పులిపర్తి కోటేశ్వరరావు ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆయన కుటుంబ సభ్యులకు వల్లభనేని అరుణ -రమేష్‌చంద్ మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని శుక్రవారం వైస్ ఎంపీపీ గొంది పరందామయ్య అందజేశారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ఆ కుటుంబ పరిస్థితి ఎమ్మెల్యేకు వివరించగా ఆయన ఆర్థిక సహాయం అందజేస్తానని హామీ ఇచ్చారు. మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి గొంది శివకోటేశ్వరరావు, ఎస్సీసెల్ అధ్యక్షులు చెల్లి నాగరాజు గ్రామ పార్టీ అధ్యక్షుడు తోటకూర రాగూర్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో కానరాని ప్రాథమిక వైద్యం

- మచ్చుకైనా కనిపించని ఫస్ట్‌ఎయిడ్ కిట్
- ఏదైనా ప్రమాదం జరిగితే మండలానికి వెళ్లాల్సిందే
- ఇదీ గ్రామాల్లో పాఠశాలల్లో వైద్యం పరిస్థితి

హనుమాన్‌జంక్షన్, జనవరి 5: ప్రభుత్వపాఠశాలల్లో విద్యార్థుల చదువు, ఇతర మౌలిక వసతులకు ప్రభుత్వం కోట్లు వెచ్చిస్తున్నా పాఠశాలల్లో ప్రథమచికిత్స కిట్లు కూడా అందుబాటులో లేక పలుచోట్ల విద్యార్థులకు ఇబ్బంది తప్పటం లేదు. ఉచితంగా దుస్తులు, మధ్యాహ్నం భోజనం ఏర్పాటు, పుస్తకాలను ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. ఏదైనా ప్రమాదవశాత్తు విద్యార్థులు గాయపడితే ప్రథమచికిత్స అందించటంలో దృష్టిసారించటం లేదు.

● గ్రామీణ ప్రాంతాల్లో కనీస వైద్య సదుపాయం కరువు

గ్రామీణప్రాంతాల్లో కనీసవైద్యసదుపాయం సక్రమంగా అందడం లేదు. ఎవరైనా ప్రమాదంలో గాయపడితే అందుబాటులో ప్రాథమిక చికిత్స అందుబాటులో లేకపోవడంతోమండల కేంద్రానికి ఉరుకులు, పరుగులపై వస్తున్నారు. బాపులపాడు మండలంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలు మొత్తం 77 ఉన్నాయి. ఈ పాఠశాలల్లో దాదాపు 10 వేలకు పైగా విద్యార్థులు చదువుతున్నారు. వీరిలో చాలామందికి ప్రాథమిక వైద్యం అందని పరిస్థితి. ప్రతి గురువారం ఏఎన్ఎంలు పాఠశాలలను సందర్శించి అక్కడ విద్యార్థులకు ఆరోగ్యపరీక్షలు నిర్వహించాలి. కాని ఎక్కడా జరగటం లేదు.

కిట్లు అవసరం: ఎంఈవో కె.ఎస్ జాన్సన్

ప్రతిపాఠశాలకు ప్రథమచికిత్స కిట్ ఉండాలి. అయితే మూడేళ్ల క్రితం పాఠశాలలకు కిట్లు ఇచ్చారు. తరువాత వాటి గురించి ఎవరు పట్టించుకోలేదు. కొంతమంది ప్రధానోపాధ్యాయులు చొరవ తీసుకుని కాటన్, ఇతర ప్రాథమిక చికిత్సకు కావాల్సిన వాటిని సమకూర్చుకున్నారు. కిట్ల అవసరం గురించి ఉన్నతాధికారులకు వివరిస్తాం.



ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిద్దాం..

గుణదల, జనవరి 5: ప్లాస్టిక్ వస్తువులు, క్యారీబ్యాగ్‌ల వాడకాన్ని తగ్గించకపోతే కాలుష్య కోరల్లో చిక్కుకుపోవడం ఖాయమని విజయవాడ రూరల్ మండల తహసీల్దార్ ఎ.వీంద్ర అన్నారు. ఎస్ఆర్ఆర్ కళాశాల ఎన్ఎస్ఎస్-2 విభాగం ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన ర్యాలీ ఎనికేపాడులో శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంఆర్ఓ ఎ.రవీంద్ర మాట్లాడుతూ, వేడి పదార్థాలను ప్లాస్టిక్ వస్తువుల్లో భద్రపరచి వాటిని తినడం వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. వాడిపడేసిన ప్లాస్టిక్ కవర్లు భూమిలో కలిసిపోకుండా వేడిని పుట్టించడం జరుగుతుందని చెప్పారు. ఎస్ఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ వెలగా జోషి మాట్లాడుతూ, నిత్యావసర సరుకులు తెచ్చుకోవడానికి వెళ్లే వారు వారి వెంట గన్నీసంచులు, కాటన్, జౌళి,క్లాగితం సంచులను వెంటపెట్టుకుని తీసుకెళ్లాలని సూచించారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిద్దాం-కాలుష్యాన్ని తరిమికొడదాం అంటూ పురవీధుల్లో నినాదాలు చేస్తూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ వాడకం వల్ల వచ్చే నష్టాలను వివరిస్తూ విద్యార్థులు వేసిన వేషధారణలు ర్యాలీలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.హరిప్రసాద్, ఎనికేపాడు పంచాయతీ కార్యదర్శి బొమ్మసాని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



ప్లాస్టిక్ కవర్లు వాడవద్దు అంటూ ఎనికేపాడులో ర్యాలీ చేస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు


వేలేరులో ఓడీఎఫ్ ర్యాలీని నిర్వహిస్తున్న పాఠశాల విద్యార్థులు

వేలేరులో ఓడీఎఫ్ ర్యాలీ

హనుమాన్ జంక్షన్ రూరల్ జనవరి 5: ఆత్మగౌరవ దీక్షల్లో భాగంగా శుక్రవారం బాపులపాడు మండలం వేలేరులో ఓడీఎఫ్ ర్యాలీ నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్యామలరావు, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల పీఈటీ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించి మరుగుదొడ్లపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు, ఉపాధ్యాయులు, మండలంలో పలు గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు.


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సర్పంచ్ ఆదిలక్ష్మి తదితరులు

అంబేద్కర్ జీవితం భావితరాలకు మార్గదర్శకం

ముస్తాబాద(గన్నవరం) జనవరి 5: బీఆర్ అంబేద్కర్ జీవితం భావితరాలకు మార్గదర్శకమని సర్పంచ్ కైలే ఆదిలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం ముస్తాబాద మర్రిచెట్టు సెంటర్‌లో అంబేద్కర్ క్యాలెండర్ నిర్వాహకుడు అన్నవరపు అవినాష్ ప్రచురించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను సర్పంచ్, కె.వద్దయ్య ఆవిష్కరించారు. అంబేద్కర్ ఆలోచనలతో యువత ముందుకు సాగాలని చెప్పారు. దళిత బహుజనులకు, మహిళలకు ఆయన చేసిన సేవలు గొప్పవని చెప్పారు. కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ నాయకులు కైలే శివకుమార్, బోడపాటి రవికుమార్, కైలే రాంబాబు, మేడేపల్లి కోటయ్య, కూరేటి జాన్, కైలే రాజశేఖర్, వేము శివకుమార్, బండారు జయబాబు, పుల్లెల్లి బసవయ్య పాల్గొన్నారు

పేదలకు ఆదరణ సీఎం సహాయనిధి

గన్నవరం, జనవరి 5: పేదలకు సీఎం సహాయనిధి ఎంతో ఆదరణగా ఉంటుందని ఎమ్మెల్యే వంశీ అన్నారు. స్థానిక గౌడపేటకు చెందిన అంగిరేకుల వెంకట నర్సమ్మ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఎమ్మెల్యేను ఆశ్రయించగా సీఎం సహాయనిధి రూ.1.40 లక్షలు మంజూరు చేయించి ఆ చెక్కును శుక్రవారం అందజేశారు. ఎస్సీ కాలనీకి చెందిన పొలిమేర దావీద్‌కు రూ.1.10 లక్షల చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీ మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న ప్రతి ఒక్కరిని సీఎం సహాయనిధి ఆదుకుంటుందన్నారు. అందరూ ఆరోగ్యంగా ఉండటంమే సీఎం చంద్రబాబు లక్ష్యమని చెప్పారు. వైస్ ఎంపీపీ గొంది పరందామయ్య, టీడీపీ నాయకులు తోటకూర రాగూర్, రావర్ల లక్ష్మీ, చిట్టిబాబు, గొంది నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.


సీఎం సహాయనిధి అందజేస్తున్న ఎమ్మెల్యే వంశీ

తంబి మహోత్సవాల్లో నవదిన ప్రార్థనలు

పెద అవుటపల్లి(ఉంగుటూరు) జనవరి 5: ప్రభువు ఆత్మతో గురువులు ఆధ్యాత్మికంగా సిద్ధపాటు కావాలని కొండపావులూరు విచారణ గురువులు పోలిమెట్ల థామస్ అన్నారు. తంబి తిరునాళ్ల సందర్భంగా జరుగుతున్న నవదిన ప్రార్థనలు శుక్రవారం రెండోరోజు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా క్రైస్తవ మత గురువులు దివ్యబలిపూజను సమర్పించి ప్రసంగించారు. నవదిన ప్రార్థనల్లో పాల్గొని ఆధ్యాత్మికంగా మహోత్సవాల్లో పాల్గొంటే దేవుని దీవెనలు మెండుగా ఉంటాయన్నారు. తంబినగర్ సంఘస్తులు స్తుతి గీతాలతో కొనియాడారు. ఈ పూజలో పాదర్లు దేవదాసు, ఇన్నాబాబు, జోసఫ్, ఫ్రాన్సిస్, కన్యా స్త్రీలు, సంఘస్తులు పాల్గొన్నారు.


పెద అవుటపల్లి తంబి పుణ్య క్షేత్రంలో దివ్యబలి పూజను సమర్పిస్తున్న పాదర్లు

సంక్షిప్త వార్తలు

పేద విద్యార్థికి ఆర్థిక సాయం

హనుమాన్‌జంక్షన్, జనవరి 5: స్థానిక తిమ్మనవీడుకు చెందిన పేద విద్యార్థి అబ్దుల్ ఆసిఫ్‌బాషాకు మానవతా సంస్థ ఛైర్మన్ మారుబోయిన కోటేశ్వరరావు రూ.2,300 ఆర్థికసహాయాన్ని శుక్రవారం అందించారు. ఏపీ రెసిడెన్షియల్ ఉర్దు కళాశాలలో ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం చదువుతున్న ఆసిఫ్ బాషా పరీక్షఫీజు నిమిత్తం ఈ ఆర్థిక సహాయాన్ని కోటేశ్వరరావు అందజేశారు. కార్యక్రమంలో పొట్లూరి వెంకటశేషాచలం, మారగాని కొండలరావు, వడ్డి రాజేశ్వరరావు, పులపా రాజారావు తదితరులు పాల్గొన్నారు.

కోడి పందాల నివారణకు మండల కమిటీ ఏర్పాటు

హనుమాన్‌జంక్షన్ రూరల్, జనవరి 5: సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాల్లో కోడిపందాలు పేకాట అడకుండా నియంత్రించడానికి బాపులపాడు మండల స్థాయి కమిటీ ఏర్పాటైంది. కలెక్టరు ఆదేశాలు మేరకు శుక్రవారం సాయంత్రం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కె.గోపాలకృష్ణ ఆధ్వర్యంలో మండల స్థాయి కమిటిని ఏర్పాటు చేశారు. కమిటీలో తహసీల్దార్‌తో పాటు ఎంపీడీఓ ఆర్ కేశవరెడ్డి, ఈఓపీర్డీ కె.శివపార్వతి, ఇద్దరు పశు సంవర్ధకశాఖ వైద్యాధికారులు, వీరవల్లి ఎస్ఐ ఎం.నాగదుర్గారావు, హనుమాన్‌జంక్షన్ ఎస్ఐ వి.సతీష్ ఇద్దరు హెడ్ కానిస్టేబుల్స్ ఉంటారు.

గ్రామ సభలో 243 అర్జీలు

హనుమాన్ జంక్షన్ రూరల్, జనవరి 5: బాపులపాడు మండలంలో శుక్రవారం నిర్వహించిన కానుమోలు, పెరికీడు, ఓగిరాల, ఆరుపేట, జన్మభూమి గ్రామ సభల్లో 243 అర్జీలు వచ్చినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆర్ కేశవరెడ్డి తెలిపారు. వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు ఆయా శాఖలకు తరలించి సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు నిర్వహించిన సభల్లో అన్ని శాఖలకు సంబంధించి 1317 అర్జీలు వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.

కార్యకర్తకు ఎమ్మెల్యే పరామర్శ

హనుమాన్‌జంక్షన్ రూరల్, జనవరి 5: అనారోగ్యంతో బాధపడుతు శుక్రవారం మృతి చెందిన బాపులపాడు మండలం వైకుంఠ లక్ష్మీపురం గ్రామా నికి చెందిన టీడీపీ కార్యకర్త పొట్లూరి వేణు భార్య జయప్రద (50)మృతదేహాన్ని గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ సందర్శించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయనతోపాటు పార్టీ మండల కార్యదర్శి చెన్నుబోయిన శివయ్య, ఆరుగొలను గ్రామ సర్పంచ్ ఊబ వెంకటేశ్వరావు దంటగుంట్ల, సర్పంచ్ శ్రీను, వాసరావుతిప్పనగుంట సర్పంచ్ కలపాల భీమయ్య, టీడీపీ నాయకులు నాసరయ్య పాల్గొన్నారు.

పెనమలూరు
నియోజకవర్గం

పెనమలూరు - కంకిపాడు - ఉయ్యూరు



మాట్లాడుతున్న ఎంపీపీ దేవినేని రాజా

సామాజిక బాధ్యత అవసరం

ఈడుపుగల్లు (కంకిపాడు), జనవరి 5 : క్రమశిక్షణ, సామాజిక బాధ్యత రెండూ అవసరమని ఎంపీపీ దేవినేని రాజా అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాయంలో ఏర్పాటు చేసిన ఆత్మగౌరవ దీక్ష కార్యక్రమంలో భాగంగా శుక్రవారం విద్య ఆవశ్యకతపై సమావేశం నిర్వహించారు.

సంక్షిప్తం

విద్యుత్ వైర్లు సరి చేయాలి



చేతికందే ఎత్తులో విద్యుత్ వైర్లు

కడవకొల్లు(ఉయ్యూరు), జనవరి 5 : కడవకొల్లు పంచాయతీ పరిధి పొట్లపాడు పొలాల్లో విద్యుత్ వైర్లు చేతికందే ఎత్తులో వేలాడటంతో రైతులు బెంబేలెత్తుతున్నారు. గ్రామపరిధిలో పలుచోట్ల విద్యుత్ స్తంభాలు వాలిపోయి వైర్లు కిందకు వేలాడుతున్నాయి. రైతులు, కూలీలు పనులు చేసేందుకు వెళ్లాలంటే భయ పడుతున్నారు. వేలాడుతున్న వైర్లు సరిచేచేయాలని విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడంలేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

విద్యార్థులకు దంత పరీక్షలు



విద్యార్థులను పరీక్షిస్తున్న వైద్యులు

ఉయ్యూరు, జనవరి 5 : దంతసంరక్షణతో ఆరోగ్యంగా జీవించవచ్చని రోటరీ క్లబ్ అధ్యక్షుడు కె.సంపత్‌కుమార్ అన్నారు. జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత దంత, నేత్రవైద్యశిబిరంలో విద్యార్థులను పరీక్షించి టూత్‌బ్రష్‌లు, పేస్టలు పంపిణీ చేశారు. వైద్యులు అశ్వని, శ్రీలేఖ విద్యార్థులకు వైదపరీక్షలు నిర్వహించారు. కొండలు, సుబ్బారావు, అల్‌రియాజ్ పలువురు రోటరీ సభ్యులు పాల్గొని సేవలందించారు.

ఇళ్ల స్థలాల సమస్య పరిష్కరించాలి

కంకిపాడు, జనవరి 5 : సొంత ఇల్లు లేక సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, నియోజకవర్గంలోని ఇళ్లస్థలాలు లేక ఇబ్బందులు పడుతున్న ప్రతి ఒక్కరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని మాల మహానాడు పెనమలూరు నియోజకవర్గ అధ్యక్షుడు బట్టు నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక విలేకరులతో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో అర్జీలు తీసుకుంటున్నారే తప్ప ఆ సమస్యలను పరిష్కరించటం లేదన్నారు. ఇళ్ల స్థలాల సమస్యలు అడుగుతున్నా పట్టించుకున్న వారే కరువయ్యార న్నారు. సమస్యలు పరిష్కరించని పక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం

ఎమ్మెల్యే బోడె ప్రసాద్

పెనమలూరు, జనవరి 5 : కన్నతల్లి రుణం తీర్చుకున్నట్లే జన్మభూమి రుణం తీర్చుకోవాలని ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుందని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. శనివారం పెనమలూరు జడ్పీ పాఠశాలలో గ్రామ సర్పంచ్ బాలాజీ నాయక్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. సభలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, చంద్రన్న బీమా, చంద్రన్న కానుక, వ్యక్తిగత రుణాలు, ఎన్టీఆర్ ఆరోగ్య సేవలాంటి అనేక పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు అందిస్తుందన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా సాధికారిత మిత్ర గ్రూపులను ఏర్పాటు చేసి ప్రజలకు సంక్షేమ పథకాలను అందే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

పింఛన్లు, రేషన్, ఇళ్ల స్థలాలు ఇవ్వడం లేదు, చెరువుల సమస్య తీరలేదు, రోడ్లు ధ్వంసమైనా పట్టించుకోవడం లేదంటూ ప్రజలు తమ సమస్యలను గ్రామ సభలో ఎమ్మెల్యేకు ఏకరువు పెట్టారు. స్పందించిన ఎమ్మెల్యే ప్రతి సమస్యకు సంబంధిత అధికారిని పిలిపించి అక్కడికక్కడే పరిష్కారం చూపించారు. దివ్యాంగురాలికి తనే సొంతంగా సాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ చైర్మన్ పంచుమర్తి అనురాధ, ఎంపీపీ బొర్రా కనకదుర్గ, వైస్ ఎంపీపీ కోయా ఆనంద్‌ప్రసాద్, ఉపసర్పంచ్ అర్జపల్లి చంటి, శ్రీరాములు, వెలగపూడి శంకరబాబు, తహసీల్దార్ వి.మురళీకృష్ణ, మండల స్పెషల్ ఆఫీసర్ కృష్ణకుమారి, వ్యవసాయాధికారి లంకా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు సీమంతాలు

గ్రామ సభలో 20 మంది గర్భిణులకు ఎమ్మెల్యే బోడె ప్రసాద్, బీసీ కార్పొరేషన్ చైర్మన్ పంచుమర్తి అనురాధ సీమంతాల కార్యాక్రమం నిర్వహించారు. పసుపు, కుంకుమ, పండ్లు, పూలు నూతన వస్త్రాలు అందించి వారిని ఆశీర్వదించారు. స్థానిక డ్వాక్రా మహిళలు గర్భిణీ స్త్రీలకు హారతి పడుతూ పాటలు పాడారు.

పిల్లలకు అక్షరాభ్యాసం

ఎమ్మెల్యే బోడె ప్రసాద్ చేతుల మీదుగా పిల్లల తల్లిదండ్రులు అక్షరాభ్యాసం చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిల్లలను ఆశీర్వదించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని దీవించారు. పిల్లల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచుమర్తి అనురాధ, వైస్ ఎంపీపీ కోయా ఆనంద్‌ప్రసాద్ పాల్గొన్నారు.

జన్మభూమి సద్వినియోగం చేసుకోవాలి

గండిగుంట(ఉయ్యూరు), జనవరి 5 : ప్రజాసమస్యలు పరిష్కారంకోసం నిర్వహిస్తున్న జన్మభూమి గ్రామసభల్లో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ టి.గంగారత్నం అన్నారు. గండిగుంట పంచాయతీ కార్యాలయం సమీపాన శుక్రవారం జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామసభలో పాల్గొని ప్రజలనుద్దేశించి మాట్లాడారు. కోడిపందేలు వేయడం, నిర్వహించడం నేరమని ఉయ్యూరు పట్టణ ఎస్సై రాంబాబు అన్నారు. బాలికలను వేధింపులకు గురిచేస్తే జైలుకెళ్లాల్సి వస్తుందని హెచ్చరించారు. జన్మభూమి ఉద్దేశాన్ని ప్రత్యేక అధికారి అచ్యుతకుమారి, ఈవోపీఆర్డీ కె.శ్రీనివాసరావు తెలియ చేశారు. సర్పంచ్ జి.రాంబాబు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు సజ్జాపార్వతి, బొల్లెద్దు రాజశేఖర్, తహసీల్దార్ రోహిణీదేవి, ఎంపీడీవో ఝాన్సీరాణి ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



జన్మభూమి సభలో దరఖాస్తులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

దావులూరు (కంకిపాడు), జనవరి 5 : అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించాల్సిన అవసరముందని కంకిపాడు జడ్పీటీసీ సభ్యులు గొంది శివరామ కృష్ణ ప్రసాద్ అన్నారు. మండలంలోని దావులూరులో శుక్రవారం జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేవినేని రాజా, టీడీపీ జిల్లా నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గొంది శివరామ కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నప్పటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు చిత్త శుద్ధితో పని చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలనిది ప్రభుత్వ ధ్యేయమన్నారు. ప్రజా ప్రతినిధులతో పాటు అధికారులు సమీక్షించి వారికి అందచేయాలన్న సంకల్పంతోనే ఈ జన్మభూమి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు రూపొందించారన్నారు. ఈ కార్యక్రమంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈవో మద్దినేని కృష్ణమోహన్, మండల ప్రత్యేక అధికారి రమణారెడ్డి, తహసీల్దార్ ఎల్లారావు, ఎంఈవో కనకమహాలక్ష్మి పాల్గొన్నారు.



గండిగుంట జన్మభూమి గ్రామసభలో విద్యార్థుల కోలాటం



దావులూరులో సామూహిక సీమంతాల్లో టీడీపీ నాయకులు

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కంకిపాడు, జనవరి 5 : రవాణా రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని సీఐటీయూ నాయకురాలు గుర్రం కుమారి డిమాండ్ చేశారు. రవాణా రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం గన్నవరం రోడ్డు కూడలిలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ దుర్గాప్రసాద్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గుర్రం కుమారి మాట్లాడుతూ మోటార్ వాహన చట్ట సవరణ బిల్లును పార్లమెంట్‌లో తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న కార్మిక వ్యతిరేక విధానాలలో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. చదువుతో నిమిత్తం లేకుండా కార్మికులకు లైసెన్స్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఫెనాలిటీల పేరుతో జరిగే వేధింపులను అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాడంకి సురేష్, మద్దాల రజని, బి.రాజేష్, ఆశీర్వాదం, ఆర్. రమేష్, సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



ధర్నాలో సీఐటీయూ నాయకులు

పెన్షన్ల మంజూరులో పెత్తనమేంటి?

ఉయ్యూరు. జనవరి 5 : పెన్షన్‌ల మంజూరులో అధికార పార్టీ నాయకుల పెత్తనమేమిటని వైసీపీకు చెందిన ఆరవ వార్డు కౌన్సిలర్ వి.శ్రీనివాసప్రసాద్ అధికారులను నిలదీశారు. ఉయ్యూరు నగర పంచాయతీ పరిధి ఆరవ వార్డు కూన పరెడ్డినగర్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం చైర్మన్ జంపాన పూర్ణచంద్రరావు అధ్యక్షతన జన్మభూమి గ్రామసభ నిర్వహించారు. జన్మభూమి వివరాలను అధికారులు తెలియచేసి కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులు, పెన్షన్ వివరాలు తెలియచేశారు. ఈసందర్భంగా పెన్షన్‌ల మంజూరుపై శ్రీనివాసప్రసాద్ మాట్లాడుతూ వార్డు కౌన్సిలర్లకు తెలియకుండా పట్టణ టీడీపీ అధ్యక్షుడు పెన్షన్‌ల జాబితా తయారు చేసి పంపడమేమిటని ప్రత్యేక అధికారి శరత్‌బాబు, కమిషనర్ శేఖర్‌రావును ప్రశ్నించారు. కొత్తజాబితా గురించి మీకైనా తెలుసా అని చైర్మన్ జంపాన పూర్ణచంద్రరావు, వైస్‌చైర్మన్ టి.శ్రీనివాస బాబును వివరణ అడిగారు. వివక్ష చూపి అనర్హులకు పెన్షన్‌లు మంజూరు చేస్తే పార్టీలకతీతంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు.



గ్రామసభలో ప్రశ్నిస్తున్న వైపీసీ కౌన్సిలర్ శ్రీనివాసప్రసాద్